ఆంధ్రజ్యోతి

20

గుంటూరు

బుధవారం 16 ఆగస్టు 2017 ★★★★★★★







జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ శశిధర్, ఎస్పీలు అప్పల నాయుడు, విజయరావు



ఆకర్షణీయంగా.. అమరావతి

- భవిష్యత్తులో అగ్రగామిగా జిల్లా
- రూ.లక్షా 21 వేల 145 తలసరి ఆదాయ సాధన
- కొండవీడు ఫారెస్టులో నగరవనం అభివృద్ధి
- 22 ఎకరాల్లో ఐటీ పార్కు నిర్మాణం

'గుంటూరు సమీపంలోని నవ్యాంధ్ర రాజధాని నగరం అమరావతి ఆకర్షణీయంగా.. అగ్రగామిగా రూపొందుతోంది. సీడ్ యాక్సెస్ రోడ్డు, ఏడు ప్రధాన రహదారులు, రింగు రోడ్డుతో పాటు వివిధ సంస్థల ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గుంటూరు జిల్లా భవిష్యత్తులో అగ్రగామిగా రూపుదిద్దుకుంటోంది.' అని ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వాతంత్ర్య దినోత్సవ సందేశమిచ్చారు.



- చిలకలూరిపేటలో 365 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

చిత్రాలు, వార్తలు లోపలి పేజీల్లో..

- నరసరావుపేటఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల విన్యాసాలు





బోరు బావికి సమాంతరంగా తవ్వకం

బోరు బావిలో చిన్నారి

- వినుకొండ మండలం ఉమ్మడివరంలో ఘటన
- 13 అడుగుల లోతులో ఉన్నట్లు గుర్తింపు
- వెలికితీతకు అధికారుల విశ్వప్రయత్నాలు
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- ఘటనా స్థలానికి మంత్రి ప్రత్తిపాటి, కలెక్టర్, ఎస్పీ
- వర్షంతో సహాయక చర్యలకు ఆటంకం
- దగ్గరుండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే జీవీ
- ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు

3



బోరు బావి వద్ద బాలుడి తల్లిదండ్రులు








తిరుపతిలో త్రివర్ణ శోభ













స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.















బోరుబావిలో చిన్నారి

రెండేళ్ల బాలుడు చంద్రశేఖర్ ఆడుకుంటూ పొలం వద్ద తీసిన బోరుబావిలో సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో పడిపోయాడు. బాలుడి కేకలు విని తల్లి అనూష నిర్ఘాంతపోయింది. అంతలోనే తేరుకుని సమీపంలో ఉన్న భర్త, గ్రామస్తులకు విషయాన్ని తెలియజేసింది. వారు వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో యంత్రాంగం అప్రమత్తమైంది. సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ సహాయక చర్యలపై ఆరా తీస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. చిన్నారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు. మధ్యలో వర్షం మొదలైనా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

వినుకొండ రూరల్ : వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో మంగళవారం సాయంత్రం పొలంలో ఆడుకుంటూ బోరుబావిలో చిన్నారి పడిపోయిన ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. బోరుబావి ఘటన సమాచారం తెలియగానే సాయంత్రం వరకు స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఉత్సాహంగా గడిపిన జిల్లా అధికార యంత్రాంగం, ప్రజ లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం.. ఉమ్మడివరానికి చెందిన అనుములమూడి అనూష తన రెండేళ్ల కుమారుడు చంద్రశేఖర్‌ను తీసుకుని ఊరికి సమీపంలో ఉన్న తమ కొష్టం వద్దకు పశువులకు గడ్డి తెచ్చేందుకు వెళ్లింది. ఈ క్రమంలో పశువులకు మేత కోసేందుకు పక్కనే ఉన్న పొలంలోకి వెళ్లగా బాలుడు కొష్టం సమీపంలో ఆడుకుంటూ పక్కనే ఉన్న బోరుబావిలో పడి ఒక్కసారిగా కేకలు వేశాడు. ఇది గమనించిన తల్లి అనూష దిగ్భ్రాంతికి లోనయిం ది. వెంటనే భర్త మల్లికార్జునరావుకు, గ్రామస్థులకు అందించగా వారు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన బోరుబావిని పరిశీలించగా 13 అడుగుల లోతులో బాలుడు ఉన్నట్లు గమనించారు. దీంతో పొక్లయిన్‌ల సహాయంతో బోరుబావికి సమాంతరంగా 20 అడుగుల మేర గుంతను తవ్వి బాలుడిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ ఎస్.వెంకటఅప్పలనాయుడు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సమాచారం తెలిసిన పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఎంపీ రాయపాటి సాంబశివరావు ఫోన్‌లో అధికారులతో మాట్లాడి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో సహాయకచర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అక్కడే మకాంవేసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు, డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ అధికారులను కోరారు. బాలుడు బోరుబావిలో నుంచి సురక్షితంగా బయటకు రావాలని నియోజకవర్గ ప్రజలు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఘటనాస్థలంలో మకాం వేసిన ఎమ్మెల్యే జీవీ

వినుకొండ : వినుకొండ శాసనసభ్యుడు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం ఉదయం 8.30 గంటలకు గుంటూరులో తన కుమారుడి వివాహం జరగనున్న విషయం విదితమే. అయితే ఊహించని రీతిలో ఉమ్మడివరంలో బోరుబావిలో చిన్నారి పడిపోయిన విషయం తెలుసుకొని హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడే మకాంవేసి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేసి వారిని ఘటనాస్థలానికి తీసుకువచ్చి వారి సహకారంతో బాలుడిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు కుమారుడి వివాహాన్ని లెక్కచేయకుండా సొంత నియోజకవర్గంలో ఆపద ఉందని సంఘటనాస్థలంలోనే మకాంవేసి జిల్లా అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ బోరుబావిలో పడిన బాలుడిని సురక్షితంగా కాపాడే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.



తల్లికి, కుటుంబసభ్యులకు ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

త్వరితగతిన స్పందించిన జిల్లా యంత్రాంగం

ఉమ్మడివరంలో బోరుబావిలో బాలుడు పడిపోయిన విషయం తెలుసుకున్న జిల్లా యంత్రాంగం త్వరితగతిన సంఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టింది. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రూరల్ జిల్లా ఎస్పీ వెంకటఅప్పలనాయుడు, ఎన్‌డీ ఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనాస్థలంలో సహాయకచర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాలుడిని బయటకు తీసేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు.

లాల్ జాన్‌బాషాకు టీడీపీ నేతల నివాళి



లాల్ జాన్ బాషా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: మాజీ ఎంపీ, టీడీపీ నేత లాల్ జాన్‌బాషాకు మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో టీడీపీ నేతలు ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బాషా మరణం పార్టీకి ఎప్పటికీ తీరని లోటన్నారు. కార్యక్రమంలో మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, టీడీ జనార్ధన్, ఎస్ రామకృష్ణ, నేతలు జీయాఉద్దిన్, లాల్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



చంద్రశ్రీను మృతదేహం

కొప్పునూరు (విజయపురిసౌత్): ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒక వ్యక్తి మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ వాసు కథనం ప్రకారం.. కొప్పునూరు గ్రామానికి చెందిన జల్లెల్ల చంద్రశ్రీను (22), గంగలకుంట గ్రామానికి చెందిన బొలసం వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంపై మంగళవారం ఉదయం కొప్పునూరు నుంచి నాగులవరానికి బయలుదేరారు. చంద్రశ్రీను సోదరుడు వివాహ వేడుకలకు అవసరం నిమిత్తం నాగులవరం గ్రామానికి చెందిన బంధువుల నుంచి ద్విచక్ర వాహనాన్ని తీసుకున్నాడు. తిరిగి వాహనాన్ని ఇచ్చేందుకు వెళ్తుండగా బైకు అదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ సంఘటనలో చంద్రశ్రీను అక్కడికక్కడే మృతిచెందగా వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లును మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. డిగ్రీ పూర్తి చేసుకొని ఉద్యోగ వేటలో ఉన్న కుమారుడు చనిపోవడంతో కుటుంబసభ్యుల రోదన మిన్నంటింది. మృతదేహానికి హిల్‌కాలనీలోని కమలానెహ్రూ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వాసు తెలిపారు.

రైలు క్రిందపడి వ్యక్తి ఆత్మహత్య

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పట్టణంలో రైల్వే గేటు వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటాయి. మృతుడు చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడు. వివరాలు తెలియరాలేదు. 7.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనపై గేట్‌మెన్ జీఆర్‌పీ పోలీసులుకు సమాచారం అందించారు.

జిల్లా జైలులో స్వాతంత్ర్య దినోత్సవం

గుంటూరు: జిల్లా జైలులో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా జైలు సూపరింటెండెంట్ సాయిరామ్ ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రతి పౌరుడు దేశం కోసం, దేశాభివృద్ధికై పాటుపడాలన్నారు. ఖైదీలు తమ తప్పు గ్రహించి తిరిగి మంచి మార్గంలో పయనించాలన్నారు. ఈ సందర్భంగా సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారికి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో జైలర్లు జవహర్‌బాబు, ఎల్.రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు జైలు సిబ్బందికి ప్రశంసాపత్రాలు

గుంటూరు : జిల్లా జైలులో ఉత్తమ సేవలందించిన సిబ్బంది ఇద్దరికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలను అందించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హెడ్‌వాటర్ ఎన్.గోవింద్, వార్డర్ జి.రాజులకు జ్ఞాపికలు అందజేశారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న జైలు సూపరింటెండెంట్ సాయిరామ్‌ప్రకాష్

ముటుకూరులో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి

ముటుకూరు (దుర్గి): ముటుకూరులో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించి రామాలయంలో పూజలు చేశారు. అనంతరం ఉట్ల స్తంభం దగ్గరకు వెళ్లి ఉట్టిని కొట్టారు. ఈ సందర్భంగా అన్నదానం జరిగింది. శ్రీగోకుల్ కృష్ణ యాదవ సేన సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘ పెద్దలు పర్యవేక్షించారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

మాచర్ల రూరల్: ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం, లైబ్రరీ, పెన్షన్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆయాచోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య కుమార్తె ఘంటసాల సీతామహాలక్ష్మి స్వగృహంలో నిర్వహించిన వేడుకల్లో సీతామహాలక్ష్మి జాతీయజెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి సులోచనారాణి, మార్కెట్‌యార్డులో చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ, ఎంఈఐ కార్యాలయంలో ఎంఈఐ మాధవరావు, రూరల్ పోలీస్‌స్టేషన్లో సీఐ శివశంకర్, టీడీపీ కార్యాలయంలో చలమారెడ్డి, బీజేపీ కార్యాలయంలో బొడ్డుపల్లి ఈశ్వరయ్య, అంబేద్కర్ పార్కు సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, చైతన్య టెక్నో స్కూల్ టీడీపీ నేత కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ పాఠశాలలో గాదె కిరీటిరెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్లో డాక్టర్ వెంకటరెడ్డి, సుధాకరరెడ్డి, ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో కుర్రి సాయిమార్కొండారెడ్డి, చక్రధర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, నారాయణ స్కూల్‌లో డాక్టర్ రామకోటయ్య, సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్వర్ బాషా, పీడబ్ల్యూడీ కాలనీలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నేతలు, తూర్పు బావి వద్ద వాటర్ ప్లాంట్ లయన్స్ క్లబ్ సభ్యులు జెండాను ఎగురవేశారు. అలాగే నవభారత్ ఫౌండేషన్ నిర్వాహకురాలు సూరా కృష్ణవేణి ఆధ్వర్యాన కర్పూరపు కోటయ్యను ఘనంగా సన్మానించారు.

శ్రీ రామకృష్ణ గురుకులంలో..

రెంటచింతల: దేశంలో యువతే మార్గనిర్దేశకంగా ఉండాలని మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం శ్రీ రామకృష్ణ గురుకులంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పంచాయతీ, తహసీల్దారు, పీహెచ్‌సీ, మండలపరిషత్, పోలీస్‌స్టేషన్, మండలంలోని వివిధ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వడితె జీజాతులస్వానాయక్, గొంటు సుమంత్‌రెడ్డి, సర్పంచ్ గుర్రాల రాజు, ఉప సర్పంచ్ యేలూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి, మోర్తాల ఉమామహేశ్వరరెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, తిరుమలరెడ్డి రాయపరెడ్డి, అల్లం ఇన్నారెడ్డి, తుమ్మా పాపిరెడ్డి, ఆత్మకూరి నాగేశ్వరరావు, కట్టమూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం జరిగాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో మురళి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పులుకూరి మంజుల కాంతారావు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు డి వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ రాయన ధర్మేంద్రబాబు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఎం భుజంగరావు, సబ్‌జైల్లో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ జాన్‌మోహన్, కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎం గురునాథ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కరణం కాశీ విశ్వనాథం, మండలంలోని పల్లెగుంత ఆదర్శ పాఠశాల, తేలుకుట్ల ప్రభుత్వ హైస్కూల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపీపీ పులుకూరి మంజుల కాంతారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మహంకాళి సీతమ్మ, జంగమహేశ్వరపురం ప్రభుత్వ హైస్కూల్లో ఉప ఎంపీపీ సకిల సరళాదేవి బాలకోటిరెడ్డి, టీడీపీ, వైసీపీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు పోటు నాగేశ్వరరావు, సిద్ధారపు గాంధీ పతాకాలను ఎగరవేశారు.

విజయపురిసౌత్‌లో..

విజయపురిసౌత్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి ఆర్‌సీఎం పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విజయపురిసౌత్, తాళ్లపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో జడ్పీటీసీ శ్రేరెడ్డి గోపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గతేడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందించారు. స్థానిక ఫిల్టర్ హౌస్, గ్రంథాలయంలో డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో లక్ష్మిరాజ్యం, ఏపీఆర్‌జేసీలో అంజిరెడ్డి, ఏపీ ఆర్‌డీసీలో నబీఖాన్, పీటీజీ పాఠశాలలో రాధాకృష్ణ, ఆర్కియాలజీ కార్యాలయంలో గోపాలరత్నం, మాన్యుమెంట్స్‌లో వెంకటయ్య, హార్టికల్చర్‌లో హరినాథ్, లాంచీ స్టేషన్లో సుందరరావు, పోలీస్‌స్టేషన్లో ఎస్‌ఐ ఎం వాసు, ప్రాజెక్ట్ వైద్యశాలలో డాక్టర్ రామాంజనేయులు, చైర్మన్ గోవిందులు, తాళ్లపల్లి పీహెచ్‌సీలో చైర్మన్ కేసాని వెంకటేశ్వర్లు, డాక్టర్ రామానాయక్, కొప్పునూరు పీహెచ్‌సీలో డాక్టర్ వెంకయ్యచౌదరి, జడ్పీహెచ్‌ఎస్‌లో కోటేశ్వరి, కెనరా బ్యాంకులో స్టాఫ్, ఎస్‌బీఐలో వెంకటేశ్వర్లు, మెహర్బాబా గురుకుల పాఠశాల, బాబా పబ్లిక్ స్కూల్ బషీర్, ఈశ్వరి, ఆర్‌సీఎం యూపీ, ఎలిమెంటరీ పాఠశాలలో సిస్టర్ జి ఇన్యాసమ్మ, హృదయ మేరి, క్యాంపు-2 పాఠశాలలో వైవిఎస్ ప్రసాద్, క్యాంపు-1లో లంకా నాగమణి, లంకమోడులో ప్రసాదరావులు జాతీయ జెండాను ఎగురవేశారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో ఎంపీపీ కంచర్ల చంద్రమ్మ, తహసీల్దారు ముప్వా వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంచర్ల చంద్రమ్మ, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో అల్లి సురేష్, శిరిగిరిపాడు, వెల్దుర్తి జిల్లా పరిషత్ పాఠశాలల్లో జడ్పీటీసీ కళ్లం కృష్ణవేణి రామాంజిరెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఆంజనేయులు, పోలీస్‌స్టేషన్లో ఎస్‌ఐ రవికృష్ణ, పట్లవీడులో సర్పంచ్ గంగనబోయిన వెంకటేశ్వరరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

యూపీఎల్ ఆధ్వర్యంలో..

గురజాల: ప్రముఖ పురుగుమందు తయారీ కంపెనీ యూపీఎల్ ఆధ్వర్యాన రెంటచింతల మండలం పశర్లపాడు ఎంపీపీ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఐ సెల్యూట్ మై ఫార్మర్ కార్యక్రమంలో భాగంగా కంపెనీ నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే ఆదాం మహబూబ్, సర్పంచ్ వెన్నా లింగారెడ్డి, ఎంపీటీసీ వేల్పుల దావీదు, యూపీఎల్ ఎస్‌వో ఎన్ శ్రీనివాసరెడ్డిపాల్గొన్నారు.

దుర్గిలో..

దుర్గి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కే శ్రీమన్నారాయణమూర్తి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమా లక్ష్మికుమారి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జడ్పీటీసీ కొనకంచి హైమావతి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో 207 మంది లబ్ధిదారులకు ఎంపీడీవో అజ్మీరాదేవిక, ఎంపీపీ భీమా లక్ష్మికుమారి గృహ నిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సంఘ నేతలు కపలవాయి అప్పారావు, కొత్తమాసు వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీతామహాలక్ష్మి, స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న చలమారెడ్డి


జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

నేడు అమ్మవారి ఆలయంలో కల్యాణ మండపం ప్రారంభోత్సవం

గురజాల: పట్టణంలో వేంచేసియున్న పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని బుధవారం శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ నలబోతుల రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు నవులూరి పుల్లయ్య తెలిపారు. గురజాలకు రానున్న ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు హాజరవుతారన్నారు.



ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రామాంజనేయులు

ఆఫీసర్స్ వాయిస్

ఈ-క్రాప్ బుకింగ్ 90 శాతం పూర్తి

వ్యవసాయాధికారి యలమందారెడ్డి



మాచర్ల టౌన్: మండల పరిధిలో ఈ-క్రాఫ్ బుకింగ్ 90శాతం పూర్తయింది. పత్తి, పెసర, మినుము పైరుల ఈ-క్రాప్ బుకింగ్ పూర్తయింది. కౌలు రైతులకు 1100 గుర్తింపు కార్డులు అందజేశాం.వీరందరికీ త్వరలోనే రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటాం. సబ్సిడీపై కంది, మినుపు, పెసర విత్తనాలు అందజేస్తున్నాం.



గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాచర్ల కేసీపీ కిడ్స్ స్కూలుకు మూడో బహుమతి అందజేస్తున్న మంత్రి అయ్యన్న పాత్రుడు, కలెక్టర్, ఎస్పీ తదితరులు.

ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

గురజాల: పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన తన్నేటి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో తన్నేటి భ్రమరాంబ, పున్నయ్య, పూర్ణయ్య, శ్రీనివాసరావు, బుచ్చిబాబు, గూడూరి సత్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి: ఎమ్మెల్యే పిన్నెల్లి

మాచర్ల: విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా కాపాడాలని శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తహసీల్దారు వెంకటేశ్వరరావుకు సూచించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పీఆర్కే తహసీల్దారుతో సమావేశమయ్యారు. విజయపురి సౌత్‌లో అధికార పార్టీ నేతలు ప్రభుత్వ భూములను కబ్జా చేసి వాటిని వశం చేసుకునేందుకు జిల్లా పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్నారన్నారు. మెగా టూరిజం, పలు అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ఆ భూములు ఎంతో విలువైనవన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వ్యక్తిగత ద్వేషం లేదని, ప్రజల శ్రేయస్సు కోసమే మాట్లాడారన్నారు. ఆ మాటలను అధికార పార్టీ నేతలు వక్రీకరిస్తున్నారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు.



తహసీల్దారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీఆర్కే

ఆకర్షణీయంగా.. అమరావతి

భవిష్యత్తులో అగ్రగామిగా గుంటూరు జిల్లా .. స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: అమరావతి రాజ.దాని నగరాన్ని ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర ప్రభుత్వం జూన్ 23న ప్రకటించిందని ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో మువ్వన్నెల జెండాను మంత్రి ఎగురవేశారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్నిచ్చారు. ఉన్నత, సాంకేతిక విద్యాబోధనకు అమరావతిని కేంద్రంగా చేసే లక్ష్యంతో ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలతో ఒప్పందం చేసుకుంటుందన్నదని తెలిపారు. ఇప్పటికే విట్, ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయాలు ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో ఎయిమ్స్, బీఆర్‌ఎస్ మెడిసిటీ, ఇండో యూకే మల్టీస్పెషాలిటీ సెంటర్‌లను నిర్మించుకోబోతోన్నామన్నారు. 125 అడుగుల అంబేద్కర్ స్మృతివనం నిర్మాణానికి భూమి పూజ చేసుకున్నామన్నారు.




పోలీసు పెరేడ్‌ను తిలకిస్తున్న మంత్రి అయ్యన్న పాత్రుడు, సభకు హాజరైన స్వతంత్ర సమరయోధులు

ప్రభుత్వ శాఖల పురోగతి గణాంకాలు

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసి వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతాంగాన్ని అభివృద్ధి పథంలో నిడిపిస్తున్నదన్నారు. రూ.20 కోట్ల 35 లక్షలతో ఉద్యాన పంటల అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.30.49 కోట్ల సెస్సు వసూలు చేసి వివిధ పథకాలకు ఖర్చు పెడుతున్నదని తెలిపారు. జిల్లాలోని వివిధ వాణిజ్య బ్యాంకుల ద్వారా సుమారు 2.50 లక్షల మంది రైతులకు రూ.2,925 కోట్లను రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అటవీ శాఖ ద్వారా కొండవీడు రిజర్వు ఫారెస్టులో 210 హెక్టార్లలో నగరవనం అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నీరు చెట్టు కార్యక్రమం కింద రూ.34 కోట్లతో 50 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీయడం జరిగిందన్నారు. కొండవీడు వాగు అభివృద్ధిని రూ. 237 కోట్లతో చేపట్టామని చెప్పారు. రోడ్లు భవనాల శాఖ 130 కిలో మీటర్ల మేర, పంచాయతీరాజ్ రూ. 666.69 కోట్టలతో 1,885 రోడ్లను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం రూ.94 కోట్లతో రక్షిత మంచినీటి పథకాలను నిర్మిస్తున్నదని తెలిపారు. ఎన్టీ ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద రూ.1,306 కోట్లతో 78,587 ఇళ్ళు, పట్టణ ప్రాంతాల్లో రూ.427 కోట్లతో 12,205 ఇళ్ల నిర్మిస్తున్నదన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు రూ. 84.54 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ పథకం కింద ఎనిమిది ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసు పత్రిని రూ.131.65 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గుంటూరు నగరాభివృద్ధికి రూ.44 కోట్లతో పనులు పూర్తి చేశామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఇప్పటి వరకు రూ.3,772 కోట్ల పెట్టుబడితో 88 భారీ, మధ్యతరహా పరి శ్రమలు స్థాపించి 28 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఏపీఐఐసీ ద్వారా 19 పారిశ్రామికవాడల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. రూ.20 కోట్ల పెట్టుబడితో 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఐటీ పార్కు రాజధానికి తలమానికం కాబోతోందన్నారు. ప్రజా కోటప్పకొండ పర్యాటక ప్రాంతంలో యాంపి థియేటర్‌తో పాటు రోప్‌వేని నిర్మాణం చేస్తామన్నారు. గుంటూరు, సూర్యలంక బీచ్ ప్రాంతంలో స్టార్‌హోటల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. ప్రసంగం అనంతరం కలెక్టర్ కోన శశిధర్, జేసీ కృతిక శుక్లలతో కలిసి 215 మంది ఉద్యోగులు, ఎన్‌జీవోలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ రామకృష్ణ, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ జేఆర్ పుష్పరాజ్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య, రూరల్, అర్బన్ ఎస్పీలు అప్పలనాయుడు, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

త్యాగమూర్తుల స్మరణ..

స్వతంత్ర ఉద్యమంలో జిల్లా గణనీయమైన పాత్ర పోషించిందని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. కన్నెగంటి హనుమంతు రక్తతర్పణంతో పల్నాడులో జరిగిన పుల్లరి పోరాటం, ఆంధ్ర శివాజీ పర్వతనేని వీరయ్యచౌదరి ఆధ్వర్యంలో పెదనందిపాడులో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమాలను గుర్తు చేశారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలి పట్టణాల్లో జరిగిన ఆందోళనలు, క్విట్ ఇండియా ఉద్యమకాలంలో తెనాలి ప్రజలు చేసిన త్యాగాలు దేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖపాత్ర పోషించాయని మంత్రి నాటి త్యాగమూర్తులను స్మరించారు.

తలసరి ఆదాయంలో నాలుగో స్థానం

గత సంవత్సరంలో రూ.64 వేల 115 కోట్ల స్థూల ఆదాయాన్ని సమకూర్చి 14.71 శాతం వృద్ధిరేటుతో రూ.లక్షా 21 వేల 145 తలసరి ఆదాయంతో గుంటూరు జిల్లా నాల్గో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా జిల్లా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐటీలో భారత్ మేటి

● వైస్ చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్ ● వర్సిటీలో ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు ● నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వాములవుదామని పిలుపు




జాతీయ పతాకాన్ని ఎగురువేసిన వీసీ రాజేంద్రప్రసాద్, దూరవిద్యాకేంద్రం వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

ఏఎన్‌యూ: అన్ని రంగాల్లో రాణిస్తూ, ప్రత్యేకంగా ఐటీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంలో శక్తి గల దేశంగా ప్రపంచదేశాల్లో భారత్ స్థానం సంపాదించిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. వర్సిటీ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. తొలుత జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావుపూలే, ఆచార్య నాగార్జునుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభావేదిక వద్ద జాతీయ పతకాన్ని వైస్ చాన్సలర్ ఎగురవేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బెజ్జం విక్టర్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్య రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా మన దేశంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. అందుకు వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అందరికీ విద్యను చేరువచేయాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం నూతన సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలుచేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్న ప్రతి పౌరుడు కూడా స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వారి స్ఫూర్తితో దేశానికి సేవచేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వినూత్న కార్యక్రమాలను అవలంభిస్తూ, నిత్యం జాతీయ నాయకులను స్మరించుకుంటూ ముందుకు సాగుతున్నాయన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి పరిధిలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నాణ్యమైన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విద్యా ఖిల్లాగా ఖ్యాతి గడించిందన్నారు. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులను వర్సిటీ కైవసం చేసుకుందని వెల్లడించారు. గత ఏడాది నాక్ ఏ గ్రేడ్ సాధించి దేశంలో ఉత్తమ విశ్వవిద్యాలయంగా స్థానం పొందిందని తెలిపారు. ఇటీవల జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, త్వరలో అంతర్జాతీయ స్థాయి క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రూసా ప్రాజెక్టులో మోడల్ రీడింగ్ రూం, స్విమ్మింగ్ పూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం దూరవిద్యా కేంద్రం, బాలికల వసతి గృహంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, పాలక మండలి సభ్యులు ఆచార్య వెంకట్రావు, ఆచార్య కోటేశ్వరరావు, ఓఎస్‌డీలు ఆచార్య దత్తాత్రేయరావు, ఆచార్య రోశయ్య, ప్రిన్సిపాల్స్ ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, డాక్టర్ పాల్‌కుమార్, ఆచార్య ప్రమీలారాణి, నూటా అధ్యక్షుడు డాక్టర్ రోశయ్య, వికాస కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ఆలపాటి శ్రీనివాసరావు, నాగబాబు, వికాస నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైల్‌విహార్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

● త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన డీఆర్‌ఎం



స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న డీఆర్‌ఎం భూమా

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నల్లపాడులోని రైల్‌విహార్‌లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజనల్ రైల్వే మేనేజర్ వీజీ భూమా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆర్‌పీఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమర యోధుల పోరాట స్ఫూర్తితో దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వ్యక్తిగత ఆపేక్ష లేకుండా సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య, భాస్కరమ్మ, అథ్లెట్ సత్తి గీతలను సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సీఎం రంగనాథ్, సీనియర్ డీసీఎం కె.ఉమా మహేశ్వరరావు, రైల్వే సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ రాష్ట్ర ట్రిబ్యునల్ కోర్టులో..



స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న జస్టిస్ రమణ రాయులు, రిటైర్డు కమిషనర్ బలరామయ్య

పెదకాకాని : రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టులో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ట్రిబ్యునల్ కోర్టు జడ్జి జస్టిస్ పి.వి. రమణరాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ కమిషనర్ బలరామయ్య, ట్రిబ్యునల్ కోర్టు పరిపాలన అధికారి డి.సుబ్బారావు పాల్గొన్నారు.





నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు

ప్రారంభిస్తున్న మంత్రి యనమల తదితరులు

నవ్యాంధ్రలో సిరుల పంట

- రైతు అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం
- మంత్రి యనమల రామకృష్ణుడు
- ఘనంగా రాష్ట్రస్థాయి సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభం

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: రైతుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపులు ఏటా పెంచుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి సేంద్రియ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పోను మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఉద్యాన శాఖకు రూ.1463.3 కోట్లు బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, మైక్రో ఇరిగేషన్ పథకాలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో ప్రాంతీయ కోకో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సి.పి.సి.ఆర్.ఐ స్థల పరిశీలన చేస్తోందని వెల్లడించారు. కడియం వద్ద ఫోరీకల్చర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి యనమల రైతు నేస్తం యాప్‌ను ఆవిష్కరించారు. సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయస్థాయిలో బ్రాండింగ్ కల్పించడం ఎక్స్‌పో లక్ష్యమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వలన రైతులకు అధిక ఆదాయంతో పాటు ప్రజారోగ్యం మెరుగవుతుందని ఆకాంక్షించారు. మేయరు కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అనుబంధ రంగాలతో కలిసి సదస్సులు, కార్యశాల నిర్వహించడం ముదావహమని అన్నారు. ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ పార్మింగ్ (ఐసిసిఓఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్, ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ప్రారంభ సమావేశంలో విజయవాడ డిప్యూటీమేయరు గోగుల రమణరావు, సిఐఐ విజయవాడ శాఖ ప్రతినిధి , ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటి డైరెక్టర్ పి.హనుమంతరావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ కృష్ణాజిల్లా పి.డి రవికుమార్, ఏపీ రైతు సాధికారిత మిషన్, ఉద్యాన వన శాఖ అధికారులు, పలువురు ఆదర్శ ఉద్యాన రైతులు, ఫ్లోరీకల్చరిస్టులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

ఎక్స్‌పోలో భాగంగా మొత్తం 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆర్గానిక్ ఫార్మింగ్‌లో 42 స్టాల్స్ ఏర్పాటు చేయగా వాటిలో వ్యవసాయ ఉపకరణాలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయి. నర్సరీ విభాగంలో 16, మైక్రో ఇరిగేషన్ విభాగంలో 9 స్టాల్స్ ఏర్పాటయ్యాయి. ఆదర్శరైతుల అనుభవాలు ఎక్స్‌పోలో ప్రదర్శితమై అందరిలోనూ స్ఫూర్తిని నింపాయి. పుష్పాలు, ఇతర అలంకరణ మొక్కల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు





కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

నేడే ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం



ప్రారంభానికి సిద్ధమైన పోలీస్ హెడ్ క్వార్టర్స్

- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తయిన పనులు
- అధునాతన హంగులతో ముస్తాబైన నూతన భవనం

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అయిదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పదే నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సుమారు 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వున్న గ్రౌండ్ ఫ్లోరు, మొదటి అంతస్తులను సీఐడీ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతికపరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. రాష్ట్రంలో ఎక్కడ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమైనా హెడ్‌క్వార్టర్స్ నుంచే సిబ్బందిని మానిటరింగ్ చేసే విధంగా రూపకల్పన చేశారు.




పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు

ఒకవేళ డీజీపీ కార్యాలయంపై దాడి జరిగితే... ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇప్పటికే పలుమార్లు మాక్‌డ్రిల్ కూడా నిర్వహించారు. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు.

ఈ భవనానికి పశ్చిమాన పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన మంగళగిరి పర్వతం దర్శనమిస్తుంది. తూర్పు వైపున హెడ్‌క్వార్టర్స్‌ను ఆనుకునే జాతీయ రహదారి వుంటుంది. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడర్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దారు. హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు బీటీ రోడ్డను కూడా ఏర్పాటు చేశారు. కార్యాలయం ఆసాంతం ఎల్ఈడీ కాంతుల వెలుగుల్లో తళుకులీనుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం ఉదయం 11 గంటలకు భవన ప్రారంభోత్సవం జరుగనుంది.

ఆరోగ్యనగరి.. అమరావతి



శంకుస్థాపన ప్రదేశంలో శరవేగంగా చేస్తున్న ఏర్పాట్లు

మంగళగిరి: రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక వైద్య ఆరోగ్యసంస్థ పురుడు పోసుకోనుంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ఇండో - యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సంస్థ అమరావతిలో తమ మెడిసిటీని నెలకొల్పబోతుంది. ఇందుకోసం ఇటీవలే ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. యర్రబాలెంలో ఆ సంస్థకు మూడు దశలుగా 150 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించనుంది. తొలిదశ కింద కేటాయించిన యాభై ఎకరాల విస్తీర్ణంలో ఇండో - యూకే సంస్థ హెల్త్ సిటీ ఏర్పాటుకు సన్నద్ధమైంది. సుమారు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో ఏర్పాటు కాబోతున్న ఈ హెల్త్‌సిటీకి బుధవారం శంకుస్థాపన జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రిమోట్ కంట్రోల్ సాయంతో ఉండవల్లి రెస్ట్‌హౌస్‌నుంచి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు.

రాజధాని అమరావతిని వివిధ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్య, వైద్య, ఐటీ రంగాల్లో అమరావతిని ప్రపంచ ప్రఖ్యాతి నగరంగా అభివృద్ధి చేయనున్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నట్టుగానే పలు ప్రసిద్ధ ఐటీ కంపెనీలను రప్పించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులున్న విద్యాసంస్థలను సైతం రప్పించి కొన్నింటిని ప్రారంభించారు. అదే ఊపుతో రాజధాని అమరావతికి పశ్చిమంగా బీఆర్ శెట్టి మెడికల్ ఫౌండేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి.. వారం రోజులు గడువక ముందే రాజధాని తూర్పు శివారులో మరో అంతర్జాతీయ హెల్త్‌సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మరోవైపు మంగళగిరిలో రూ.1,680 కోట్ల భారీ వ్యయంతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మూడు సంస్థల ఆవిర్భావంతో రాజధాని అమరావతి భవిష్యత్తులో ఓ సుప్రసిద్ధ ఆరోగ్యనగరంగా అవతరించగలదన్న విశ్వాసం ప్రజల్లో ఏర్పడినట్లయింది.

ఇండో - యూకే సంస్థ దేశంలో మొత్తం 11 రాష్ట్రాల్లో రూ.17,600 కోట్ల భారీ వ్యయంతో 11 హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హరియాణా, తెలంగాణలలో ఆ సంస్థ హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయబోతుంది. ప్రతిరాష్ట్రంలోనూ ఒక్కో హెల్త్‌సిటీని మూడు దశలుగా అభివృద్ధి చేస్తారు. ప్రతి హెల్త్‌సిటీలో వెయ్యి పడకల ఆసుపత్రితో పాటు నర్సింగ్, వైద్య కళాశాలలతో పాటు ఇతర అనుబంధ వైద్య సంస్థలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారు. తాజాగా గత ఆదివారమే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో హెల్త్‌సిటీ ఏర్పాటుకు శిలాఫలకాన్ని వేయించింది. ఇండో - యూకే 11 రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్న ఈ హెల్త్‌సిటీల రూపేణా ఐదువేల మంది డాక్టర్లు, 25 వేల మంది నర్సులకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రత్యక్షంగా.. పరోక్షంగా కానీ మరో మూడు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

విజయవాడలో శంకుస్థాపన కార్యక్రమం..

విజయవాడలోని ‘ద వెన్యూ కన్వెన్షన్ సెంటర్’లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య ‘ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ’కి శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా, సహాయమంత్రి అనుప్రియ పటేల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌లతోపాటు బ్రిటిష్ హై కమిషన్‌లో అంతర్జాతీయ వాణిజ్య విభాగపు ఫస్ట్ సెక్రటరీ హెడెన్‌స్పెన్సర్, ఇంగ్లండ్ ఎంపీ ఆండ్రూ మిచెల్, లండన్‌లోని కింగ్స్ కాలేజ్ హాస్పటల్ ఛైర్మన్ లార్డ్ రాబర్ట్ కెర్స్‌లేక్ పాల్గొని, కీలకోపన్యాసాలు ఇవ్వనున్నారు. వీరితోపాటు ఏపీఈడీబీ సీఈవో జె.కృష్ణ కిషోర్, సీఆర్డీయే ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఎండీ అండ్ గ్రూప్ సీఈవో డాక్టర్ అజయ్ రాజన్‌గుప్తా, ఐయూఐహెచ్ ప్రతినిధి రాజ్‌దీప్‌సింగ్ చిన్నా, డాక్టర్ గౌతమ్ మార్యా, రుక్సానా చౌదరి, వినయ్ సింఘాల్, ప్రదీప్‌సూర్ తదితరులు పాల్గొననున్నారు.

విజయ్ డిజిటల్స్ ఎలక్ట్రానిక్ గృహోపకరణాల షోరూం ప్రారంభం


షోరూంను ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తదితరులు

గుంటూరు (కార్పొరేషన్): గత 35 ఏళ్లుగా గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల ప్రజలకు ఉత్తమశ్రేణి ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను అందిస్తున్న అగ్రశ్రేణి సంస్థ విజయ్ డిజిటల్ వారి అతి పెద్ద మెగా షోరూంను గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డులో మంగళవారం శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రారంభించారు. తొలుత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ విజయ్ డిజిటల్ వారు తమ 14వ మెగా షోరూంను గుంటూరులో ప్రారంభించడం, ప్రపంచస్థాయి కంపెనీల ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను రాజధాని సమీపంలో అందించడం అభినందనీయమని అన్నారు. విజయ్ డిజిటల్ అధినేత జవ్వాది గంగాధరరావు తనకు 50 ఏళ్లుగా తెలుసునని చెప్పారు. బెనారస్ యూనివర్సిటీలో చదువుకునే రోజుల నుంచి తనకు మిత్రులన్నారు. ఉన్నత ప్రమాణాలతో విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థలను నడుపుతూ అశేష ప్రజానీకం అభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. విజయ్ డిజిటల్ మేనేజ్‌మెంట్ ప్రజా సేవ కూడా చేయాలని కోరారు. విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల అధినేత జవ్వాది గంగాధరరావు మాట్లాడుతూ తమకు లాభాలే ధ్యేయం కాదని, నాణ్యమైన గృహోపకరణాలను విక్రయించి, నమ్మకమైన ఉత్తమ సర్వీసు అందించి కస్టమర్ల విశ్వాసాన్ని పొందుతున్నామన్నారు. స్పీకర్ కోరిక మేరకు తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరచనున్నామని తెలిపారు. సంస్థ మరో అధినేత జవ్వాది ఉషాకిరణ్ మాట్లాడుతూ ఎల్‌జీ, శ్యామ్‌సంగ్, సోని, గోద్రేజ్, హయిల్, పానాసోనిక్, విడియోకాన్, హిటాచి, ఓ జనరల్ తదితర కంపెనీల అన్ని రకాల గృహోపకరణాలు తమ షోరూంలో లభిస్తాయని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె.రాహుల్ మాట్లాడుతూ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా కంపెనీల వారి సహకారంతో అన్ని రకాల గృహోపకరణాలపై ప్రత్యేక ఆఫర్లు అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీషలు ప్రసంగించారు. ఈ ప్రారంభోత్సవంలో గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కస్టమర్లు, వ్యాపార వేత్తలు, ప్రముఖులు, అన్ని గృహోపకరణాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధులు కర్నాటి లక్ష్మీనారాయణ, విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు, జవ్వాది ఉషాకిరణ్, జవ్వాది రాహుల్, జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీష పాల్గొన్నారు.

అమరేశ్వరుని సేవలో ఎంపీ గిరిధర్ గమాంగ్



అమరావతి: అమరావతిలోని అమరేశ్వరస్వామి దేవస్థానాన్ని మంగళవారం ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ గిరిధర్ గమాంగ్ సందర్శించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి ఆయన పేరున స్వామివార్లకు పూజలు నిర్వహించి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ధ్యానబుద్ధ ప్రాజెక్టు సందర్శించి అమరావతిలోని చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

రాజధానిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సీఆర్డీయే చెన్నకేశవరావు

తుళ్లూరు: రాజధాని అమరావతి గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తుళ్లూరు సీఆర్డీయే కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి రాజధాని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సీఆర్డీయే అడ్మిన్ తహసీల్దార్ కేశవనాయుడు, సోషల్ డెవలప్‌మెంటు అధికారి శ్రీనివసరావు, తుళ్లూరు తహసీల్దార్ సుధీర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగం మరువలేనిది

ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు పి.అశోక్‌బాబు


జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌బాబు తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి : భారత స్వాతంత్ర్యం కోసం అనాడు త్యాగాలు చేసిన మహనుభావుల స్ఫూర్తితో నవ్యాంధ్ర నిర్మాణానికి ఉద్యోగులు పునరంకితం కావాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు పిలుపునిచ్చారు. 71 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ఎన్జీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ పాలకుల దాస్యశృంఖలాల నుంచి ప్రజలను విముక్తులను చేసేందుకు స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనుభావులు ప్రాణత్యాగాలను, ఆస్తులను త్యజించారన్నారు. వారు మనస్సులో ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం సమపార్జించేందుకు అవిరళ పోరాటాలు చేశారన్నారు. అటువంటి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో ఆటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రభుత్వ సంకల్పాన్ని మరింతగా ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని, రాష్ట్రాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఏపీఎన్జీవో అసోసియేషన్ నాయకులు ఎం.డీ ఇక్బాల్, డి.సత్యనారాయణరెడ్డి, కోనేరు రవి. డి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ వివాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం


జెండా వందనం చేస్తున్న నరేంద్ర

పెదకాకాని : జూనియర్ వివాలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని వివా - వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ దొండపాటి నరేంద్ర విచ్చేశారు. పతాకావిష్కరణ అనంతరం డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని సూచించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం యువతకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎం.వేదవాణి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలకు పునరంకితం కావాలి

● ప్రభుత్వాస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవం

గుంటూరు (మెడికల్): దేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బంది రోగుల వైద్యసేవలకు పునరంకితం కావాలని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం జీజీహెచ్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో భరతమాత విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం డాక్టర్ డీఎస్ రాజునాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. వైద్య సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఉద్దేశించి రాజునాయుడు ప్రసంగించారు. ఉత్తమ వైద్య సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సిబ్బంది అందరూ ఉత్తమ పనితీరు కనబర్చాలని కోరారు. ఉత్తమ వైద్య సిబ్బందిగా ప్రశంసాపత్రాలు అందకున్న వారిలో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ జి. వరప్రసాద్, పీడియాట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.శివరామకృష్ణ, జనరల్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.విజయలక్ష్మీ, సీఎంవో డాక్టర్ అనూహ్య ఉన్నారు. నర్సింగ్ కేటగిరిలో హెడ్ నర్సులు జి.నిర్మల, యూ.ఆంధ్రజ్యోతి, స్టాఫ్ నర్సులు పి. రామ రమణ జ్యోతి, పి. అనిత, బి. సుధ, షేక్ గౌసియా బేగం, ఎ. హిమబిందు, కె. సరస్వతి, మినిస్టీరియల్ ఉద్యోగులు డి.హరిప్రసాదరావు, బి. ప్రకాశ్‌రావు, గ్రేడ్-2 ఫార్మసిస్టు డి.నాగేశ్వరి, రేడియోగ్రాఫర్ బి. బాల వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు ఎన్.ఆంజనేయులు, ఎన్.రాంబాబు అవార్డులు అందుకున్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులు జి. వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ సుభాని, ఎం.పిచ్చయ్య, షేక్ హస్మత్, జే. అంజమ్మ, పీవీ రమణ తదితరులకు ఉత్తమ సిబ్బందిగా ప్రశంసాపత్రాలను డాక్టర్ రాజునాయుడు ప్రదానంచేశారు.


సూపరింటెండెంట్ రాజునాయుడు నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రొఫెసర్ వరప్రసాద్



ఉద్యోగావకాశాలు

➡ **ప్రముఖ వస్త్ర దుకాణం** నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అశోక్‌నగర్ 4వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9885513844
AJG-400488

➡ **Wanted a** Female Receptionist for a private limited Company. Contact : 8179138762
KC-928

➡ **రైతు బిడ్డలకు శుభవార్త !** తమ ఊరిలోనే ఉంటూ W.H.O సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్ బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243
AJG-400654

➡ **పెట్టుబడి లేకుండా** గుంటూరు వాస్తవ్యులకు గొప్ప వ్యాపార అవకాశం. ఫ్రీ డెమో వర్క్‌షాప్. తేది : 16-08-2017, సమయం : మధ్యాహ్నం 2 గంటలకు. ఫోన్ : 8074319994
AJG-400653

➡ **కావూరు మరియు** లింగంగుంట్లలో పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్సు కావలెను. 8 గంటలు డ్యూటీ, సబ్సిడీ భోజనం+వసతి. జీతం : 6000-7000/-. అర్హత : 10th-డిగ్రీ. ఫోన్ : 7396347376
AJG-400657

➡ **కేవలం 90 రోజుల** IIBF వారి DBF ట్రైనింగ్ ప్రోగ్రామ్‌తో డిగ్రీ, బి.టెక్ విద్యార్థులకు ఖచ్చితమైన బ్యాంకు ఉద్యోగాలు కల్పించబడును. Ph : 9059607205, 9030290111
AJG-387986

➡ **గుంటూరు అతిథి** గృహఫుడ్స్‌లో పిండి వంటలు, కూరగాయలు కటింగ్ మరియు క్లీనింగ్ చేయుటకు మహిళలు కావలెను. జీతం : రూ.6,000/-, ఆటోచార్జి రూ.20/-, 4 శెలవులు, Time : 10.00AM to 8.00PM. Ph : 9848910000, 9618725496
KC-923

➡ **గుంటూరులో** నూతనంగా ప్రారంభించిన Champion's Company లో B.Tech, M.Tech, Degree, Pharm.C, Nursing వారికి నెలకి 15,000/-ఆపైన సంపాదించుకునే అవకాశం. స్పాట్ జాయినింగ్. ఫోన్ : 9030513151
AJG-400476

➡ **గృహిణులకు, రిటైర్డ్** ఉద్యోగులకు, గుంటూరు లోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగావకాశాలు. అ: ఇంటర్ ఆపైన, వ: 25 నుండి 65సం॥, పాన్ కార్డు తప్పనిసరి. ఫోన్ : 9594100003
AJG-400457

➡ **ఐడయాగ్నోస్టిక్స్ నందు** పని చేయుటకు రిసెప్షనిస్ట్-2, టైపిస్ట్-1 & ఆయాలు-4 కావలెను. యడవల్లివారివీధి, డాక్టర్స్ ప్లాజా ప్రక్కన, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863-2244510, 9441084859
KC-924

➡ **B.Tech, M.Tech,** M.B.A, డిగ్రీ వారికి వెల్‌నెస్ సొల్యూషన్ కంపెనీలో P/T, F/T అవకాశాలు కలవు. స్పాట్ జాయినింగ్. సంప్ర॥ 9121345970, 8008879920
MA-1126

➡ **ప్రముఖ కాల్ సెంటర్‌లో** పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : 94943 78611
AJB-0012

➡ **ప్రైవేట్ బ్యాంకు నందు** పనిచేయుటకు అకౌంట్స్ క్యాషియర్స్, కం॥ ఆపరేటర్స్, క్లర్క్, డేటా ఎంట్రీ సెక్యూరిటీ గార్డ్స్ టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీ॥ రూం+మీల్స్ ఫ్రీ. Q:10th-డిగ్రీ Age 18-42 ఫోన్: 9700273952
AJH-11506

ఎగ్‌డోనర్ కావలెను

➡ **28 సం.లలోపు స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. పిల్లలు కలిగిన కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-398564

టెలికాలర్స్ కావలెను

➡ **ప్రముఖ కాల్‌సెంటర్** నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ (P/T, F/T) కావలెను. మరియు డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర॥ 9963626541, 9885704584
AJG-400651

రియల్ ఎస్టేట్

➡ **చేబ్రోలు, మంచాల,** వెల్లటూరు, మునిపల్లె పరిసర ప్రాంతాలలో పొలాలు అమ్మదలచిన, కొనదలచినవారు సంప్ర॥ 7382743807, 9010627529
AJG-400487

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➡ **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577
RK-953

PLOT FOR SALE

➡ **గుంటూరు పొన్నూరు** రోడ్, పాత గుంటూరు, బుడంపాడు బైపాస్ పెట్రోలు బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలిస్తే సం.ప్ర॥ 9866962215.
AJG-387985

➡ **AP రాజధాని తుళ్ళూరుకి** అతి సమీపంలో CRDA అప్రూవుడ్ ప్లాట్స్ కలవు. CRDA LP No: 33/2017 GNT, స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కలదు. అడ్వాన్స్ బుకింగ్స్ కొరకు సంప్ర॥ 9959127008, 8247306162
AJG-387994

➡ **నరసరావుపేటలో కుమ్మరి** బజారు నందు 2 సెంట్ల స్థలం గల రేకుల గూడెం అమ్మకానికి కలదు. సంప్రదించండి. ఫోన్ : 7799633013
AJG-387613

➡ **డూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్** CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సిస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. రాజేశ్వర్ 77949 91455
AJB-1742

ఓంకారేశ్వర్ హౌసింగ్

➡ **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399
RK-935

పొలం అమ్మకము

➡ **వరి పండు మాగాణి** పొలాలు - చీరాలలో 6 ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. తెనాలి దగ్గర మందూరు గ్రామములో 2 ఎకరములు అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: 9490776553, 9437189609
AJO-395266

అద్దెకు

కమర్షియల్

➡ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848357471, 9948918952
AJG-400701

గోల్డ్ ఫైనాన్స్

➡ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385949

➡ **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392172

సర్వీసెస్

భీతక్ సెట్టు ప్రదర్శన

➡ **వినాయక చవితి** & దసరా ఉత్సవ ఊరేగింపులకు తీన్‌మార్, డప్పులు, బృందం నెమలి డ్యాన్స్, నాగ దేవతలు, భీతక్ సెట్టు ప్రోగ్రామ్స్ కొరకు సంప్ర॥ ఎమ్. విశ్వనాథ్‌బాబు & పార్టీ. ఫోన్ : 7780189140, 9849039247
RK-954

మ్యారేజ్ సర్వీసెస్

➡ **ఫోన్ కొట్టు-సంబంధం** పెట్టు-పెళ్ళి పెట్టు. 24 గం॥లలో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయబడును. లక్ష్మీ మ్యారేజ్ కన్సల్టెంట్స్, ఫోన్ : 9542154249, 7013437922, 9347331649
AJG-235139

స్పోకెన్ ఇంగ్లీష్

➡ **ఇంగ్లీషు 50 రోజులలో** 50 గళ్ళతో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 BOXES OF SPOKEN ENGLISH. 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 9440539029.
RK-951

సెల్‌ఫోన్ శిక్షణ

➡ **సొంతంగా షాపు పెట్టుకునే విధంగా** సెల్‌ఫోన్ రిపేరు 2, 3 నెలల్లో తెలుగులో నేర్పబడును. సచిన్ సెల్ టెక్నాలజీ, 3/1, బ్రాడీపేట, గుంటూరు. 9849807659.
AJG-400409

ఆరోగ్యం

➡ **బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు** ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 9603055647, 7995392747
AJG-214

జ్యోతిష్యం

➡ శ్రీ చక్రశిద్ధి జ్యోతిష్యాలయం... మీ జాతకంలో దోషం ఉన్నదా? మీరు ఏపని చేసిన కలసిరావడంలేదా? ఎటువంటి మొండి సమస్యలకైన శ్రీ గాయత్రి పూజ హోమం ద్వారా 5 రోజులలో శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర॥ పండిట్ S.V. శంకర్‌రావు శాస్త్రి, అమరావతిరోడ్, పాత SBI బ్యాంక్ ఎదురువీధి, (సుందరయ్య బిల్డింగ్) P.S.నగర్, 1వలైన్, గుంటూరు సెల్: 98662 82252
AJO-395269

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్


డ్వాక్రా ఉత్పత్తులను తిలకిస్తున్న ఇన్‌చార్జ్ మంత్రి అయ్యన్నపాత్రుడు



స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీ చేస్తున్న అయ్యన్నపాత్రుడు


స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ కోన శశిధర్, గుంటూరు రేంజ్ డీఐజీ గోపాలరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు


ప్రదర్శనలో పాల్గొన్న ఒంగోలు జాతి ఎద్దులు


ద్వితీయ బహుమతి సాధించిన డీఆర్‌డీఏ శకటం


తృతీయ బహుమతి పొందిన మత్స్యశాఖ శకటం

మువ్వన్నెల రెపరెపలు

మువ్వన్నెల రెపరెపలతో.. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రం సహా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. గుంటూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి వేడుకలు ఆర్భాటంగా జరిగాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, జాతీయభావాన్ని పెంపొందిస్తూ జరిగిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు ప్రభుత్వ శాఖలు లబ్ధిదారులకు యంత్రాలు, పనిముట్లు, రుణాలు అందజేశారు.


-ఆంధ్రజ్యోతి - గుంటూరు




విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


వరి నూర్పిడి యంత్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ మంత్రి అయ్యన్నపాత్రుడు








ప్రదర్శనలో ఉంచిన స్ప్రింకర్లు


సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న ఎమ్మెల్సీ రామకృష్ణ, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్


సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న ఎమ్మెల్యే మోదుగుల, పుష్పరాజ్, డీఐజీ గోపాలరావు, జేసీ కృతికా శుక్లా తదితరులు




పెదకూరపాడు పురవీధుల్లో భారీ జాతీయ జెండాను చేతబూని ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు







భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లిక్ కన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలానీ బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలానీ
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?


కొమ్ము సుందర్‌రాజు

ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. GAME: EmAg :: PLAY : -------
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. RENT: UOFS :: SOFT : --------
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. KIND : JLHJMOCE :: BEST : ------
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. FOUND: ENTMC :: GIVEN : -----
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. SMILE : DKHLR :: EXIST : -------
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. MAP : 30 :: AIM : --------
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. EXAM: VCZN :: NOTE :-------
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. CALM : 158 :: LONG: --------
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. PARTNER: OBPUKFN :: CREATOR : -------
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. MISTAKE : IAEMSTK :: TEACHER: -------
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. COUSIN: NSOCUI :: REASON:--------
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. KING : TMRP :: NIKE : ------
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. EAR : 90 :: BIG : --------
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. SMILE : TOLPJ :: LAUGH : --------
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. ICE: HAB::BIG : -------
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. TABLE : UDGSN :: CHAIR: ----------
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంక ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. 5: 125 :: 7: --------
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. 11: 132 :: 14 : --------
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. 20:44:: 35: ----------
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. 5:120:: 8: ---------
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. 3:27 :: 5: ---------
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. I + K : 60 :: L + T : ----------
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. 3: 81 :: 4 : -----------
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

366 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



పిడుగురాళ్లలో భారీ జాతీయ జెండా చేతబూని ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని, చైర్‌పర్సన్ హైమావతి తదితరులు

పిడుగురాళ్లటౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పిడుగురాళ్లలో మంగళవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 366 అడుగుల జాతీయ జెండాను చేతబూని ర్యాలీ ప్రారంభించారు. దేశ సమైక్యతకు మువ్వన్నెల జెండా చిహ్నమన్నారు. అనంతరం పాఠశాలలకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను చేతబట్టి ఐలాండ్ సెంటర్ మీదుగా ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, యల్లారావు, వైస్ చైర్మన్ అద్దంకి రత్నాకర్, పాఠశాల హెచ్ఎం రామతులసమ్మ, కాకుమాను జగన్నాథం, అంబటి హనుమంతరావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ యల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంధ్యాబాయికి సన్మానం



సంధ్యాబాయిని సన్మానిస్తున్న ఆర్డీవో మురళి

గురజాల: ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన వెల్దుర్తి మండలం చిన్న పర్లపాయితండాకు చెందిన వడితె సంధ్యాబాయిని ఆర్డీవో మురళి, ప్రజాప్రతినిధులు సన్మానించారు. మంగళవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మురళి ప్రోత్సాహకరంగా రూ. 5వేలను సంధ్యాబాయికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పులుకూరి మంజుల, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆంజనేయ సూరి, సీఐ రాయన ధర్మేంద్రబాబు, ఎస్ఐ సురేష్, ఏవో పుల్లారెడ్డి పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం..



సభలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ ఏపీ ప్రచారక్ ప్రభాకర్ భరత్‌కుమార్

తెనాలి రూరల్ : దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న చైనా ఉత్పత్తులను బహిష్కరించాలని ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రచారక్ ప్రభాకర్ భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన నమామి భారత్ సంయోజక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎన్ఎస్‌జీ లో సభ్యత్వానికి అడ్డుపడుతూ, భారత్ భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్న చైనాకు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాసిరకమైన, విషపూరితమైన వస్తువులను తయారు చేసి భారతదేశంలో అమ్మకాలు చేస్తున్నదని ఆరోపించారు. దీని వల్ల దేశంలో కుటీర పరిశ్రమలు దెబ్బతిని యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే పాశ్చాత్య వస్తువుల వాడకాన్ని వదిలి వేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, స్వయం సేవకులు కొల్లూరు సత్యనారాయణ, కోడూరు రమాదేవి, ఆదిశేషయ్య, మారుతీరామ, పాటిబండ్ల రామకృష్ణ, సాయికృష్ణ, మోహన్, పవన్‌కుమార్, అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో నవనీత బాల కృష్ణుడు

ఉట్టి మహోత్సవంలో యువకుల సందడి



ప్రత్యేక పూజలలో పాల్గొన్న ప్రత్తిపాటి వెంకటకుమారి

చెంఘీజ్‌ఖాన్‌పేట(యడ్లపాడు): చారిత్రక ప్రాశస్త్యం కలిగిన చెంఘీజ్‌ఖాన్‌పేట శ్రీ రాజ్యలక్ష్మీ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు నవనీత బాలకృష్ణుని నిజరూప దర్శనం గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యన్నారాయనాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలను నిర్వహించారు. బాలకృష్ణునితోపాటు ఆలయాన్ని పూలతో అలంకరించారు. 20 రకాల దినుసులతో తయారుచేసిన మోడీకారం ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమాలను ఆలయ ఈవో శ్రీనివాసరావు, జూనియర్ సహాయకుడు కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులకు రెండురకాల ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆలయప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉట్టి మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ప్రత్తిపాటి సతీమణి

శ్రీ నవనీత బాలకృష్ణుని ఆలయాన్ని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి, కుమారి స్వాతి మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు, అర్చకులు... వెంకటకుమారికి మోడీకారం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి మాట్లాడుతూ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చారిత్రక ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానన్నారు.

విద్యార్థులకు చేయూత

పెదకూరపాడు: విద్యార్థులకు పెద్ద మనసుతో చేయూతను అందించటం అభినందించదగిన విషయమని యూనియన్ బ్యాంక్ మూడు రాష్ట్రాల జనరల్ మేనేజర్ డాక్టర్ లూర్థురాజు అన్నారు. పెదకూరపాడు ఆర్‌సీఎం స్కూల్లో విద్యార్థులకు మంగళవారం దాసరి శ్రీనివాసరావు సహకారంతో ఆయన మాతృమూర్తి కోటమ్మ చేతులమీదుగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తురకా అజయ్‌కుమార్, గోగులపాటి కోటేశ్వరరావు, గుడిపూడి బాబూరావు, గుడిపూడి రాజు, గోగులపాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



పెదకూరపాడు ఆర్‌సీఎం స్కూల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న యూనియన్ బ్యాంక్ జీఎం లూర్థురాజు, సీఐ అజయ్‌కుమార్



ఉప ఖజానా కార్యాలయం

ఎగరని జెండా..

మాచర్ల రూరల్: మాచర్ల పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయం అధికారులు స్వాతంత్ర్య దిన వేడుకలను మర్చిపోయారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకలను నిర్వహించాలని ఉన్నా వారు మాత్రం పట్టించుకోలేదు. ఉదయం వేళ ప్రభుత్వ కార్యాలయాల్లో పండుగ వాతావరణం నెలకొన్నప్పటికీ ఈ కార్యాలయం మాత్రం నిర్మానుష్యంగా మారింది. కనీసం కార్యాలయం తెరిచింది కూడా లేదు.

పశువైద్యశాలలోనూ...

పిడుగురాళ్ల టౌన్: 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను అంతటా కనుల పండువగా జరుపుకున్నారు. ప్రతిచోట మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కానీ పిడుగురాళ్ల పశువైద్యశాల మాత్రం ఆ వైభవానికి దూరంగా ఉంది. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఎగురవేయాల్సి ఉన్నా.. ఇక్కడ పట్టించుకున్నవారే కరువయ్యారు. ఉన్న వైద్యుడు ఏమయ్యారో తెలియదు కానీ అక్కడ ఉన్న సిబ్బంది మాత్రం జెండా ఎక్కడ కట్టాలో తెలియక ఎగరవేయలేదని సమాధానం చెప్పడం గమనార్హం!



జాతీయ జెండా ఎగురవేయని పిడుగురాళ్ల పశు వైద్యశాల

ఆంధ్రజ్యోతి
16
పిడుగురాళ్ల
గుంటూరు ● బుధవారం 16, ఆగస్టు 2017
పిడుగురాళ్ల । మాచవరం । కారంపూడి । రాజుపాలెం । బెల్లంకొండ

'పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి'

కారంపూడి: మువ్వన్నెల జాతీయ జెండా రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్యకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇవ్వాలని బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మారేపల్లి వెంకట రమణా చార్యులు, విశ్వనాథశాస్త్రులు ప్రభుత్వాని కోరారు. మంగళవారం చెన్నకేశవ దేవాలయం వద్ద వారు మాట్లాడుతూ భారతజాతి కీర్తిని ఇనుమడింపచేసిన వ్యక్తిని మరవడం దురదృష్టకరమన్నారు. ఆయనను భారతరత్నతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు మారుతి శర్మ, ఆంజనేయులు, దిలీప్‌కుమారాచార్యులు, సత్యనారాయణాచార్యులు, వాసు, మణికంఠశాస్త్రి, మోహనశర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పట్టణంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులు 500 మందికి కర్నూరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వాటిని వారికి అందజేరు. అదేవిధంగా కాకుమాను జగన్నాథం కుటుంబం పేద విద్యార్థులకు నగదు పురస్కారాన్ని ఎమ్మెల్యే యరపతినేని ద్వారా అందజేశారు. పిడుగురాళ్లకు చెందిన అంజాసాహెబ్ ఐదుగురు పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. (పిడుగురాళ్లటౌన్)

ఉత్తమ పురస్కారాల అందజేత



పట్టణంలోని లెనిన్‌నగర్ అంగన్‌వాడీ కార్యకర్త బి.శ్రీదేవి, పిడుగురాళ్ల ఎస్‌హెచ్‌వో హనుమంతరావులకు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. మంగళవారం వారు గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయన్నపాత్రుడు నుంచి ఆ పురస్కారాన్ని అందుకున్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు ప్రకాశరావుకు సన్మానం



పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు జంగం ప్రకాశరావును మంగళవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సన్మానించారు. పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్ వద్ద పంద్రాగస్టు వేడుకలలో పాల్గొన్న ఆయనను పిలిచి సముచితంగా సత్కరించారు.

వరసిద్ధి వినాయక విగ్రహ కలశ ప్రతిష్ఠ



పట్టణంలోని లక్ష్మీగణపతి కాంప్లెక్స్‌లో నూతనంగా వరసిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మంగళవారం విగ్రహ కలశ ప్రతిష్ఠ, యజ్ఞం జరిగాయి. కొలిశెట్టి రామకృష్ణారావు, సుధా ఆంజనేయులు, కూనాగు మల్లేశ్వరరావు, కాంప్లెక్స్‌లోని దుకాణ యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి : ప్రసాద్

బెల్లంకొండ: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చండ్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యుడు ప్రసాద్ ఎర్కొన్నారు. మంగళవారం మండలంలోని చండ్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషి ఒక మొక్క తప్పనిసరిగా నాటాలని సూచించారు. ఇంటి ఆవరణలో మొక్కలు నాటితే ఆ ప్రదేశంలో కాలుష్యం కొంత మేర నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ చైర్మన్ గోవింద్, హెల్త్ అసిస్టెంట్ బాషా, ఆరోగ్యమిత్ర శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



చండ్రాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో చెట్లు నాటుతున్న పీహెచ్‌సీ వైద్యుడు ప్రసాద్

బాషా రుణం తీర్చుకోలేనిది : యరపతినేని

పిడుగురాళ్లటౌన్, దాచేపల్లి: నా రాజకీయ జీవితంలో స్వర్గీయ లాల్‌జాన్‌బాషా వెన్నంటి ఉన్నాడని, ఆయన రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాషా నాల్గవ వర్ధంతి సందర్భంగా మంగళవారం పిడుగురాళ్ల పట్టణంలోని షాదీఖానా, దాచేపల్లి మండలం నారాయణపురం టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. రాజ్యసభ సభ్యుడిగా పిడుగురాళ్లలో షాదీఖానా నిర్మాణానికి, మసీదుల ఏర్పాటుకు ఆయన అందించిన సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే అన్నారు. మైనార్టీ సీనియర్ నాయకుడు బాబావలి మాట్లాడుతూ పల్నాడు ప్రాంత ప్రజలు బాషాను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని అన్నారు. పిడుగురాళ్లలో మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, ఖాదర్‌వలి, ఫరీద్‌మేస్త్రీ, బాషా, డాక్టర్ వలి, గుల్జార్, ఖాశీం, బి.యల్లారావు, ఎం.సాంబశివరావు, చింతలపూడి రాంమూర్తి, ఫణితి రవి, పాండురంగ శ్రీను, కె.సుబ్బారావు, కాంతారావు, కోయా శ్యామ్, వి.సాంబయ్య, ముస్లింలు, దాచేపల్లిలో డీసీ చైర్మన్ నర్రా పుల్లయ్య, దివ్యాంగుల సంఘ జిల్లా నాయకుడు చిలుముల దుర్గారావు, మైనార్టీ నాయకులు తుల్లా, 44జానీ, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, తెలుగుయువత మండల అధ్యక్షుడు కోగంటి మణికంఠసాయి, తోట శ్రీనివాసరావు, యానాల గోవిందు, సొసైటీ నారాయణ, బత్తుల రాంబాబు, షేక్ మహ్మద్ రఫీ, వట్టెపు సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



బాషా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నేతలు

ఘనంగా ముత్యాలమ్మతల్లి ఊరేగింపు

రాజుపాలెం: మండలంలోని అనుపాలెంలో జరుగుతున్న కొలుపుల సందర్భంగా మంగళవారం ముత్యాలమ్మకు ఊరేగింపును కమిటీ సభ్యులు మేళతాళాల మధ్య, డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం బోడుమీదకు తీసుకెళ్లి పునఃప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని వర్గాలకు చెందినవారు, గ్రామ సర్పంచ్ బండికోటినాగిరెడ్డి, కమిటీ మెంబర్లు అంచుల హనుమంతురావు, నల్లగొర్ల ఆవులయ్య, మాలపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా గురవయ్య, వేముల చెన్నయ్య, గ్రామపెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కాట్రపాడు పాఠశాలకు రూ.లక్ష విలువైన సామగ్రి అందజేత

దాచేపల్లి: చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతుగా లక్ష రూపాయలు విలువైన ఫర్నీచర్‌ను అందజేసి తమ గ్రామంపై ఉన్న అభిమానాన్ని పూర్వవిద్యార్థులు చాటుకున్నారు. మండలంలోని కాట్రపాడులో పూర్వ విద్యార్థులు మంగళవారం ఆగస్టు 15 సందర్భంగా స్థానిక పాఠశాలకు బెంచీలు, ఉపాధ్యాయులకు కుర్చీలు, టేబుల్స్, ఫ్యాన్‌లు, ఫ్రిజ్ అందజేశారు. అదే విధంగా అంగన్‌వాడీ పాఠశాలకు ఫ్యాన్లు, చిన్నారులు ఆడుకునేందుకు కావాల్సిన ఆట వస్తువులు, యువతకు క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రవీంద్రరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు రాత్రిపూట చదువుచెప్పేందుకు విద్యా వలంటీర్‌ను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో పెదగార్లపాడు పాఠశాలలో రూ.50వేల విలువైన ఫర్నీచర్, చదువులో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం నార్నేశాంతి జాతీయ నాయకుల గురించి వివరించారు.

వనితాకార్డులతో సబ్సిడీ పొందండి

- ఆర్టీసీ డీఎం అబ్దుల్ సలాం

దాచేపల్లి: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వనితాకార్డులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పిడుగురాళ్ల డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం అన్నారు. మంగళవారం దాచేపల్లిలో పర్యటించి ఆర్టీసీ ఇస్తున్న సేవలను తెలిపారు. వనితాకార్డుతో కుటుంబంలో ఐదుగురికి పది శాతం రాయితీతో రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణం చేయవచ్చునన్నారు. విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తున్నామని తెలిపారు. దాచేపల్లి మాజీ సర్పంచ్ తంగెళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ షేక్ చాంద్‌బీ, మాజీ ఎంపీటీసీ వలి, దేవరశెట్టి రోజా చంద్రశేఖరరావు స్మారక సేవా సంస్థ అధ్యక్షుడు బాలాంజనేయులు ఆధ్వర్యంలో 300ల కార్డులు ఇచ్చేందుకు ముందుకొచ్చారు.

'సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలి'

బెల్లంకొండ: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. పీఎస్‌కె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల్లో పింఛన్లు, గృహాలను అందించనున్నట్లు చెప్పారు. పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సహాయ సహకారాలతో మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్‌జానీ, తాగునీటి సంఘం చైర్మన్ ముస్తఫా, పార్టీ గ్రామ అధ్యక్షుడు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజీ: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6, ఆకు కూర కట్ట: 5.

శాకాంబరిగా కన్యకాపరమేశ్వరి

పిడుగురాళ్లరూరల్: శ్రావణమాస చివరి మంగళవారాన్ని పురస్కరించుకొని స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరించారు. కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, 200 మందికి పైగా మహిళలు, కట్టమూరి శంకరావు, యల్లారావు, జూలకంటి సుబ్రమణ్యం, చలపతిరావు, అప్పల చెంచయ్య, కొలిశెట్టి సుబ్బారావు, పాండురంగ శ్రీను, శ్రీరాంశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలు, వృద్ధులకు మిఠాయిల పంపిణీ

రాజుపాలెం: మండలంలోని కొండమోడులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అనాథ పిల్లలు, వృద్ధులకు పిడుగురాళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ భవనాశి హైమావతి స్వీట్లు, హాట్లు పంపిణీ చేశారు. హైమావతి, యల్లారావుల వివాహం జరిగి 35 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమాన్ని నడుపుతున్న శంకర్‌ను అభినందించారు.

టీడీపీ హయాంలోనే పల్నాడు అభివృద్ధి

• కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య • స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఎమ్మెల్యే యరపతినేని



తహసీల్దారు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్లటౌన్: ఎందరో త్యాగధనుల ఫలితమే మనమిప్పుడు స్వేచ్ఛగా అనుభవించే ఈ స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. 200 ఏళ్ల పోరాటాల ఫలితంగా ఇది సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా పల్నాడు ప్రాంత అభివృద్ధి మాత్రం టీడీపీ హయాంలోనే జరిగిందని అన్నారు. జడ్పీ హైస్కూల్లో జరిగిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలకుల హయాంలో అభివృద్ధిని మరిచారని ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్, చంద్రబాబుల పాలనలోనే వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంతంలో కార్పొరేట్ విద్యకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల ఉన్నత పాఠశాలలు జిల్లాకే తలమానికంగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం పిడుగురాళ్ల పోలీస్టేషన్ వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించి, మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లనుంచి విముక్తి కలిగించిన స్వాతంత్ర్య సమరయోధులను ఎప్పుడూ మరువకూడదన్నారు. సత్తెనపల్లి డీఎస్పీ మధుసూదనరావు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే పోలీసులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎంపీడీవో, తహసీల్దారు, మున్సిపల్ కార్యాలయాల్లోనూ ఎమ్మెల్యే యరపతినేని జెండా ఆవిష్కరించారు. ఐలాండ్ సెంటర్‌లో జాతీయ నాయకుల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, యల్లారావు, వైస్ చైర్మన్ అద్దంకి రత్నాకరరావు, ఏఎంసీ చైర్మన్ మునగా నిమ్మయ్య, ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ, కమిషనర్ శివరామిరెడ్డి, తహసీల్దారు ఫణీంద్రబాబు, జడ్పీహెచ్ఎం రామతులసమ్మ, సయ్యద్ అమీర్ అలీ, ఎస్ఐ రఫీ, జూలకంటి సుబ్రహ్మణ్యం, కాకుమాను జగన్నాథం, ఇన్‌చార్జి ఎంపీడీవో బసవకుమారి, చింతలపూడి రాంమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

రాజుపాలెం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీపీ నర్రా సంధ్యారాణి, తహసీల్దారు నగేష్, ఎంఈవో మల్లికార్జునశర్మ, ఏవో శ్రీధర్‌రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి భువనేశ్వరి, పశువైద్యశాలలో ఏడీఏ యోగేంద్రప్రసాద్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ రమేష్, జిల్లా పరిషత్ హైస్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జడ్పీటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ బాబూరావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రమణ, పార్వతమ్మ, సర్పంచ్ వాసా వెంకటేశ్వర్లు, అంచుల ఉదయభాస్కర్, జడ్పీహెచ్ చైర్మన్ జలపాటి సోమయ్య, సీనియర్ జర్నలిస్టు, అటవీశాఖ అధికారి పొత్తూరి కృష్ణమూర్తి, పగడాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జడ్పీహెచ్ స్కూల్లో జెండా వందనం చేస్తున్న జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, ఎంపీపీ సంధ్యారాణి, తదితరులు

జడ్పీటీసీ ఆర్థిక సాయం: నేటి బాలలే రేపటి పౌరులు. నేడు నేనిచ్చే ఈ చిన్న మొత్తం మీకు భారీగా ఉపయోగపడుతుందని కాదు విద్యార్థుల మధ్య మంచి వాతావరణం, పోటీతత్వం పెరగడం కోసం అందజేస్తున్నానని జడ్పీటీసీ వెంకట్రామరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన గణపవరం జడ్పీ హైస్కూల్లో విద్యనభ్యసించి, ట్రిపుల్ఐటీ సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులకు, రాజుపాలెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 2015-16 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న వివేకానంద పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దారు లక్ష్మీప్రసూన

కారంపూడి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు లక్ష్మీప్రసూన, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాల్వ రత్తయ్య, జాతిపిత మహాత్మ గాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నాగుల్‌నాయక్, పీహెచ్‌సీ ఆవరణలో అభివృద్ధి కమిటీ చైర్మన్ లింగయ్య, పోలీస్టేషన్‌లో ఎస్ఐ నారాయణ స్వామి, ఎన్ఎస్పీ డివిజన్ కార్యాలయం వద్ద డీఈ లింగమూర్తి, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ మస్తాన్‌వలి, సెయింట్ జాన్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ ఫాదర్ భరత్‌రెడ్డి, శ్రీచక్రా సిమెంట్స్ ఫ్యాక్టరీలో చీఫ్ జనరల్ మేనేజర్ బీవీబీఎస్ఎన్ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని కాచవరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సయ్యద్ కరీమూన్ రహీం, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘ మండలశాఖ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి సాంబశివరావు, పట్టణాధ్యక్షుడు చలువాది మాధవ, వాసవీ క్లబ్ అధ్యక్షుడు వెచ్చా అంజి మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు భవిరిశెట్టిరామారావు, పట్టణ అధ్యక్షుడు జక్కా ఆంజనేయులు, కార్యదర్శి గుండా ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కరాలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో 6నుంచి 10వ తరగతి విద్యార్థినులకు జరిపిన రాత పరీక్షలు, గత పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన వారికి జడ్పీటీసీ బాలస్వామి, ఎంఈవో వీరయ్యచౌదరిలు బహుమతి ప్రదానం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థినులతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన వివేకానంద రెసిడెన్షియల్ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎం ఉమామహేశ్వరరావు, దివ్యసాయి పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ కొర్రపాటి ప్రసాద్, రెయిన్‌బో హైస్కూల్లో ప్రిన్సిపాల్ వెంకట్రావు, డిస్కవరీ పాఠశాలలో డైరెక్టర్ షేక్ సుభాని, జిల్లాపరిషత్ హైస్కూల్లో హెచ్ఎం వెంకటేశ్వర్లు, గిరిజన బాలుర, బాలికల గురుకులంలో వార్డెన్ సరస్వతి బాయి జెండా ఎగరవేశారు.

దాచేపల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో స్వాతంత్రదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంపీపీ అంబటి నవకుమార్ ఉన్నత పాఠశాల, అంజనాపురం పాఠశాలలో, జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి తంగెడ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణపురంలోని చైతన్యటెక్నో స్కూల్ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో దాచేపల్లి నారాయణపురం జంట గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గామాలపాడులో ఎంపీటీసీ జంగా సైదులు, సర్పంచ్ చడమడ వెంకటేశ్వర్లు, శ్రీనగర్‌లో కుర్రె శంకరరెడ్డి, ఎంపీటీసీ మరియదాసు, జెండా ఆవిష్కరించారు. దాచేపల్లి విద్యుత్‌శాఖ ఏడీ మెతుకు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 30మంది వృద్ధులకు దుస్తులు, వికలాంగుడికి మూడుచక్రాల బండిని పంపిణీ చేశారు. పట్టణంలోని దేవరశెట్టి రోజా చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

బెల్లంకొండ: మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్యదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మ, బెల్లంకొండ జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ దేవళ్ల రేవతి, పంచాయతీ, ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్ జానీ, పాపాయపాలెం జిల్లాపరిషత్ పాఠశాలలో టీడీపీ రాష్ట్ర నాయకుడు నర్సిరెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు, కస్తూర్బా పాఠశాలలో చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ మజిత్‌లు, గంగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాంబాబు, వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, మాచాయపాలెం పాఠశాలలో ఎంపీపీ పద్మ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమాల్లో గుడిశ కొండయ్య, హెచ్ఎం తిరుపతిరావు, జడ్పీపాఠశాల చైర్మన్ అక్కయ్య, సయ్యద్‌జబ్బార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంజనాపురంలో జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ నవకుమార్, ఎంపీటీసీ తోట రజని తదితరులు



నారాయణపురంలో 150 అడుగుల జాతీయ జెండా



ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మ

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్కాలర్‌షిప్పులు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగాలలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల అంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

ప్రకాశం 164 పరుగులకు ఆలౌట్

మూడు వికెట్లు నష్టానికి 37 పరుగులు చేసిన విజయనగరం

నరసరావుపేట టౌన్: స్థానిక ఆంధ్రాపబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఏసీఏ ఎన్‌కెఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విజయనగరం, ప్రకాశం జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్‌గెలిచి విజయనగరం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రకాశం జట్టు 164 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రకాశం జట్టులో సుమిత్ 42 పరుగులు చేశాడు. విజయనగరం జట్టులో యశ్వంత్ నాలుగు వికెట్లు, వాసు నాలుగు వికెట్లు సాధించారు.

అనంతరం బ్యాటింగ్ చేసిన విజయనగరం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు నష్టపోయి 37పరుగులు సాధించింది. ప్రకాశం జట్టులో సుమిత్, రోహిత్ చెరో వికెట్ సాధించారు. రెండో రోజు బుధవారం ఆట కొనసాగుతుంది. పోటీలను అండర్-16 రాష్ట్ర సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ఎన్ ప్రసాదరెడ్డి, జిల్లా సెలెక్టర్ పి. అమర్‌నాథ్, ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ కోచ్ విక్టర్రావు, గ్రౌండ్ కో ఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

నేటి నుంచి రైల్వే ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడా

ఆంధ్రజ్యోతి, గుంటూరు: స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలులో భాగంగా రైల్వేశాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి నెలాఖరు వరకు స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీనియర్ డీసీఎం కె.ఉమామహేశ్వరరావు తెలిపారు. డివిజన్‌లోని అన్ని రైల్వేస్టేషన్లలో పరిశుభ్రతపై 15 రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అలానే, రైల్వే అధికారులు ప్రయాణికులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకొంటారు. బుధవారం నుంచి వరుసగా స్వచ్ఛ అవగాహన, సంవాద్, స్టేషన్స్, రైల్‌గాడి, పరిసర్, ఆహార్, నీర్, ప్రసాదం, కాంపిటీషన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వివరించారు. నెలాఖరు తేదీన ముగింపు సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

నేడు భజరంగ్ జూట్‌మిల్ పునః ప్రారంభం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు నగరంలో మూడవేల మంది కార్మికులతో నిర్వహిస్తున్న శ్రీ భజరంగ్ జూట్‌మిల్లును నష్టాల పేరుతో యాజమాన్యం 2015 జూలై 4న యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. దీనిపై భజరంగ్ జూట్‌మిల్ పునరుద్దరణ సమితి చేపట్టిన ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం విచారణ చేపట్టి జూట్‌మిల్ లాకౌట్ అక్రమమని తేల్చింది. ఆ తరువాత కూడా యాజమాన్యం.. ఓ ప్రైవేటు యాజమాన్యం రియల్ ఎస్టేట్ కంపెనీకి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయటం.. దానిపై పెద్ద ఎత్తున్న ఆందోళనలు జరిగాయి. విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేరటంతో సమస్య పరిష్కరిస్తామని గత ఏడాది కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ సైతం స్పందించి ఆగస్టు 16న జూట్ మిల్లును పునఃప్రారంభించాలనిఆదేశించారు. దీంతో బుధవారం ఉదయం 6గంటలకు నుంచి మిల్లు పునఃప్రారంభం కానుంది. ఇప్పటికే 1148 మంది కార్మికులు అధికారుల వద్ద నమోదు చేసుకున్నారు. బుధవారం మొదటి షిఫ్టు కింద 25 మంది కార్మికులు విధుల్లోకి వస్తారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	78.00,85.00,95.00
చికెన్ విత్ స్కిన్	152.00
చికెన్ స్కిన్‌లెస్	162.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	74.00
రిటైల్ లైవ్	88.00
విత్‌స్కిన్	123.00
స్కిన్‌లెస్	145.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో బుధవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 27 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 33-25, తెనాలి 35-27, మాచర్ల 33-25, బాపట్ల 35-27, నరసరావుపేట 35-27 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి బుధవారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 5, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 5, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 17, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 22, రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 0 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.40 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్:నాగార్జున సాగర్ నీటి మట్టం మంగళవారం నాటికి 500.40 అడుగులు ఉంది. ఇది 115.94 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 545 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 663 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 663 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటి మట్టం 778.90 అడుగులుంది. ఇది 19.95 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీ ఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామని పేర్కొన్నారు.

పులిచింతలలో 3.40 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం నాటికి 3.40 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు. .

పశ్చిమ డెల్టాకు 3,622 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 3622 క్యూసెక్కులనీరు మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద ప్రస్తుతం 10.4 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 160 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 337 క్యూసెక్కులనీరు, పశ్చిమకాల్వకు 132 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 353 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 302 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 1260 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

నేటి నుంచి పసుపు కొనుగోళ్లు

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో నాలుగు రోజుల సెలవు దినాల అనంతరం 16వ తేదీ బుధవారం పసుపు కొనుగోళ్లు పునఃప్రారంభం కానున్నాయి.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో మంగళవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ.700 నుంచి 1000, పండుకాయ, సన్న రకం రూ.400 నుంచి 600 ధరలు పలికాయి.

రీజియన్ అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలి

● ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి



గుంటూరు (పాతగుంటూరు): రీజియన్ అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి అన్నారు. స్థానిక బస్టాండ్‌లో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్ నష్టాలు తగ్గించుకోవడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. జిల్లాలో తరతమ భేదాలు లేకుండా సమష్టిగా పనిచేసి ఏడాదికేడాది నష్టాలు తగ్గించుకోవాలని కోరారు. ఆర్టీసీ ప్రవేశ పెట్టిన మార్కెటింగ్ స్కీం విక్రయాల్లో కూడా రాష్ట్రంలో రీజియన్ ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. సమష్టి కృషితో ఇది సాధ్యమైందని తెలిపారు. రీజియన్‌లో అత్యుత్తమ ప్రతిభకనబర్చిన అధికారులు, సూపర్‌వైజర్లు, మహిళా కండక్టర్లు, కార్మిక సిబ్బందికి పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం వాణిశ్రీ, వెంకటేశ్వర్‌రావు, గుంటూరు - 1, 2 డిపో మేనేజర్లు మల్లికార్జునరెడ్డి, శివరామ్, డాక్టర్ విజయలక్ష్మి, ఏటీఏంలు సుబ్బారావు, రమేష్‌బాబు, ఏవో శ్రీనివాస్, ఏఎంవీ శ్రీనివాసరావు, సీఐ పిచ్చయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) కేవీ రాఘవేంద్రరావు, వెంకటరమణారావు, శోభామంజరి, జ్ఞానం శ్రీహరి, షేక్ జిలానీ, కె.మోహన్‌రావు, గ్రేస్ లినోరా, అబ్దుల్ సలీమ్‌ఖాన్, ప్రేమ్‌చంద్ర, శరత్‌బాబు, బండ్ల శ్రీనివాసరావు, టి.వి.ఎస్.శాస్త్రి, ఆంజనేయులు, కె.వినయ్, ఎం.వెంకటేశ్వరరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, దరియావలి



మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న పోలీసుశాఖకు చెందిన పి.శ్రీనివాసరావు, టి.వీరేంద్రబాబు, శ్రీనివాసులురెడ్డి, కె.శ్రీనివాసరావు, బి.భార్గవ్, బి.సూర్యనారాయణ, ఆనందరావు, కృష్ణారెడ్డి, నాగుర్‌మీరా సాహెబ్, పి.శ్రీనివాసరావు, ఎం.సాంబశివరావు, ఎస్‌ఆర్ బాషా, శోభన్‌బాబు, అశోక్‌కుమార్, జగదీష్, సుబ్బానాయుడు, శింగయ్య, విక్రమ్ శ్రీనివాసరావు, గోలి లక్ష్మయ్య



మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ఉగాది పురస్కారాలు అందుకుంటున్న (కుడినుంచి) పోలీసుశాఖకు చెందిన కె.సుధాకర్, ఆర్.హృదయరాజు, ఎం.హనుమంతరావు, ఎ.శ్రీనివాస్, వెంకట కృష్ణకుమార్, పి.మురళి, పి.నాగేశ్వరరావు, ఎంబి సుబ్రహ్మణ్యం, వి.కోటేశ్వరరావు, వెంకట నారాయణ, జి.శ్రీనివాసరావు, మస్తాన్ సాహెబ్, బి.రమేష్, మెహర్‌బాబు, ఆర్.సురేష్‌బాబు, ఖాసిం, కె.శ్రీహరి

నేటి నుంచి రైతు సేవలో - రెవెన్యూ

ఆంధ్రజ్యోతి - గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవలో - రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జి ల్లా యంత్రాంగం సన్నాహాలు పూర్తి చేసింది. బుధవారం నుంచి గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామసభల ద్వారా రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌ని స్పెషల్‌డ్రైవ్ పద్ధతిలో నిర్వహించి పెండింగ్ భూవివాదాలను పరిష్కరించే దు కు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రామసభల్లో మీ భూ మి వె బ్‌సైట్‌లో ఎవరి భూములు వారు తెలుసుకొనే విధానాన్ని తెలి యజేస్తారు. మీ భూమి రికార్డులలో ఏవైనా తప్పులుంటే వాటి సవరణల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేయిస్తారు. దరఖాస్తు ఫారంలను గ్రామ రెవెన్యూ అధికారి వద్ద అందుబాటులో ఉంచు తారు. చుక్కల భూముల క్రమబద్ధీకరణ కోసం ఫారం-3లో అర్జీ పెట్టిస్తారు. జీవో 135 ప్రకారం 100 చదరపు గజాల లోపు నిరభ్యం తర ఆక్రమణలను ఉచితంగా క్రమబద్ధీకరించుకునేం దుకు మీసేవ లో దరఖాస్తు చేయిస్తారు. పావుగంట వ్యవధిలో ఈ-పట్టా దారు పాసుబుక్ ఎలా తీసుకోవాలనే దానిపై అవగాహన కలిగి స్తారు. 22(ఏ) రిజిస్ట్రేషన్ల నిషేధిత భూముల జాబితాలో మా ర్పుల కోసం అర్జీలు చేసుకునే అవకాశం కూడా కల్పిస్తారు. ప్రజా సాధికార సర్వేలో చేర్చిన కుటుంబ సభ్యులను సర్వే చేసేందుకు సంప్రదించవచ్చు.

మహనీయుల జీవితం యువతకు ఆదర్శం

● ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్

● సిబార్‌లో ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

పెదకాకాని : స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహనీయుల జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పేర్కొన్నారు. తక్కెళ్లపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఎన్‌సీసీ విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ జనార్ధన్ మాట్లాడుతూ యావత్ భారతదేశం ఒకతాటిపై నిలిచి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, గాంధీజీ అహింసా వాదంతోనే స్వాతం త్ర్యాన్ని పొందగలిగామన్నారు. నేతాజీ శుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామా రాజు, భగత్‌సింగ్ వంటి వారు స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఎంతో ఉద్రేకంతో నడిపించారని, అటువంటిది గాంధీజీ మాత్రం అహింసతోనే శాంతియుతంగా పోరాడారన్నారు. ఆ మహనీయుల త్యాగఫలాలను మనం అనుభవిస్తున్నామని ఆయన తెలిపారు. సిబార్ డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధనలో అమరులైన ప్రతి ఒక్కరికీ నివాళులర్పించారు. ఆ మహనీయుల త్యాగాలను మరువజాలమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణమోహన్, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ జనార్ధన్, కృష్ణప్రసాద్ తదితరులు

కాపులకు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీ అర్హత రాదు

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన

గుంటూరు(కార్పొరేషన్): రాజకీయ రిజర్వేషన్లు వద్దన్నంత మాత్రాన కాపులకు విద్య, ఉద్యోగ రంగాల్లో బిసి అర్హత ఉన్నట్లు కాదని, అది ఎట్టి పరిస్థితుల్లో రాదని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు తెలిపారు. మంగళవారం గుంటూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ తరహా బీసీ రిజర్వేషన్లకైనా అర్హత సాంఘిక, విద్యా రంగాల్లో వెనుకపడటమేనన్నారు. సాంఘిక విద్యా రంగాల్లో నెట్టబడి, ఉన్న కారణం చేతనే, ఆర్థిక రంగాలలోని రాజకీయ రంగంలోనూ ఇప్పుడు ఉన్న నిజమైన బీసీ కులాలు వెనుకబడి ఉన్నాయన్నారు. కాపులు సాంఘిక, ఆర్థిక రంగం రెండిట బీసీలతో ఏ విధంగాను పోల్చలేనంతగా ముందంలో ఉన్నారు కనుకనే తమకు రాజకీయ రిజర్వేషన్లు అవ సరం లేదంటున్నారన్నారు. రాజకీయంగా బాగా ముందు అడుగులో ఉన్న కాపులు, సాంఘిక, వెనుకబాటుతనం, అనుభవిస్తున్న బీసీలతో రిజర్వేషన్ల విషయంలో పోటీ పడటం చాలా అన్యాయమన్నారు. న్యూనతకు గురి అయిన కుల వృత్తి కాపులది కాదన్నారు. బీసీలు నష్టపోకుండా కాపులకు రిజర్వేషన్లు అని ముఖ్యమంత్రి చెబుతున్న మాటలు, బీసీలను మభ్యపెట్టటమేనన్నారు. బీసీలకు సామాజిక న్యాయ సూత్రం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ రంగంలో కల్పించకుండా కాపులకు న్యాయం చేస్తాను అ ని అనడం ఎంతవరకు సబబని ప్ర శ్నిం చారు. ఉన్నత న్యాయస్థానాలు ఇ చ్చిన తీర్పులను పట్టించుకోకుండా కా పులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హా మీలు ఇవ్వడం బీసీ కులాలకు అన్యా యం చేయడమేనని తాము భావిస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగిరేకుల ఆదిశేషు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి క్రాం తి కుమార్ యాదవ్, జిల్లా, అర్బన్ అ ధ్యక్షులు ఈడే మురళికృష్ణ, కన్నా మా స్టరు, నాయకులు అన్వర్, డాక్టర్ మా రేష్, పిన్నిబోయిన సుబ్బారావు, అంగిరేకుల గోపి కృష్ణ, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు, ఉప్పుటూరి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యూహాత్మక అడుగులు..!

- మాజీ మంత్రి రావెల రూటే సపరేటు
- మంత్రిగా ఉన్నప్పుడలా.. ఇప్పుడు మరోలా...
- మొన్న కృష్ణమాదిగ.. నేడు కన్నా

ఆంధ్రజ్యోతి, గుంటూరు: అదృష్టానికి మారుపేరు ఎవరంటే... జిల్లా రాజకీయ వర్గాల్లో ఠక్కున వినిపించే పేరు రావెల కిషోర్‌బాబు అని చెప్పవచ్చు. ప్రభుత్వ హోదా నుంచి బయటకు వచ్చీరాక ముందే ఎమ్మెల్యే సీటు స్వాగతం పలికింది. ప్రచారం చేసేందుకు తగిన సమయం కూడా లేకపోవటంతో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సగం గ్రామాలు కూడా పర్యటించకుండానే మంచి మెజారిటీతో విజయం సాధించారు. అంతేకాదు ఏకంగా కీలక శాఖలతో కూడిన కేబినెట్ మంత్రి పద వి కూడా రావెలను వరించింది. రాజకీయాల్లో రెండు, మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వారు కనీసం ఎమ్మెల్యే పదవిని కూడా అందుకోలేని వారెందరో ఉన్నారు. అయితే అందివచ్చిన అదృష్టాన్ని అంతే స్పీడుగా ఆయన చేజార్చుకున్నారు. ఊహించని స్థాయిని కల్పించిన అధినేత చంద్రబాబు వద్ద పట్టు సాధించలేకపోవటంతో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో పదవిని చేజార్చుకున్నారు. అన్ని ఊళ్లు తిరగకపోయినా, అందరినీ ఓటేయ్యమని అడగకపోయినా ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల వద్ద కూడా పట్టు సాధించలేకపోయారు. పార్టీ గ్రూపులను కట్టడి చేయటం సాధ్యం కాలేదు. అనేకమార్లు ముఖ్యమంత్రి తనయుడు లోకేష్ వద్ద పంచాయితీలు కూడా జరిగాయి. ఇటువంటి పరిస్థితుల్లో తిరిగి సీటును ఎట్టి పరిస్థితుల్లో దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.



మంత్రి పదవి చేజారాక మారిన తీరు...

మంత్రి పదవిని చేజార్చుకున్న తరువాత ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు తీరుమారిపోయింది మంత్రిగా ఉన్నప్పుడు వైసీపీ అధినేత జగన్‌పై నిత్యం తీవ్రస్థాయిలో విమర్శలు కుప్పిం చేవారు. అంతేకాదు మంత్రులలోకెల్లా తానే పవర్ ఫుల్ మంత్రిని అనే భావనలో ఉండేవారు. ఒకదశలో పార్టీ విధానాలకు సంబం. దించిన అంశాల్లో కూడా జోక్యంచేసుకునే స్థాయికి వెళ్లారు. బీజేపీలోకి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ చేరిన సందర్భంలో రావెల ఒక మీడియం సమావేశంలో మాట్లాడుతూ ఆయనపై విమర్శలు గుప్పించారు. అంతటితో ఆగకుండా ఇటువంటి చర్యలు పునరావృతం అయితే బిజేపీతో పొత్తు విషయంలో పునరాలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించి అప్పట్లో ముఖ్యమంత్రి చేత అంక్షింతలు వేయించుకోవాల్సి వచ్చింది. ఇదంతా ఫ్లాష్‌బ్యాక్.

ఇప్పుడు విశేషమేమిటంటే ఆ రోజున మాజీ మంత్రి, బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణను విమర్శించిన రావెల కిషోర్‌బాబు ఆయన పుట్టినరోజు వేడుకలకు అనుకోని అతిథిగా హాజరవటం గమనార్హం! సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో వరుసగా ఐదుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా వివిధ శాఖలను నిర్వర్తించిన కన్నాను రాజకీయంగా విభేదించేవారు తెలుగుదేశం పార్టీలో ఎందరో నాయకులు ఉన్నా.. ఆయన బీజేపీలో చేరినప్పటి నుంచి ఎవరూ విమర్శలు చేయ లేదు. అటువంటిది కొత్తగా రాజకీయాల్లో వచ్చిన రావెల ఆ రోజు ఆ విధంగా ... ఇప్పుడిలా వ్యవహ రించిన తీరును తెలుగుదేశం పార్టీ నేతలు జీర్ణించు కోలేక పోతున్నారు. అంతకుమునుపు మంద కృష్ణమా దిగ విషయంలోనూ రావెల తీరు వివాదాస్పదమైంది.

ఆ మధ్య కురుక్షేత్రం పేరుతో మంగళగిరి సమీపం లో మంద కృష్ణమాదిగ తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతి రేకంగా నిర్వహించే సభను విజయవంతం చేయాల్సిందిగా వెలిసిన పోస్టర్లలో రావెల ఫొటోలు ఉండటంతో కలకలం రేగింది. రావెల అనుమతితోనే పోస్టర్లు వెలిశాయనే ప్రచారం జరిగినప్పటికీ రావెల మాత్రం ఖండించకపోవటం గమనార్హం! రాజకీయ వ్యూహంలో భాగంగానే రావెల పావులు కదుపుతున్నారనే వాదన ఆయన అనుయా యుల నుంచి వినిపిస్తున్నది. కృష్ణ మాదిగ విషయంలో తన సామాజిక వర్గానికి దగ్గరయ్యేందుకే అలా వ్యవహరించారని వివరిస్తున్నారు. ఇక తాజాగా మాజీ మంత్రి కన్నాకు ద గ్గరవటం కూడా రాజకీయ వ్యూహం లో భాగమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలో గుంటూరు రూరల్ మండలం ఉంది. ఆ మండలంలో కాపు సామాజికవర్గం ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అందువల్లే కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు కన్నా లక్ష్మీనారాయణకు ఆయన పుట్టిన రోజు వంకన దగ్గరయ్యారు. పైగా గతంలో తమ మధ్య నెలకొన్న గ్యాప్‌ను పూడ్చుకునే ప్రయత్నం చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీతో పొత్తు కొనసాగే పక్షంలో కన్నా అవసరం రావెలకు ఉంటుంది. మామూలుగా అయితే కన్నా, రావెల కలయికను తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఉంది కాబట్టి. గతంలో విమర్శలు చేసిన రావెల ప్రస్తుతం కన్నాను కలవటంతో ఒక్కసారిగా ఈ విషయం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.









ముష్కరులు దాడి చేస్తే.. తిప్పికొట్టారిలా..!

ముష్కరులు రైతుల వేషంలో పనిచేస్తున్నట్లుగా వ్యవహరిస్తూ అ ప్రాంతంలో మందుపాతర్లు అమర్చారు. అయితే, దేశరక్షణే ధ్యేయంగా పనిచేసే భద్రతా దళాలకు ఈ సమాచారం అందింది. వెను వెంటనే మైన్ ప్రూఫ్ వెహికల్‌లో అక్కడకు చేరుకుని పరిసరాలను అదుపులోకి తెచ్చుకున్నారు. సాహసోపేతంగా పోరాడి ముష్కరులను మట్టుబెట్టారు. అచ్చు అలాంటి దృశ్యాలే మంగళవారం పోలీసు పరెడ్ గ్రౌండ్స్‌లో చోటుచేసుకున్నాయి. దేశ రక్షణ కోసం భద్రతా దళాలు ఏవిధంగా పనిచేస్తాయో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళ్లకు కట్టినట్లుగా స్వాతంత్ర్య దిన వేడుకల్లో ప్రదర్శించారు.

- ఆంధ్రజ్యోతి, గుంటూరు

దళితుల గూడుపై.. వైసీపీ నేత కన్ను

ఇళ్లు కట్టిస్తామని పట్టాలు తీసుకున్న నేత సోదరుడు ● తుళ్లూరు పీఎస్‌లో 32 మంది బాధిత కుటుంబాల ఫిర్యాదు

తుళ్లూరు: విదేశాల నుంచి దొరలు వస్తున్నారు. గుడిసె స్థానంలో పక్కా ఇల్లు కట్టిస్తారు. మీ ఇళ్ల పట్టాలు మాకిస్తే.. సకల సౌకర్యాలతో ఇల్లు వస్తుంది. అంటూ రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం ఐనవోలుకు చెందిన దళితుల ఇళ్ల స్థలాలపై వైసీపీ నేత సోదరుడు కన్నేశాడు. 32 మంది నుంచి ఇళ్ల పట్టాలు తీసుకున్నాడు. రోజులు పోయి.. నెలలు గడిచాయి. క్రిస్టియన్ దొరలు రాలేదు.. ఇళ్లూ రాలేదు.. అయితే పట్టాలు మాత్రం పోయాయి. ఎనిమిదేళ్ల క్రితం తీసుకున్న నివేశన స్థలాల పట్టాలు ఇంతవరకు తిరిగి ఇవ్వలేదు. దీంతో 32 మంది బాధిత కుటుంబాలు మంగళవారం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఆ నేత సోదరుడిపై ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు.. ఐనవోలుకు చెందని రైతులు సవరం సాంబశివరావు, మొఖమాటం వీరయ్య, గడ్డ వెంకటేశ్వరావుకు చెందిన నాలుగు ఎకరాల పొలాన్ని పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం స్వీకరించింది. అందులో 3 సెంట్లు చొప్పున దాదాపు 70 దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలం కేటాయించారు. ఈ క్రమంలో ఎనిమిదేళ్ల క్రితం తాడికొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ సోదరుడిగా చెప్పబడుతున్న గడ్డ సుధీర్ అనే వ్యక్తి రంగప్రవేశం చేశాడు. విదేశాల నుంచి క్రిస్టియన్ దొరలు వస్తున్నారని, వారు ఇళ్లు కట్టిస్తారని ఇంటి పట్టాలను తీసుకున్నాడు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమందికి ప్రభుత్వ పథకం కింద ఇళ్ళు కట్టించి అవి ఫారెన్ మతస్థులు కట్టించారని ప్రచారం చేసాడు. మెరక కోసం రూ.5 వేలు తీసుకుని రెండు ట్రక్కుల నల్లమట్టి మాత్రం తోలాడు. అదే గ్రామానికి చెందిన బచ్చల విజయ్ కుమార్, కట్టెపోగు వెంకటేశ్వర్లు, ద్వారా ఇళ్ల పట్టాలను సుధీర్‌బాబు తీసుకున్నాడు. అప్పుడప్పుడు ఇతర దేశాల వారిని గ్రామానికి తీసుకొచ్చి ఊరేగింపులు చేసి మతంలో చేరితే ఇళ్లు కట్టిస్తామని చెప్పేవాడు. అయితే ఇప్పటి వరకు ఇళ్లు కట్టి ఇవ్వలేదు.. పట్టాలు తిరిగి ఇవ్వలేదు. పట్టాలు అడుగుతుంటే మాకు సంబంధంలేదు.. మాకు మీరు ఇవ్వలేదని సుధీర్ అనుచరులు అంటున్నారని బాధితులు వాపోతున్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయలేదని ఈ విధంగా చేస్తున్నాడని ఐదో వార్డు సభ్యురాలు పరుచూరు మరియమ్మ ఆరోపించింది. పట్టాలు ఇప్పిస్తే ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు కట్టుకుంటామని బాధితులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో ఐనవోలుకు చెందిన కట్టెపోగు నాగరతమ్మ, శిరోమణి, పరుచూరి లక్ష్మయ్య, పరుచూరి మల్లెమ్మ, కట్టెపోగు సమాధానం, కొమ్ము మరియమ్మ, కట్టెపోగు మరయమ్మ, కట్టెపోగు పెదశీను తదితరులు ఉన్నారు.



తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఐనవోలు బాధితులు

నేటినుంచి మండలంలో రైతు సేవలో రెవెన్యూశాఖ

చిలకలూరిపేట అర్బన్ : రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నుంచి రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చినవెంకయ్య తెలిపారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16న వేలూరు, కుక్కపల్లివారిపాలెం, 17న మానుకొండవారిపాలెం, 18న గొట్టిపాడు, కంతేటివారి కండ్రిక, 19న పసుమర్రు, 22న బొప్పూడి, 23న మురికిపూడి, తాతపూడి, 24న రాజాపేట, పోతవరం, 26న కావూరు, 29న గోవిందపురం, 30న యడవల్లి, 31న పురుషోత్తమపట్నంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఈ సభలను నిర్వహిస్తామన్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే టీడీపీ లక్ష్యం

- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- 250 మంది పేదలకు నివేశన స్థల పట్టాల పంపిణీ



పేదలకు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట : పేదరికం లేని సమాజ నిర్మాణమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం రాత్రి మంత్రి ప్రత్తిపాటి చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండలాల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 250 మంది పేదలకు నివేశన స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లులేని పేదవారు ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో నివేశన స్థలాల పంపిణీ చేపట్టినట్టు వివరించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మరో రెండు నెలల్లో మరో విడత పట్టాల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. అందించిన నివేశన స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు గృహనిర్మాణ పథకం ద్వారా రూ.1.5లక్షలు మంజూరు చేస్తామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, మూడు మండలాల టీడీపీ అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, జవ్వాజి మదన్, బండారుపల్లి సత్యనారాయణ, తహశీల్దార్‌లు పీసీహెచ్ వెంకయ్య, మేడూరి శిరీష, రాగి రామాంజనేయులు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఆర్ క్లబ్ సేవలు ప్రశంసనీయం



విద్యార్థినికి సీఆర్ క్లబ్ తరపున ఆర్థికసాయం అందిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట టౌన్ : ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు సీఆర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం రాత్రి సీఆర్ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 7గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.7వేల చొప్పున ఆర్థికసాయం పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులు, వికలాంగులు, క్రీడాకారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఆర్ క్లబ్ కమిటీ పెద్ద మనసుతో సాయం చేస్తున్నదన్నారు. క్లబ్ సభ్యులు అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి

యూబీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న యూబీఐ మేనేజర్ శ్రీనివాసరావు

బోయపాలెం(యడ్లపాడు) : సంస్థలో పనిచేసే వారందరూ సమష్టిగా కృషి చేసినప్పుడే ఆ సంస్థ అభివృద్ధి చెందుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బోయపాలెం అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్లులో జరిగిన 71వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూలు పరిశ్రమ ఒడిదుడుకుల్లో ఉందని, దీనిని అధిగమించేందుకు ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. తమ బ్యాంకు పరిశ్రమ అభివృద్ధికి పూర్తి సహాయసహకారాలను అందిస్తోందని, భవిష్యత్‌లో కూడా బ్యాంకు సహకారం పరిశ్రమకు తప్పక ఉంటుందన్నారు. మిల్లు ఎండీ సామినేని కోటేశ్వరరావు, ఈడీ ఫణికుమార్‌లు కార్మికులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మిల్లు జీఎం లింగయ్య, యూబీఐ గుంటూరుశాఖ మేనేజర్ వెంకయ్య, మిల్లు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు..

ఉదయం 8 గంటలకు పట్టణంలోని 17వ వార్డులో మున్సిపల్ డిస్పెన్సరీ భవనాన్ని మంత్రి పుల్లారావు ప్రారంభిస్తారు.

ఘనంగా మహంతి జన్మదిన వేడుకలు

చిలకలూరిపేట : ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పాఠశాల ఆవరణలో కృతజ్ఞతా దినోత్సవ కూడికను నిర్వహించారు. ఫార్ కార్నర్స్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జస్సి ఎస్ బర్నబస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహంతి ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిరంతరం పేదల కోసం కృషి చేస్తూ ఎంతో మంది అనాథల కోసం అహర్నిశలు పాటుపడుతున్న వ్యక్తి అరుణ్‌కుమార్ మహంతి అని కొనియాడారు. బ్రదర్ జాన్ రాజ్, సంస్థ సీపీవో కృపారావు, రాజశేఖర్‌లు దైవసందేశాన్ని అందించారు.

తప్పిపోయిన బాలికను తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

చిలకలూరిపేట టౌన్ : తప్పిపోయిన బాలికను పోలీసులు క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట-కోటప్పకొండ రహదారిలో పురుషోత్తమపట్నం ఈద్గా వద్ద నాలుగు సంవత్సరాల బాలిక మంగళవారం ఉదయం ఏడుస్తూ ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అయితే పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మొగిలి పోలమ్మ, నాగరాజు దంపతులు తమ కుమార్తె ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం సాయంత్రం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అక్కడ తమ కుమార్తె ఉండటంతో పోలీసులు తల్లిదండ్రుల వద్ద పూర్తి సమాచారం సేకరించి బాలిక పోలమ్మ, నాగరాజుల కుమార్తె అని నిర్ధారించుకుని వారికి అప్పగించారు.

ఘనంగా మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు



రాజశేఖర్ జన్మదిన కేకును కట్‌చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు

చిలకలూరిపేట అర్బన్ : వైసీపీ జిల్లా అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో తొలుత కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను మున్సిపల్ మాజీ చైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు కట్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేయడంతోపాటు బాపూ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పార్టీ శ్రేణులు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య, కంజుల వీరారెడ్డి, కెల్లంపల్లి సుందరావు, ఏవీఎం సుభాని, పార్టీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో లాల్‌జాన్‌బాషా వర్ధంతి

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం లాల్‌జాన్‌బాషా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు లాల్‌జాన్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, మల్లెల రాజేష్‌నాయుడు, పఠాన్ సమద్‌ఖాన్, షేక్ అబ్దుల్ రహమాన్, తోట బ్రహ్మస్వాములు, ముద్దన నాగేశ్వరరావు, విష్ణునాయక్, కరిముల్లా, ఎస్ఎం సుభాని, నాగూర్‌వలి, అబ్దుల్‌కుమార్, నజీరున్నిసాబేగం, పాములపాటి శివకుమారి, లక్ష్మీబాయి, అబ్దుల్ రజాక్, ఇనగంటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు, జ్ఞాపికల బహూకరణ



బొప్పూడి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు నగదు, జ్ఞాపికలు పంపిణీ చేస్తున్న చిత్రం

చిలకలూరిపేట : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యలగాల సాంబయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద సర్పంచులు, ఎంపీటీసీలు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయలో ధనలక్ష్మి గ్రూపు సంస్థల డైరెక్టర్ సాదినేని హనుమంతరావు, ప్రిన్సిపాల్ విజయకుమారిలు పాల్గొన్నారు. బొప్పూడి పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచి పూసల హరిబాబు, గుంటూరు ఎన్టీఆర్ స్టేడియం కార్యదర్శి డి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు డి.శ్రీనివాసరావు 110 డిక్షనరీలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బొప్పూడి వెంకటేశ్వర్లు తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం పదవ తరగతిలో 9.5జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఆర్థికసాయం పంపిణీ చేశారు.

వైభవంగా శ్రీకృష్ణునికి పల్లకిపై ఊరేగింపు



గణపవరం (నాదెండ్ల) : మండలంలోని గణపవరంలో మంగళవారం శ్రీకృష్ణుని విగ్రహాన్ని పల్లకిపై ఉంచి గ్రామంలో ఘనంగా ఊరేగించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలో భాగంగా గుంటూరు, చిలకలూరిపేట ప్రాంతాలకు చెందిన ప్రబోద సేవాసమితిల ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు నిర్వహించారు. భగవద్గీత జ్ఞానోదయాన్ని ప్రభోదిస్తూ ప్రకాశం జిల్లా మామిళ్లపల్లి గ్రామానికి చెందిన కోలాట బృందం, డప్పు వాయిద్యాల మధ్య ప్రధాన వీధుల్లో వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో గుంటూరు, చిలకలూరిపేట కమిటీల నిర్వాహకులు రౌతు శ్రీనివాసరావు, వీరాంజనేయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరమ్మ పెద్ద సంఖ్యలో ప్రభోద భక్తులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట టౌన్ : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగం మరువలేనిదని మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. 70 సంవత్సరాల కాలంలో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా అభివృద్ధిని సాధించిందన్నారు. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్నారు. దేశాభివృద్ధిలో యువత పాలు పంచుకోవాలన్నారు.


వ్యవసాయ మార్కెట్‌యార్డులో మహనీయులకు నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్, మార్కెట్‌యార్డు చైర్మన్ తదితరులు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి తదితరులు



ఏఎంజీ విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్


మాజీ సైనికోద్యోగుల గౌరవ వందనం


కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించిన నాయకులు


యడ్లపాడులో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న నారాయణ స్కూల్ విద్యార్థులు

చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని పలు ప్రభుత్వ, రాజకీయపార్టీ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు.

పట్టణంలోని చౌత్రా సెంటర్లో జంట్స్ టైలర్ రషీద్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయజెండాను మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అతిపెద్ద జాతీయజెండా రూపకల్పనలో రషీద్ సాధించిన రికార్డులను ఆమె కొనియాడారు. అనంతరం విద్యార్థులు, పలువురు పట్టణ ప్రముఖులు పురవీధుల్లో 365 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. నాయకులు షేక్ కరిముల్లా, మద్ది వెంకటఅప్పారావు, ఎస్టీపీ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దారు చినవెంకయ్య ఎగురవేశారు. పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో జాతీయ జెండాను రిజిస్ట్రారు హరికృష్ణ ఎగురవేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ జెండాను న్యాయమూర్తి రాజారాం ఆవిష్కరించారు.

స్థానిక ఏఎంజీ ఆవరణలో జరిగిన వేడుకల్లో సంస్థ సీపీవో కృపారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఏఎంజీ బైబిల్ కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడరన్ స్టెల్లార్ స్కూల్లో, చైతన్య లిటిల్స్ టాలెంట్ స్కూల్లో, ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్లో, విజేత కాన్సెప్ట్ స్కూల్లో, జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏపీ గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక నరసరావుపేట సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో జాతీయజెండాను పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీఎం సుభానీ ఆవిష్కరించారు. పార్టీ నాయ కులు మాబు మేస్త్రి, జరినా సుల్తానా, దివాకరబాబు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని జాతీయజెండాను పట్టణ అధ్యక్షుడు ఎంబీటీ సుభాని ఆవిష్కరించారు. ఎం. రాధాకృష్ణ, బేతంచర్ల రామకోటేశ్వరరావు, మిరియాల రత్నకుమారి డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు, గోవిందు శంకర్, ప్రసన్న, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

కాగా లైట్ మోటారు వెహిల్స్ ఆధ్వర్యంలో నాయకులు జెండాను ఆవిష్కరించారు.

లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఓగేరువాగు సమీపంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు ఎం.భానుప్రసాద్ ఆవిష్కరించారు. ఓగేరువాగుపై ప్రభుత్వం త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం చేయాలని పార్టీ నాయకులు, స్థానికులు కోరారు. అనంతరం పట్టణంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్, పొట్టిశ్రీరాములు, స్వామివివేకానంద, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్రీవెంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలో జాతీయ జెండాను మందిర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాజేటి వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీరాములు ఆవిష్కరించారు.

ఇన్నర్‌వీల్ ఆధ్వర్వంలో స్తానిక కుమ్మరి కాలనీలోని మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాలలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌బీఎల్ మున్సిపల్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో వార్డు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక కళామందిర్ సెంటర్‌లోని మక్కా మసీదు వద్ద జాతీయ జెండాను తహసీల్దార్ చినవెంకయ్య ఆవిష్కరించారు. ముస్లిం నాయకులు వేటపాలెం సుభాని, ఏవీఎం సుభాని, యాసిన్, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు. గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో మోడరన్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

కాసు వెంగళరెడ్డి కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగమాల జాతీయ జెండాను ఆవిష్కరించారు. గుండయ్యతోటలోని మదరసహ్-ఎ-రౌజ్‌తుల్ అబురార్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మదర్‌సా ప్రిన్సిపాల్ ముఫ్తి ఖలీలుల్లా జాతీయజెండాను ఆవిష్కరించారు.

పురుషోత్తమపట్నంలో మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు.

చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్వాంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐలు ఉమామహేశ్వరరావు, కోటయ్య, రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

యడ్లపాడు మండలంలో..

యడ్లపాడు : మండలంలో ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలతోపాటు పలు పాఠశాలలు, పరిశ్రమల్లో స్వాతంత్ర్యదినోత్సవాన్ని నిర్వహించి తమ దేశభక్తిని చాటుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాగి రామాంజనేయులు జెండా ఎగురవేయగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కరుణాకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.కోటేశ్వరరావు, పీహెచ్‌సీలో డాక్టర్ లక్ష్మానాయక్, డైట్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌లు జెండా ఎగురవేశారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన వేడుకలలో మాజీ ఎండోమెంట్ కమిషనర్ గంగయ్యచౌదరి జెండా ఎగురవేయగా, ఉన్నవ, జగ్గాపురం, సొలస, సందెపూడి, తిమ్మాపురం, లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని జెండా ఎగురవేశారు.

నాదెండ్ల మండలంలో..

నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలు రెపరెపలాడాయి. గాంధీ చిత్ర పటాలకు నివాళులర్పించారు. నాదెండ్ల తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దారు శిరీష, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సాయి లక్ష్మి, ఎంఈవో ఆంజనేయులు,ఎంపీడీవో కాశియ్య, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ చంద్రశేఖర్, పంచాయతీ వద్ద సర్పంచ్ గోరంట్ల సుబ్బారావులు జెండాలను ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు



కోగంటివారిపాలెంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ రుద్రపోగు పిచ్చమ్మ



అచ్చంపేటలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో భరతమాత వేషధారణలో బాలికలు

అచ్చంపేట : జాతీయ నాయకుల అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి సాధించుకోవాలని మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు అన్నారు. మంగళవారం మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, స్వాతంత్ర్య ఫలితాలు మనం అనుభవిస్తున్నామని అన్నారు. ఎంతోమంది ప్రాణత్యాగాలకు వెనుకాడకుం డా దేశ ఐక్యత, పురోభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోను, తహసీల్దార్ కార్యాలయంలోను స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కస్తూర్బా జిల్లా పరిషత్ పాఠశాలలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, పోలీసుస్టేషన్‌లోను ఈ కార్యక్రమాలు జరిగాయి. కెవి.పాలెంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుద్రపోగు పిచ్చమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేల్పూ రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పాఠశాలలో అత్యధిక మార్కులు సాధిస్తున్న బాలబాలికలకు నగదు బహుమతులను అందజేశారు. డాక్టర్ మామిళ్ళపల్లి మధుసూధనరావు బాలబాలికలకు నగదును అందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు, జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, రాయిడి విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు, సందెపోగు శ్రీనివాసరావు, బత్తుల కోటేశ్వరరావు, సందెపోగు శ్యామ్యేల్, ఎంపీడీవో డీజీ నాయక్, తహసీల్దార్ కె సాంబశివరావు, ఎంఈవో వేల్పుల రాజశేఖర్, టీవీఎస్ మల్లికార్జునరావు, జంపాని నాని, తాళ్ళూరి లక్ష్మీనారాయణ, చల్లా అనూపకళ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో..

ఆంజనేయుని విగ్రహం సెంటర్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చిలుకా చంద్రయ్య జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిరువాయిపాటి ఆంజనేయులు, ఎస్‌కే మల్లి, మస్తాన్‌వలి, కిలా రు ఆంజనేయులు, పి.శ్యామ్యేల్, ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు.

మండలంలోని కోనూరు గ్రామంలో యూపీ పాఠశాలలో గ్రామ సర్పంచ్ తాళ్ళూరి లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి రవి పాల్గొన్నారు. రుద్రవరంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో గ్రామసర్పంచ్ బిక్కి సీతయ్య జెండాను ఆవిష్కరించి చిన్నారులకు బహుమతులు అందజేశారు. చెరుకుంపాలెంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో గ్రామసర్పంచ్ చిలుకా ఆరోగ్యమ్మ జెండాను ఆవిష్కరించారు. అచ్చంపేటలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అచ్చంపేటలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులైన బాలబాలికలకు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో పాటు భరతమాత వేషధారణలను ఏర్పాటు చేశారు. గ్రంధసిరిలో యూపీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పంచాయితీ సర్పంచ్ కిలారి జయకృపారావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిలు కా కోటేశ్వరమ్మ, బోడెయ్య, ఉపాధ్యాయులు జి గంగ య్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నమక్కెన రోడ్డు నిర్మాణం నా బాధ్యత : ఎమ్మెల్యే కొమ్మాలపాటి



చిన్నమక్కెన వెళ్లే రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

పెదకూరపాడు : చిన్నమక్కెన వెళ్లే రోడ్డు నిర్మాణం చేయటం తన బాధ్యత అని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని చిన్నమక్కెన వెళ్లే రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే కొమ్మాలపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించామని, అనుమతులు వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపడతామన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



క్రోసూరు : మండలంలో మంగళవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. క్రోసూరులోని వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఎంపీపీ వల్లాల సుభాషిణి ఉట్ల కొట్టి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి వారి ఊరేగింపు మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మండలంలోని అనంతవరం, దొడ్లేరు, నాగవరం, ఊటుకూరు, బయ్యావరం, గ్రామాల్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి.

పేద మహిళలకు చీరల పంపిణీ

క్రోసూరు : స్థానిక షిరిడిసాయిబాబా మందిరంలో మంగళవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మన్నెం వెంకటరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను జరిపారు. సుమారు 100 మంది మహిళలకు చీరల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో వ్యాపారవేత్త కూనాల శ్రీనివాసరావుతో పాటు రొంపిచర్ల రామచంద్రప్రసాద్, అనుముల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా గురువులకు సత్కారం



యోగా గురువును సత్కరిస్తున్న క్రోసూరు గ్రామస్థులు

క్రోసూరు : క్రోసూరులోని యోగా మందిరంలో 20 రోజులుగా యోగా శిక్షణనిస్తున్న గురువులు వీరబోతుల రాజ్యలక్ష్మీ, పేర్రెడ్డి దంపతులను క్రోసూరు గ్రామస్థులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో పలు యోసనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక రుగ్మతలతో పాటు శారీరక రుగ్మతలు తొలగిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో యోగా గురువు కొత్తమాసు గురునాధానికి కూడా సత్కారం జరిగింది. రిటైర్డ్ ఉపాధ్యాయులు కర్నాటి కృష్ణారావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బోళ్ళ నరసింహారెడ్డితో పాటు పలువురు ఔత్సాహికులు పాల్గొన్నారు.

లాల్‌జాన్‌బాషాకు నివాళులు

అచ్చంపేట : తెలుగుదేశంపార్టీ ఎంపీ లాల్‌జాన్‌బాషా 4వ వర్ధంతి అచ్చంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నిర్వహించారు. లాల్‌జాన్‌బాషా చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. లాల్‌జాన్‌బాషా తెలుగుదేశంపార్టీలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623

క్రోసూరు మండలం

ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమే కీలకం

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయని పెదకూరపాడు శాసన సభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, ఈ మూ డేళ్లలో జరిగిన అభివృద్ధిని అధికారులు గమనించాలన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, రేషన్‌కార్డులు, పించన్లు, ఎత్తిపోతల పథకాలు, తారురోడ్లు, ఆరోగ్య కేంద్రాల పనితీరులో మెరుగుదల, విద్యాసంస్థలను బలోపేతం చేశారన్నారు. ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధి, ఎన్ఎస్ కార్యాలయాల ఆధునికీకరణ, వ్యవసాయ పరికరాలు ఇవ్వటం, ఎరువులు, పురుగుమందులు రైతులకు సకాలంలో అందించటం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు స్వయం ఉపాధి పథకాలు, డ్వాక్రా సంఘాలను క్రియాశీలకం చేయటం, చంద్రన్నభీమా, ఎన్‌టీఆర్ వైద్య సేవ, గృహ నిర్మాణం, పుష్కరాల నిర్వహణ తదితర పథకాలతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. 100 శాతం పనులు చేసి ఆ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు, ఎంపీడీవో కావూరి గీతారాణి, జిల్లా, మండల టీడీపీ నేతలు భాష్యం ఆంజనేయులు, వట్టికూటి శివరామకృష్ణయ్య, పాటిబండ్ల బాలయ్య, పరుచూరి సతీష్, గల్లా శివనాగరాజు, కూరపాటి వాసు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే కొమ్మాల పాటి తదితరులు

మువ్వన్నెల జెండా రెపరెపలు



విజయ విద్యావిహార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

పెదకూరపాడు : ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పెదకూరపాడులో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ముందుగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ త్యాగధనులను స్మరించుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నా రు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి ఎమ్మెల్యే కొమ్మాలపాటి గౌరవవందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు, ఎంపీడీవో కావూరి గీతారాణి, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్, మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, తెలుగురైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగినేని లీలావతి, ప్రధాన కార్యదర్శి ఆరుమళ్ళ సుజాత, ఎస్ఐ జి.నాగేశ్వరరావు, వీఆర్వోలు నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విజయ విద్యావిహార్‌లో..

పెదకూరపాడులోని విజయ విద్యావిహార్‌లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కొమ్మాలపాటి స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.

మండలంలో..

మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండాలను పలువురు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో మెలగాలనే సందేశాలను అందించారు. మండలంలోని బుచ్చయ్యపాలెంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పరుచూరి పూర్ణచంద్రరావు లింగంగుంట్లలో సర్పంచ్ మేదరమెట్ల బాబూరావు, 75 తాళ్ళూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఏటూరి సత్యనారాయణ 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్లి వెంకటరెడ్డి పెదకూరపాడు పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ జి నాగేశ్వరరావు ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో జొన్నలగడ్డ శ్రీవల్లి మండలంలోని పలు గ్రామాల్లో పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పలుచోట్ల స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నమక్కెనలో తెనాలి గోవిందమ్మ, గారపాడులో, రామాపురంలో సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మక్కెన సాగర్, శీలంనేని సాంబశివరావు, శాఖమూరి అంజనాదేవి, వేములపల్లి మల్లేశ్వరరావు, మద్ధిరాల గంగాధర్, కొల్లి లక్ష్మీనర్సమ్మ, శిరా శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రరావు, మంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



లింగంగుంట్లలో చిన్నారులకు పలకలను పంపిణీ చేస్తున్న దృశ్యం

క్రోసూరు మండలంలో..

క్రోసూరు : కష్టపడి చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని క్రోసూరు జడ్పీటీసీ చిలకా విల్సన్‌గ్లోరి అన్నారు. మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. గత సంవత్సరం హైస్కూల్‌లో 10వ తరగతి చదివి ప్రథమ స్థానంలో నిలిచిన సోమరోతు వెంకటలక్ష్మీకి గ్రామానికి చెందిన మండల టిడిపి ఉపాధ్యక్షుడు పయ్యావుల శివన్నారాయణ, చిలకా విల్సన్‌గ్లోరి పెదబాబులు 5 వేల రూపాయల ప్రోత్సాహక నగదును అందించారు. ద్వితీయస్థానంలో నిలిచిన కొమ్మా రాజేశ్వరి, పూజల లలితలకు 3 వేల రూపాయల ప్రోత్సాహక నగదును అందించారు. 2018 లో జరిగే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 10 కి 10 జిపిఏ సాధించే విద్యార్థులందరికి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందిస్తానని పయ్యావుల శివన్నారాయణ తెలిపారు. పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన మండల టిడిపి కార్యదర్శి మందడి నారాయణ సహకారంతో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని జడ్పీటిసి ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హైస్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుట్టా అప్పారావు, చిలకా పెదబాబు, ఎంపిటిసి బంకా నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కడియం వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ కడియం సంజీవరావు, పయ్యావుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బుచ్చయ్యపాలెంలో జెండాను ఎగురవేస్తున్న మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వల్లాల సుభాషిణి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనూరాధతో పాటు ఎంఈవో బి.పాములు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు ఆవరణలో యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో యార్డు సెక్రటరీ సత్యనారాయణరెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. మోడల్‌స్కూల్ ఆవరణలో జడ్పీటీసీ చిలకా విల్సన్‌గ్లోరి జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీవాణితో పాటు పాఠశాల చైర్మన్ చిలకా విజయపాల్, పలువురు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు. పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ రమేష్, వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ అమలకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆవరణలో ఆయా పాఠశాలల యాజమాన్యాల వారు జెండాలు ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి.



క్రోసూరు మార్కెట్‌యార్డులో జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పలు పాఠశాలల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత ర్యాలీలు నిర్వహించారు. పద్మావతి ఐఐటీ స్కూల్, జయ్‌భారత్ టెక్నోస్కూల్, సెయింటాన్స్ పాఠశాలల ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. పద్మావతి స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.పలు పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



మోడల్‌స్కూల్లో జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్పీటీసీ చిలకా విల్సన్‌గ్లోరి



పద్మావతి స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

డాక్టర్ సాయిబాబుకు ఉత్తమ సేవా పురస్కారం

బాపట్ల : మండల వినియోగదారుల పరిరక్షణ సంఘం కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. వినియోగదారుల ఉద్యమంలో 27ఏళ్ళగా చేస్తున్న కృషికి గుర్తింపుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సిహెచ్. అయ్యన్నపాత్రుడు జిల్లా కేంద్రంలో సాయిబాబును సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు. వినియోగదారుల సంక్షేమ సంఘానికి వ్యవస్థాపక ఉపాధ్యక్షుడిగా ఉంటూ వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆయన నెలకొల్పారు. జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి, రాష్ట్ర ఆహార సలహా సంఘ సభ్యుడిగా, జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షుడిగా కూడా పని చేస్తున్నారు. సాయిబాబుకు సేవా పురస్కారం లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

స్వతంత్రభావాలతో జీవించాలి

- ఘనంగా 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు
- ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్


తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్సీ సతీష్ తదితరులు

బాపట్ల : స్వతంత్రభావాలతో ప్రజలంతా సమానంగా సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆకాంక్షించారు. బాపట్ల పట్టణంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో పలుచోట్ల ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ప్రజలందరికి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని అన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీశ్రేణులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధి పటానికి పుష్పాంజలి ఘటించి, జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, వైస్‌ఛైర్మన్ లేళ్ళ రాంబాబు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జాతీయ పతకాన్ని ఎగరవేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాలను గుర్తుచేశారు. డిప్యూటీ తహసీల్దార్ జి.శ్రీచరణ్, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో..

బాపట్ల వైసీపీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సంబరాలను ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేసి, ప్రసంగించారు. కార్యక్రమంలో పట్టణ, పార్టీ మండల అధ్యక్షుడు నరాలశెట్టిప్రకాష్‌రావు, కోకి రాఘవరెడ్డి, పిల్లి శేఖర్, గొర్రెమచ్చు పుష్పరాజ్యం, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెంలో..

కర్లపాలెం : దేశవ్యాప్తంగా కుల,మతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర్యదినోత్సవమని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. కర్లపాలెంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు అధికారులకు శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, ఎంపీపీ వెంకటరత్నం, సర్పంచ్ విజయ, అంబేద్కర్ యూత్ మండల అధ్యక్షుడు ధనుంజయ, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు ఎండీ అజిజుల్లాబేగ్, తహసీల్దార్ వెంకటప్రసాద్, ఎంపీడీవో శరత్ బాబు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఆంజనేయ రాజు, ఆర్ఐ సాంబశివరావు, పార్టీ కార్యదర్శులు నాగరాజు, రాంబాబురెడ్డి, ఎంపీటీసీలు షేక్ బాజి, సుజాత, మల్లారపు వీరయ్య, స్టాలిన్, బుల్లియ్య, కోసన నాగాంజనేయులు, మండల తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

రూ. 80లక్షలతో
మూలపాలెంలో అభివృద్ధి పనులు

- ఎస్సీ కాలనీల సర్వతో ముఖాభివృద్ధికి కృషి
- ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్

బాపట్ల : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఎస్సీ కాలనీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మంగళవారం మండలంలోని మూలపాలెం పంచాయతీలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు 80లక్షలు వెచ్చించి, చేపట్టే అభివృద్ధి పనులకు పార్టీ శ్రేణులు, గ్రామస్థులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సర్పంచ్ రూబేన్, కార్యదర్శి శ్రీరాములు, గ్రామపెద్దలు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

కర్లపాలెం : సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ సతీష్ అన్నారు. కర్లపాలెంలోని మదర్ థెరిసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పేద వృద్ధులకు బియ్యం, దుప్పట్లు, చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ప్రతి మనిషి సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా దాతలు కోసన నాగాంజనేయులు, ఆట్ల సుధాకర్‌రెడ్డి, గౌస్‌బాషా, పిట్టు శ్రీనివాసరెడ్డిలను, కార్యక్రమ నిర్వాహకులు పులుగు బూసిరెడ్డి, రాంబాబురెడ్డిలను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరత్నం, సర్పంచ్ విజయ, తహసీల్దార్ వెంకటప్రసాద్, ఎంపీడీవో శరత్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఆంజనేయరాజు, వైస్‌ఛైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

అభినందనలు



చెన్నైలో ఈ నెల 12,13 తేదీల్లో జరిగిన ఆలిండియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో బాపట్ల విద్యార్థులు బీఎన్‌బీ సాయిలక్ష్మీ కాంస్య పతకం, రాజ్‌కుమార్ బంగారు పతకం, డి.వెంకటతరణ్‌కుమార్ కాంస్య పతకం, బి.రామకోటిరెడ్డి వెండి పతకం సాధించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన యర్రా నాగేశ్వరరావును, మెడల్స్ సాధించిన విద్యార్థులు మంగళవారం జరిగిన ఓ సమావేశంలో పలువురు అభినందించారు. (బాపట్ల)

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 30, బీర: 15, బెండ: 25, టమోట: 60, దొండ: 20, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 24, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 35, చేమ: 30, బంగాళ దుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

ఆంజనేయస్వామికి పూజలు

మండలంలోని చింతాయపాలెంలో ఉన్న ఆంజనేయస్వామికి మండలంలోని పలుగ్రామాల ప్రజలు శ్రావణ మంగళవారం పూజలను ఘనంగా జరిపారు. శ్రీ ఆంజనేయస్వామికి తమలపాకుల పూజ, పంచామృతాభిషేకం, పలురకాల అర్చనలను జరిపారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలను నిర్వాహకులు గుడి రామకృష్ణ, అంకిరెడ్డి రవికుమార్‌లు పర్యవేక్షించారు.

(కర్లపాలెం)



సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ ఫిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

విద్యలో రాణించాలి : జడ్పీటీసీ

అల్లూరు (పిట్టలవానిపాలెం) : విద్యార్థులు విద్యలో రాణించాలని జడ్పీటీసీ చిరసాని నారపరెడ్డి తెలిపారు. మండలంలోని అల్లూరు మంతెన సత్యనారాయణరాజు జిల్లాపరిషత్ పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవవేడుకలు ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండలస్థాయిలో ప్రథమస్థానం పొందిన షేక్.ఆశాకు 10వేల రూపాయలు తనతండ్రి చిరసాని సాంబపున్నారెడ్డి జ్ఞాపకార్థం నగదును అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల కలలను నిజంచేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బడుగు ప్రకాష్, ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


షేక్. ఆశాకి 10వేల రూపాయలు అందిస్తున్న జడ్పీటీసీ చిరసాని నారపరెడ్డి

అంబరాన్నంటిన స్వాతంత్ర్య దిన సంబరాలు



మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండాను ఎగరేస్తున్న చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి తదితరులు



బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు శేషగిరిరావు

బాపట్ల : బాపట్ల పట్టణ, మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రైవేటు పాఠశాలల్లో జెండా ఎగరవేశారు. జాతీయ జెండాలతో చిన్నారులు ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి విశేషంగా ఆకట్టుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి కౌన్సిల్ సభ్యులు, అధికారులతో కలిసి పతాకాన్ని ఎగరవేశారు. అలాగే మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ లేళ్ళ రాంబాబు, డీఈ సీతారామారావు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాపట్ల ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ సైన్స్, ఫార్మసీ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలలు, పబ్లిక్ స్కూల్‌లో ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శేషగిరిరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ డివి.లక్ష్మి, డాక్టర్ ఎన్.సుధాకర్, గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎయిమ్‌ఫర్ సేవాసంస్థలో ఆధ్యాత్మికవేత్త నందనవనం శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురం వెంకటసాంబశివరావు, పులివర్తి నాంచారయ్య, ఎన్.కోటేశ్వరరావు, పార్వతి, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు. విజయలక్ష్మీపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్ పద్మావతి, ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, పి.భావన్నారాయణ, జి.ప్రగతి, జె.ఎస్.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. చెరువుజమ్ములపాలెంలో సర్పంచ్ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ దుంపల నాగమల్లేశ్వరి, నాయకులు కటికల మోజేస్, గిద్యోను పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆటో యూనియన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో చేగూడి బాబురావు, జెట్టి జోసఫ్, కె.రత్నబాబు, డి.హరీష్, ఎం.రాఘవ, సిహెచ్ ఎలియాజర్, ఎస్‌కె.ఖాశీంలు పాల్గొన్నారు. ఎక్స్‌సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తోట దుర్గారావు, జి.చార్లెస్, సాంబశివరావు, తిరుపతిరావు, నాగేశ్వరరావు, మాజీ సైనికులు పాల్గొన్నారు. సాల్వేషన్‌ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్‌లివింగ్‌స్టన్, జీవరత్నం, ప్రసాద్, విజయ్‌కుమార్, జె.వి క్లిప్, శర్మ, పూర్ణచంద్రయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల కోర్టుప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు. బాపట్ల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో చైర్మన్ సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డైరెక్టర్లు పాల్గొన్నారు. ఉప్పరపాలెంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కూరపాటి మరియదాసు పార్టీశ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొండుభొట్లపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జడ్పీటీసీ రత్నమణి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాళ్ల విజయనిర్మల, జికె.నాయుడు, ఉపాధ్యాయులు కెవి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకలకు ఎంఈవో ఎస్.నిరంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యు.పద్మజ, జి.ప్రభావతి, జి.వాణిశ్రీ, పి.సునీత, వి.సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల టౌన్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జాతీయ పతకాన్ని ఎంపీపీ మానం విజేత ఎగరవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీరామమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో జెమ్స్ స్కూల్ విద్యార్థులు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ విజయ్, హెచ్‌ఎం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో..

వేగేశన యుజవన సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ, బిల్లా ప్రదీప్, గంటా ప్రదీప్, మణికంఠ, గోపి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లేళ్ళ వెంకటప్పయ్య అన్నారు. పట్టణ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఆసీఫ్‌ఖాన్, ఎం.తాతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యాతం మోజేస్‌రాజు, కార్యదర్శి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ రోశయ్య, కాంగ్రెస్ యూత్ పఠాన్ అరీఫ్‌ఖాన్, మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎస్. యెహోషువా, షేక్ సలీం, ఎండీ గౌస్‌బేగ్, కాగిత కోటేశ్వరరావు, మీసాల రాఘవయ్య, ఇమ్మడిశెట్టి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..

బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శేషగిరిరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, కరస్పాండెంట్ కారుమంచి లక్ష్మీనారాయణ, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శారానివేదిత, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో..

బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శేషగిరిరావు, మానం నాగేశ్వరరావు, కరస్పాండెంట్ కారుమంచి లక్ష్మీనారాయణ, ముప్పలనేని శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వివి.రత్న, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

8వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో..

8వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మరియదాసు, వి. తిరుపతిరావు, దోనేపూడి దేవరాజు, దేనేపూడి రవి, సలగల సురేష్, కనుమూరి మునీరాజు, చేగూడి రత్నబాబు, ఒంగోలు రాబర్ట్, టి.ఆదాం తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని అనేక ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలు, నాయకులు, విద్యార్థులు తమ దేశ భక్తిని చాటుకున్నారు.

సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల్లో..

సెయింట్ ఆన్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కళాశాల వెలువరించిన న్యూస్‌లెటర్‌ను,సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ విభాగాలు వెలువరించిన న్యూస్‌లెటర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, డైరెక్టర్ వి.సుబ్బారావు, ఫార్మశీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావులతో పాటు వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోళ్ళపూడి వారివీధిలో పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ అడవి పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ ప్రాథమిక పాఠశాలలో జెండా ఎగరవేశారు. అనంతరం కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టికొట్టిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో జాతీయ కౌన్సిల్ సభ్యుడు బాబునాగేంద్ర, జిల్లా సభ్యుడు తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, కృష్ణప్రియ, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కె.శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి బాలకోటేశ్వరరావు, వార్డు మెంబర్ డి.నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





త్రివర్ణపతకాన్ని ఎగరవేస్తున్న ఎంపీపీ విజేత, తదితరులు; న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరిస్తున్న సెయింట్‌ఆన్స్ కళాశాల యాజమాన్యం

మహాత్ముల త్యాగఫలమే స్వాతంత్ర్యం : తహసీల్దార్

పిట్టలవానిపాలెం : మహాత్ముల త్యాగఫలితంగానే స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించుకుంటున్నామని బాపట్ల ఇన్‌చార్జ్ తహసీల్దార్ టి.వల్లయ్య తెలిపారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చందోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ, పిట్టలవానిపాలెం, చందోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యాధికారులు, పిట్టలవానిపాలెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రామీణశాఖ గ్రంథాలయాలు, సాక్షరభారత్ కేంద్రాలలో అధికారులు, గోకరాజు నల్లిబోయినవారిపాలెం, ఖాజీపాలెం, అల్లూరు, భవనవారిపాలెం, మంతెనవారిపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఖాజీపాలెం అల్లూరు సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. జడ్పీటీసీ చిరసాని నారపరెడ్డి, మండల కన్వీనర్ శ్రీధర్, సర్పంచ్‌లు జ్యోతి, వెంకటేశ్వరరెడ్డి, ప్రకాష్‌రావు, ఇందిరా, ధనుంజయ, జి.ఆనందరావు, శ్రీనివాసరావు, జాలాది అశోక్, ఎంఈవో వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ వల్లయ్య

‘క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి’

కర్లపాలెం : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే మెరుగైన సమాజానికి దోహదపడుతుందని ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మెండు మహేంద్ర భాస్కర్‌రావు అన్నారు. కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్యదిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఎగరవేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవిస్తూ, ఉపాధ్యాయులకు విధేయులుగా ఉండి సమాజం సేవపై ఆసక్తి చూపాలన్నారు. హైవెండ్ హైస్కూల్‌లో డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, తెలుగుతల్లి, మహాత్మాగాంధీ, చాచా నెహ్రూ వేషధారణలో ఉన్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్, యోగా విన్యాసాలను ఆసక్తిగా తిలకించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎం.ఎం.భాస్కర్‌రావును హైవెండ్ హైస్కూల్ యాజమాన్యం దుశ్శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించింది. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పిసి.సాయిబాబు విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమాలను శ్రీమన్నారాయణ, హెచ్‌ఎం. సౌజన్య, బుర్ల రమేష్, యోగా మాస్టర్ అల్లాడి రవి, కరాటే మాస్టర్ రఘు తదితరులు పర్యవేక్షించారు.



వివిధ వేషధారణల్లో హైవెండ్ హైస్కూల్ చిన్నారులు

గౌతమ బుద్ధ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రి నక్కా ఆనందబాబు



వేమూరులో చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న మంత్రి ఆనందబాబు

వేమూరు: వేమూరులో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు స్థాపించిన గౌతమ బుద్ధ చారిటబుల్ ట్రస్ట్‌ను మంగళవారం రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు విజయబాబు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో విజయబాబు ట్రస్ట్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో మూడేళ్లలో సీఎం సహాయ నిధి నుంచి రూ.2 కోట్ల వరకు సాయం అందినట్లు తెలిపారు. ఐదు మండలాల పరిధిలో రూ.400 కోట్లు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు విజయబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల విద్యార్థులు, వివాహాలకు, ఆర్థికంగా ఇబ్బందులు గలవారికి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. మంత్రి నక్కా ఆనందబాబు గౌరవాధ్యక్షుడుగా, అన్ని రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులను సభ్యులుగా నియమిస్తామని వివరించారు. మండలం లోని ఆరు హైస్కూల్స్ పరిధిలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మార్కులు సాధించిన 12మంది విద్యార్థుల కు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఎంఈవో సురేష్‌బాబు, ఉపాధ్యాయిని నివేదిత, డాక్టర్ సింహాచలం, కో-ఆపరేటివ్ ఉద్యోగి శ్రీనివాసరావు, చిత్ర కారుడు ప్రసాద్, నృత్య కళాకారులు ఈశ్వర్, కళ్యాణి, ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్, రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుదాసు, సుబ్బారావు, రాఘవయ్య, రైతు కీర్తిప్రభాకరరావులను సత్కరించారు. సభలో ఎంపీపీలు రాఘవ రావు, మధుసూదన ప్రసాద్, నాగమల్లేశ్వరి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, కోశాధికారి సాయిబాబు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, సర్పంచ్ మన్నె వాణి, బి.బస వేశ్వరరావు, గోగినేని కేశవరావు, కోసూరి అప్పయ్య, ఎంపీడీవో నరసింహారావు, ఈవోపీఆర్డీ సత్యకుమార్, తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి, కార్యదర్శి బోసు, వెన్నం నాగరాజు, సురేంద్ర పాల్గొన్నారు.

గిరిజన పాఠశాల షెడ్డు ప్రారంభం..

వరహాపురం గిరిజన పాఠశాలకు గౌతమ బుద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్డును మంత్రి నక్కా ఆనందబాబు ప్రారంభించారు. విద్యార్థులకు బూట్లు, దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం

ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రచారక్ ప్రభాకర్ భరత్‌కుమార్



సభలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రచారక్ ప్రభాకర్ భరత్‌కుమార్

తెనాలి రూరల్ : దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న చైనా ఉత్పత్తులను బహిష్కరించాలని ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రచారక్ ప్రభాకర్ భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన నమామి భారత్ సంయోజక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎన్ఎస్‌జీలో సభ్యత్వానికి అడ్డుపడుతూ, భారత్ భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్న చైనాకు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాసిరకమైన, విషపూరితమైన వస్తువులను తయారు చేసి భారతదేశంలో అమ్మకాలు చేస్తున్నదని ఆరోపించారు. దీని వల్ల దేశంలో కుటీర పరిశ్రమలు దెబ్బతిని యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే పాశ్చాత్య వస్తువుల వాడకాన్ని వదిలి వేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, స్వయం సేవకులు కొల్లూరు సత్యనారాయణ, కోడూరు రమాదేవి, ఆదిశేషయ్య, మారుతీరామ్, పాటిబండ్ల రామకృష్ణ, సాయికృష్ణ, మోహన్, పవన్‌కుమార్, అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి

●ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్: పట్టణ శివారు గ్రామాల్లోని రైతుల భాగ స్వామ్యంతో ఆటోనగర్ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. ఒకటో వార్డులోని వైష్ణవి నగర్, మున్సిపల్ కమ్యూనిటీ సైట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన లారీస్టాండ్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో లారీల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని అధికారులతో చర్చించి పట్టణం చివర ఉన్న కమ్యూనిటీ సైట్‌లోకి లారీస్టాండ్‌ను తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. దీనివల్ల సుదీర్ఘ కాలంగా ఉన్న ట్రాఫిక్ సమస్య తొలగుతుందన్నారు. పట్టణవాసుల చిరకాల కోర్కె అయిన ఆటోనగర్ ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ విధానం కష్టసాధ్యంగా మారిన నేపథ్యంలో, దేవాదాయ శాఖ భూములు మంజూరులో కోర్టు నిషేధం ఉన్న పరిస్థితుల్లో రైతుల సహకారంతో ఆటోనగర్ ఏర్పాటుచేయాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేని ప్రాంతాల్లో రైతుల సహకారంతో లేఅవుట్‌ను ఏర్పాటుచేసి ఆటోనగర్ నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపినట్లు తెలిపారు. త్వరలోనే ఆటోనగర్‌ను ఏర్పాటుచేయనున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ లారీ యజమానుల విజ్ఞప్తులమేరకు అనువైన స్థలాన్ని లారీస్టాండ్‌కు మంజూరుచేశామని, అందులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామన్నారు. అనంతరం సమావేశంలో దివంగత మైనార్టీ నాయకుడు లాల్‌జాన్‌బాషా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని 24 వార్డులో శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాతపొన్నూరులో నెలకొల్పిన మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి విగ్రహాన్ని ఆవిష్కరించారు.



లారీ స్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు, కమిషనర్ టి.వి.రంగారావు, డీఈఈ సాంబశివరావుచౌదరి, టీడీపీ నాయకులు, ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రీ, లారీ అసోసియేషన్ నాయకులు షేక్ జానీబాషా, మస్తాన్ మేస్త్రీ, షేక్ విలాస్, బుడే, సీతయ్య, ఆలమూరి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి వెంకయ్య, పఠాన్ సుభానీ, మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను అలవరచుకోవాలి

శాస్త్రవేత్త కొంగర రమేష్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రమేష్

కాకుమాను: విద్యార్థులు సృజనాత్మకతను అలవరచుకోవాలని శాస్త్రవేత్త కొంగర రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులతో మాట్లాడారు. తాను 8వ తరగతి వరకే చదువుకున్నానని, పాఠశాలలో కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే చదివానన్నారు. ఎన్నోసార్లు విఫలం అయినా తరువాతే ప్రయోగాలు సఫలమయ్యాయన్నారు. మామిడి, పత్తి, అపరాలలో ఆయన చేసిన ప్రయోగాలను విద్యార్థులకు తెలిపారు. వృక్ష, జంతు, మానవునికి రోగాల నుండి బాధను తగ్గించుకునే హోమియోతో విస్తృత ప్రయోగాలు చేసినట్లు వివరించారు. విద్యార్థి దశ ఎంతో పవిత్రమైందని, కీలకమైందన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి సర్పంచి రఘు, దాతలు అప్పారావు, నాగేశ్వరరావు దిలీప్ రామారావు, అంకమ్మచౌదరి, వీరయ్యచౌదరి, వెంకటేశ్వరరావు, శివరామకృష్ణయ్య, ప్రధానోపాధ్యాయురాలు జోస్‌మేరి, ఉపాధ్యాయులు శివనాగేశ్వరరావు, రామచంద్రారావు, సుబ్బారావు, లక్ష్మీ సుహాసిని, జ్యోతిర్మయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం అభినందనీయం

చేబ్రోలు: చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు కళాశాల పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని ఇంటర్ కళాశాలల ఆర్జేడీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరందామయ్య కొనియాడారు. చేబ్రోలు జూనియర్ కళాశాల 75 వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాల పూర్వ విద్యార్థులు క్యాష్ అవార్డులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ పరందామయ్య మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని, ప్రతిఒక్క విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉన్నత విద్యలు పూర్తిచేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తీగల వాణీప్రసాద్, ప్రధాన కార్యదర్శి మోపిదేవి సుబ్బారావు ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు మెరిట్ విద్యార్థులకు రూ. 2 వేల నగదు, పుస్తకాలు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తోట నాగమల్లేశ్వరి, కళాశాల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



చేబ్రోలు జూనియర్ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రోతాహక బహుమతులు అందచేస్తున్న ఆర్జేడీ పరందామయ్య


నకరికల్లు : స్థానిక పోలీస్ స్టేషన్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ అనిల్‌కుమార్

స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

నరసరావుపేట: స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, ఎవరి కర్తవ్యాన్ని వారు సక్రమంగా నిర్వహించాలని గోపిరెడ్డి అన్నారు. పట్టణంలోనూ, గ్రామాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. వాడవాడలా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ హైస్కూల్, వాసవీ జూనియర్ కళాశాల, ఉప్పలపాడు హైస్కూల్, పనసతోట, వాసవీ బృందావనంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఎవరి కర్తవ్యాన్ని వారు సక్రమంగా నిర్వహించాలని గోపిరెడ్డి అన్నారు. విద్యార్థులకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, జడ్పీటీసీ నూరల్ అక్తాబ్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, మీరావలి, రమణారెడ్డి పాల్గొన్నారు.

- మున్సిపల్ కార్యాలయంలో.. ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు ఆయా ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి, కమిషనర్ ఏ భానుప్రతాప్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.
- ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో గంధం రవీంద్ర, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కే నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కంచారు.
- న్యాయస్థాన భవనాల ఆవరణలో జిల్లా కోర్టు జడ్జి కే విజయ్‌కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎస్‌పీ వెన్నెల , బార్ అసోసియేషన్ ఆఫీస్‌లో సంఘం అధ్యక్షుడు పి ఆంజనేయులుచౌదరి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.
- ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్, ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
- ఎన్ఈసీ విద్యాసంస్థలో ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ఏఎంరెడ్డి కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామకృష్ణ, సాయితిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నాగోతు శౌరయ్య, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఛైర్మన్ షేక్ మీరావలి, ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కే మాధవి, టీజే చంద్రశేఖర్, ఆంధ్రా పబ్లిక్ స్కూల్‌లో హెచ్‌ఎం శశి అబ్రహం, వాగ్దేవీ జూనియర్ కళాశాలలో ఛైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, వాసవీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మైనీడి శ్రీనివాసరావు, ఇండియన్ క్రిస్టియన్ స్కూల్‌లో డైరెక్టర్ బీ ఏసుదాసు, స్వామి స్కూల్‌లో హెచ్‌ఎం ఈఎం స్వామి, శ్రీ వైశ్య బాలమిత్ర గ్రంథాలయంలో పెనుగొండ వెంకటేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

● పార్టీల కార్యాలయాల్లో..

వివిధ పార్టీల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నాయకులు జరుపుకున్నారు. టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్, కాంగ్రెస్ కార్యాలయంలో అధికార ప్రతినిధి డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ కార్యాలయంలో సీనియర్‌నేత వల్లెపు కృపారావు, ఏబీవీపీ ఆధ్వర్యంలో రిక్షా కార్మికుడి చేత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

- వివిధ సేవా సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. లయన్స్ ఎలిమెంటరీ పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పొట్టి ఆంజనేయులు, ఇంటిగ్రేటెడ్ పరిశోధనా కేంద్రం హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ త్రికోటేశ్వర అధ్యక్షుడు అత్తులూరి వెంకటేశ్వర్లు, శ్రీ రామకృష్ణ ఓరియంటల్ స్కూల్‌లో రోటరాక్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామిరెడ్డి, వినోద్‌కుమార్, లిటిల్ హర్ట్స్ అనాథ శరణాలయంలో వాసవీ మిత్రమండలి అధ్యక్షుడు వేగు వెంకటేశ్వరరావు, ఎల్బీమార్కెట్‌లో శిఖాకొల్లి రమేష్‌బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్‌లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వనమా సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- వాసవీ సేవాసమితి ఆధ్వర్యంలో లలితానగర్ బీసీ స్కూల్‌లో సమితి అధ్యక్షుడు కే వెంకటరమణమూర్తి, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శివునిబొమ్మసెంటర్‌లో వేడుకలు నిర్వహించారు. శ్రీనాథ సాహితీ మిషన్ ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్ ఎంపీయూపీ స్కూల్‌లో హెచ్‌ఎం ఎస్ నాగశిరోమణి, దళిత బహుజన హక్కుల పోరాటసమితి కార్యాలయంలో జడ్పీటీసీ షేక్ అక్తాబ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్‌ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నృత్యాలతోనూ, విన్యాసాలతో నూ అలరించారు. మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జాతీయ జెండాను ఆవిష్కరించి, ఎన్‌సీసీ క్యాడెట్‌ల గౌరవ వందనం స్వీకరించారు.

నకరికల్లు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో, స్థానిక చౌత్రా సెంటర్‌లో తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి, పోలీస్ స్టేషన్‌లో, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో, విశ్వశాంతి పబ్లిక్ స్కూల్‌లో, శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో, బంగ్లాగడ్డలో ఎస్ఐ జీ అనిల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కుంకలగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కనుమూరి సాంబశివరావు, నకరికల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మైలవరపు కాశీవిశ్వనాథం, నకరికల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు దొండేటి కోటిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొర్రాలక్ష్మీబాయి, జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యురాలు రామావత్ సామ్రాజ్యం బాయి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రూపెనగుంట్ల యూపీ స్కూల్‌లో ఎంపీటీసీ కటికల పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ రావినూతల విజయలక్ష్మి, సోము రంగారావు, శంభు ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చల్లగుండ్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త సూర్యప్రకాశరావు మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, గుండ్లపల్లిలో సర్పంచ్ రామావత్ సేవ్లా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేచవరం మోడల్ స్కూల్‌లో సర్పంచ్ చల్లా బసవరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఫిరంగిపురం: ఎందరో త్యాగధనుల పుణ్యఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఫిరంగిపురం మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ మహమ్మద్ యాకూబ్ అన్నారు. మండలంలోని రేపూడిలో గల మార్కెట్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మువ్వన్నెల జండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు.

- మండల బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పి విశ్వనాథ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని సంఘం అధ్యక్షుడు దాచేపల్లి కుమార్ ఎగురవేశారు. బేతపూడి ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఫరూక్ అహమ్మద్ మువ్వన్నెల జండాను ఎగుర వేశారు. వేములూరిపాడు యూపీ స్కూలులో జరిగిన వేడుకలలో టీడీపీ మండల అధికార ప్రతినిధి జెట్టి సుమన్ ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. బీసీ, ఎస్‌సీ హాస్టళ్లలోను, ప్రభుత్వ కార్యాలయాలలోను, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఈ వేడుకలు జరిపారు.


ఫిరంగిపురం : జెండాను ఎగురవేసిన యార్డు ఛైర్మన్ మహమ్మద్ యాకూబ్


నరసరావు పేట: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


నరసరావు పేట: జిల్లాకోర్టులో జాతీయపతాకానికి గౌరవవందనం చేస్తున్న జిల్లా జడ్జి కే విజయ్‌కుమార్


నరసరావు పేట: గౌరవవందనం స్వీకరిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాధం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:70, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:50, బీర:30, పచ్చిమిర్చి:60, క్యారెట్:80, బంగాళదుంప:30, దోస:25, దొండ: 25, క్యాబేజి:30, కాకర:30, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10

జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌కు ప్రశంసాపత్రం అందజేత

నరసరావుపేట: పుష్కరాలలో అన్నదానం, తుఫాను బాధితులకు బియ్యం పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు వూరా భాస్కరరావు, కోశాధికారి బీవీ చౌదరి ఈ పత్రం అందుకున్నారు.

ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు


గోపూజలో భక్తులు

నరసరావుపేట రూరల్: బరంపేట ఇస్కాన్ రాధాగోవిందుల మందిరంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఉదయం శుభ మంగళహారతి, శృంగార హారతి, గోమాతకు పూజలు జరిగాయి. రాధాకృష్ణులకు భక్తులతో టెంకాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవం జరిగింది. ఉట్టి కొట్టడానికి భక్తులు, యువకులు పోటీ పడ్డారు. అనంతరం రాత్రి గౌర హారతి, మహా టెంకాభిషేకం, మహా రాజభోగ నివేదన జరిగింది. ఆయా కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో రాధాగోవిందులు


ఉట్టి ఉత్సవంలో యువకులు


పూజలో మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు

పట్టాభిరామ స్వామి ఆలయంలో 'కృష్ణాష్టమి'

నరసరావుపేట టౌన్ : స్థానిక పట్టాభిరామస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

కొండవీడు ఈఎన్‌టీలో వైద్యశిబిరం

నరసరావుపేట టౌన్: స్థానిక కొండవీడు ఈఎన్‌టీ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ కే జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ కవితారెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కోటేశ్వరరావు వైద్య సేవలందించారు. 120 మందికి ఉచిత రక్త, వినికిడి పరీక్షలు చేసి, రూ.70వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆసుపత్రి సీఈవో మస్తాన్‌రెడ్డి, పేరిరెడ్డి పాల్గొన్నారు.

పట్టణ జీవనోపాధుల సమీక్షా సమావేశం

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ జీవనోపాధులపై మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీవనోపాధులపై మహిళా సంఘాలకు జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ అసిస్టెంట్ సెక్రటరీ విష్ణుతేజ అవగాహన కల్పించారు. మెప్మా పీడీ ఏఎం సలీం ఖాన్, కమిషనర్ ఏ భాను ప్రతాప్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు సత్కారం

నరసరావుపేట రూరల్: మండలంలోని ఇస్సప్పాలెం ఆర్యవైశ్య నగర్‌లోని వాసవీ బృందావనంలో మంగళవారం వైద్య విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సత్కారం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విద్యార్థులు విక్కి రమ్యశ్రీ, మేడికొండ సాయితేజ, పూదోట హర్ష, ఏలూరి లక్ష్మీ తేజస్విని, పంగుల దరహాస, తాళ్లూరి కావ్య వాహిని, బీ భార్గవ్, సయ్యద్ షహనా, పరాశరం రమాదేవి, ఉప్పలపంచు ప్రణవ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో మాజేటి సాంబశివరావు, రాజ్యలక్ష్మి, కపలవాయి విజయ్‌కుమార్, వనమా సుబ్బారావు, రత్నాకరం రాము, చలువాది బ్రహ్మయ్య, ఎంఆర్‌కే మూర్తి, మిట్టపల్లి చంద్రం, మిట్టపల్లి రమేష్‌బాబు, సీహెచ్ యోగేశ్వరరావు, జూలకంటి పార్థసారథి పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

లాల్‌జాన్ బాషాకు నివాళి


నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం లాల్‌జాన్ బాషా వర్ధంతిని ఘనంగా జరిగింది. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు ఆదేశాలతో గుంటూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి, రాజకీయ కురువృద్ధుడు ఎన్‌జీ రంగాపై విజయం సాధించి రికార్డు సృష్టించాడని పార్టీ నాయకులన్నారు. అర్బన్‌బ్యాంక్ చైర్మన్‌గా, దీపం పథకం రూపకర్తగా అనేక సేవలందించాడని కొనియాడారు. అనంతరం లాల్‌జాన్ బాషా చిత్రపటం వద్ద నేతలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, మన్నాన్ షరీఫ్, గఫార్, మస్తాన్‌వలి, సలీం, మహ్మద్ రఫీ, కరిముల్లా, మాబు, బడేబాబు, బాజీ ఖలీల్, బాషా, రసూల్, మహ్మద్ హుస్సేన్, ఎస్‌కే అల్లాభక్షు, రఫీ, దరియావలి, కౌన్సిలర్ నాగూర్‌బీ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ చిత్రసమాచారం


ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల విన్యాసాలు


కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు అనుమోలు వెంకయ్య చౌదరి


ఎన్ఈసీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ మిట్టపల్లి


మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయగుప్తా


తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నరసరావుపేట రూరల్: బరంపేట ఇస్కాన్ రాధాగోవిందుల మందిరంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఉదయం శుభ మంగళహారతి, శృంగార హారతి, గోమాతకు పూజలు జరిగాయి. రాధాకృష్ణులకు భక్తులతో టెంకాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సోవం జరిగింది. ఉట్టి కొట్టడానికి భక్తులు, యువకులు పోటీ పడ్డారు. అనంతరం రాత్రి గౌర హారతి, మహా టెంకాభిషేకం, మహా రాజభోగ నివేదన జరిగింది. ఆయా కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో రాధాగోవిందులు





గోపూజలో భక్తులు



ఉట్టి ఉత్సవంలో యువకులు

జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌కు ప్రశంసాపత్రం అందజేత

నరసరావుపేట: పుష్కరాలలో అన్నదానం, తుఫాను బాధితులకు బియ్యం పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు పూరా భాస్కరరావు, కోశాధికారి బీవీ చౌదరి ఈ పత్రం అందుకున్నారు.

పట్టాభి రామస్వామి ఆలయంలో 'కృష్ణాష్టమి'

నరసరావుపేట టౌన్ : స్థానిక పట్టాభిరామస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

నరసరావుపేట రూరల్: మండలంలోని ఇస్సపాలెం ఆర్యవైశ్య నగర్‌లోని వాసవీ బృందావనంలో మంగళవారం వైద్య విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సత్కారం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విద్యార్థులు విక్కి రమ్యశ్రీ, మేడికొండ సాయితేజ, పూదోట హర్ష, ఏలూరి లక్ష్మీ తేజస్విని, పంగుల దరహాస, తాళ్లూరి కావ్య వాహిని, బీ భార్గవ్, సయ్యద్ షహనా, పరాశరం రమాదేవి, ఉప్పలపంచు ప్రణవ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో మాజేటి సాంబశివరావు, రాజ్యలక్ష్మి, కపలవాయి విజయ్‌కుమార్, వనమా సుబ్బారావు, రత్నాకరం రాము, చలువాది బ్రహ్మయ్య, ఎంఆర్‌కే మూర్తి, మిట్టపల్లి చంద్రం, మిట్టపల్లి రమేష్‌బాబు, సీహెచ్ యోగేశ్వరరావు, జూలకంటి పార్థసారథి పాల్గొన్నారు.



అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

లాల్‌జాన్ బాషా వర్ధంతి

నరసరావుపేట టౌన్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం లాల్‌జాన్ బాషా వర్ధంతిని జరిపారు. ఆయన చిత్రపటం వద్ద నేతలు నివాళులు అర్పించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు ఆదేశాలతో గుంటూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి, రాజకీయ కురువృద్ధుడు ఎన్‌జీ రంగాపై విజయం సాధించి రికార్డు సృష్టించాడని పార్టీ నాయకులన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా, దీపం పథకం రూపకర్తగా అనేక సేవలందించాడని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, మన్నాన్ షరీఫ్, గఫార్, మస్తాన్‌వలి, సలీం, మహ్మద్ రఫీ, కరిముల్లా, మాబు, బడేబాబు, బాజీ ఖలీల్, బాషా, రసూల్, మహ్మద్ హుస్సేన్, ఎస్‌కే అల్లాభక్షు, రఫీ, దరియావలి, కౌన్సిలర్ నాగూర్‌బీ పాల్గొన్నారు.

కొండవీడు ఈఎన్‌టీలో వైద్యశిబిరం

నరసరావుపేట టౌన్: స్థానిక కొండవీడు ఈఎన్‌టీ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ కే జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ కవితారెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కోటేశ్వరరావు వైద్య సేవలందించారు. 120 మందికి ఉచిత రక్త, వినికిడి పరీక్షలు చేసి, రూ.70వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఈవో మస్తాన్‌రెడ్డి, పేరిరెడ్డి పాల్గొన్నారు.

పట్టణ జీవనోపాధుల సమీక్షా సమావేశం

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ జీవనోపాధులపై మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీవనోపాధులపై మహిళా సంఘాలకు జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ అసిస్టెంట్ సెక్రటరీ విష్ణుతేజ అవగాహన కల్పించారు. మెప్మా పీడీ ఏఎం సలీం ఖాన్, కమిషనర్ ఏ భాను ప్రతాప్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ

పెదనందిపాడు: మండల పరిధిలోని కట్రపాడులో కొమ్మూరు సురేష్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో దాత కమ్మ నాగమల్లేశ్వరరావు అందించిన ట్రై సైకిళ్లను ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవారిని ఆదుకునేందుకు నాగమల్లేశ్వరరావు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని ప్రజాసేవకు వినియోగించాలనే లక్ష్యంతో రాజుపాలెం గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శారద, ఉప ఎంపిపి నర్రా బాలకృష్ణ, సర్పంచి మాదినేని శౌరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుదాం : ఎమ్మెల్యే నరేంద్ర



జాతీయ పతాకానికి వందన సమర్పణ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరుటౌన్: స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన మహనీయుల స్ఫూర్తితో నవ్యాంధ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆకాంక్షించారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు పట్టణ, మండలంలో వాడవాడలా జరిగాయి. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఎగురవేసి వంద సమర్పణ చేశారు. కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మాజీ సైనిక ఉద్యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తెలగపాలెం రామమందిరం వద్ద స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆరుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. చింతలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రోటరీ క్లబ్, ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 20 బెంచీలను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, ఎంపీపీ బొర్రు సీతమ్మ, బొర్రు రామారావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



చేబ్రోలులో జెండా ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

సివిల్ కోర్టులో...

స్థానిక సివిల్ కోర్టులో స్వాతంత్ర్య వేడుకలను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మేజిస్ట్రేట్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీజీ ఆలయంలో మహాత్ముని విగ్రహానికి తహసీల్దార్ రమణానాయక్, సూపరింటెండెంట్ షేక్ మహబూబ్‌సుభానీ నివాళులర్పించారు. పట్టణంలోని ది పొన్నూరు మండల ఎక్స్‌సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బీజేపీ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించారు. కసుకర్రులో సర్పంచి జక్కా నాగశ్రీనివాసవరప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పట్టణంలోని పెన్షనర్స్ హోం, లయన్స్‌క్లబ్, పలు ప్రభుత్వ పాఠశాలలు, మండలంలోని నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌లో వేడుకలు నిర్వహించారు. ఫైర్‌స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ బి.సుబ్బారావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రభుత్వ కార్యాలయాల్లో...

పొన్నూరు: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏవీఆర్‌కే ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.

అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో...

స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ కోదాటి కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీజీ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేశారు. స్వాతంత్ర్య వేడుకల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై డిడ్ల కిషోర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వారు ఆదెమ్మ ధర్మసత్రం ఆధ్వర్యంలో..

స్థానిక అవ్వారు ఆదెమ్మ ధర్మసత్రం ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని ధర్మసత్రం ఫౌండర్ ట్రస్టీ అవ్వారు సాంబశివరావు, మేనేజర్ జక్కా శ్రీనివాసరావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సరస్వతీ విద్యానికేతన్ విద్యార్థులు వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అవ్వారు వెంకటేశ్వరరావు, కొమ్మూరి వెంకటేశ్వరరావు, ధర్మసత్రం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ కంచర్ల వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఉత్తమ అవార్డులు పొందిన మంగమ్మ, షేక్ బాజీ, షేక్ హమీద్‌లను డీఎం వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ ఎఎంఎఫ్ షేక్ వలి, సూపరింటెండెంట్ లక్ష్మి, హెడ్‌గార్డ్ విజయ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, మంగమ్మ, సూపర్‌వైజర్ షేక్ కరిముల్లాలతో పాటు వివిధ ఆర్టీసీ యూనియన్ల నాయకులు అమానుల్లా, గౌస్, ఎ.ఎ.బేగ్, సిసిఎస్ డెలిగేట్ షేక్ కరిముల్లా పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత

వైసీపీ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర్య వేడుకలు వైసీపీ జిల్లా కార్యదర్శి నాగసూరి ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. గాంధీజీ, అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహాలకు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అహ్‌లెబైత్ అరబీ మకాతిబ్ అసోసియేషన్‌లో...

స్థానిక అహ్‌లెబైత్ అరబీ మకాతిబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని ఇటికంపాడు రోడ్డులో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ముఫ్తి అబ్దుల్లాబేగ్ ఆవిష్కరించారు. అబ్దుల్లాబేగ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ముస్లింల పాత్ర విపులీకరించారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వీఎన్ఆర్ కళాశాలలో...

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా స్థానిక వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ పతాకాన్ని కళాశాల ఛైర్మన్ వెలగా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

పొన్నూరు: ఎందరో త్యాగధనుల ఫలితంగా లభించిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరూ పంచిపెట్టాలని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనరు టి.వి.రంగారావు అధ్యక్షత వహించారు. ఛైర్‌పర్సన్ సజ్జా హేమలత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పురుషులతో పాటు మహిళలు కూడా ప్రముఖ పాత్ర పోషించి అశువులు బాసారన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, టీడీ పీ జిల్లా అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, మహిళా టీడీపీ అధ్యక్షురాలు గౌసియాబేగం, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు జానీబేగం, కార్యాలయం మేనేజర్ పి.వీరాంజనేయులు, మున్సిపల్ డీఈఈ పి.సాంబశివరావుచౌదరి, ఏఈలు విష్ణుమూర్తి, టి.రాజాఫణీంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి టిఎంసి నాగేశ్వరి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్‌పిలు, నేతాజీనగర్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎవిఆర్‌కె ప్రసాద్‌కు ఉత్తమ సబ్ రిజిస్ట్రార్ అవార్డు

పొన్నూరు: సబ్ రిజిస్ట్రార్ ఎవిఆర్‌కె.ప్రసాద్ సమర్థంగా కార్యనిర్వహణ చేయటంతో పాటు, రిజిస్ట్రేషన్‌దారులకు విశేష సేవలందించినందుకు ఉత్తమ సబ్ రిజిస్ట్రార్ అవార్డు ప్రశంసాపత్రం లభించింది. మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రదానోత్సవ సభలో జిల్లా కలెక్టర్ కోన శశిధర్ చేతులు మీదుగా సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌కు ఈ అవార్డు బహుకరించారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌కు ఉత్తమ అవార్డు లభించటంపై ఉద్యోగులు కృపారావు, చిట్టియ్య, దేవరాజు, సోమశేఖర్ సిబ్బంది విజయలక్ష్మి, కుమారి హర్షం ప్రకటించారు.



సివిల్ కోర్టులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మెజిస్టేట్ ఎస్.శ్రీనివాస్



మహాత్ముని విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్ రమణానాయక్

సంగండెయిరీ ఆవరణలో...

చేబ్రోలు: స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సంగండెయిరీ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆకాంక్షించారు. సంగండెయిరీ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకం ఎగురవేశారు. సంగం డెయిరీలో కాంట్రాక్ట్ ఉద్యోగులు 45 మందిని ప్రతిభ ఆధారంగా అసైన్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉత్తర్వుల పత్రాలను ఛైర్మన్ అందచేశారు. కార్యక్రమంలో ఎండి కె.గోపీనాథ్, సంగం ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు వివిధ పాఠశాలలు, టీడీపీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. చేబ్రోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ షేక్ ఖాదర్‌బాషా, ఎంపీడీవో శివనారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో శివరామప్రసాద్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ రవికుమార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ బాలాజీసింగ్, టీడీపీ మండల కార్యాలయంలో మండల గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, వణుకూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అవినీతి నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలి

అవినీతి నిర్మూలనకు విద్యార్థులకు కృషిచేయాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ నిమ్మగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ అవినీతిని నిర్మూలిస్తే భారతదేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. కళాశాల కార్యదర్శి రావిళ్ల వెంకటకృష్ణయ్య, డైరెక్టర్ గొట్టిపాటి బాలమస్తానయ్య, ప్రిన్సిపాల్ కొత్తపల్లి హరిబాబు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కాకుమానులో...

కాకుమాను: అమరవీరుల త్యాగాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జెండా వందనం చేశారు. ఆమె మాట్లాడుతూ పోరాటాలే, ప్రాణత్యాగాలే నేడు మనం అనుభవిస్తున్న విషయం అని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విక్టర్‌పాల్, పిఆర్ఏఈ ఆనందరావు, హౌసింగ్ ఏఈ విజేయుడు తదితరులు పాల్గొన్నారు.

అప్పాపురంలో...

అప్పాపురంలో గ్రామసర్పంచి కొల్లా సామ్రాజ్యం త్రివర్ణ పతాకాన్ని పంచాయతీ కార్యాలయంలో, ఎంపీపీ పాఠశాలలో ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ దేవరాజ్, సుజాత, కార్యదర్శి జనార్ధనరాజు, ఉపాధ్యాయులు మోహన్‌రావు, రాజేష్, సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బికెపాలెం ఎంపీయుపీ పాఠశాలలో ఎంఈఓ కెన్నడీ జాతీయజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి కోటేశ్వరమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోతివానిపాలెంలో గ్రామసర్పంచి గార్లపాటి సుబ్బా యమ్మ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందకుమారి, హెచ్ఎం సాయికృష్ణ పాల్గొన్నారు.

రైతులకు పండ్ల మొక్కల పంపిణీ

చేబ్రోలు: ఏరీస్ ఆగ్రో సంస్థ అందిస్తున్న మొక్కలను రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పెంచాలని పొన్నూరు వ్యవసాయ శాఖ ఏడీఏ తిరుమలాదేవి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తరెడ్డిపాలెంలో ఏరీస్ ఆగ్రో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా 700 పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కొత్తరెడ్డిపాలెంలో ర్యాలీ నిర్వహించారు. కంపెనీ ఎండీ రత్తయ్య, ప్రతినిధులు సుందరరాజు, జయప్రదీప్, సుబ్రహ్మణ్యం, సురేంద్ర, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎవిఆర్‌కె.ప్రసాద్



అర్బన్ పోలీస్ స్టేషన్‌లో జెండాకు గౌరవ వందనం చేస్తున్న సిఐ కోటేశ్వరరావు

ప్రత్తిపాడు వార్తలు

చేబ్రోలులో ఘనంగా ఉట్టి మహోత్సవం

చేబ్రోలు : శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చేబ్రోలు వేణుగోపాలస్వామి దేవస్థానం రంగ నాథస్వామి దేవస్థానం, శ్రీఆదికేశవస్వామి దేవస్థానాల్లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గట్టుపల్లి పాండురంగారావు ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి దేవస్థానం ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టికొట్టారు. కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, టీడీపీ మండల అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, చేబ్రోలు గ్రూపు దేవాలయాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కట్రపాడు ఆకర్షణీయ గ్రామంగా ఎంపిక : ఎంపీపీ

కట్రపాడు(పెదనందిపాడు): మండలంలో కట్రపాడు గ్రామాన్ని ఆకర్షణీయ గ్రామంగా ఎంపికచేయటం జరిగిందని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. కట్రపాడులో పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ప్రగతిపథంలో కట్రపాడు అనే బ్రోచర్‌ను జడ్పీటీసీ బత్తిని శారద, అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రూ.8.5 కోట్లతో గ్రామంలో పంచాయతీ భవనం, సిసి రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉప ఎంపీపీ నర్రా బాలకృష్ణ, సర్పంచి మాదినేని శౌరిబాబు, తహసీల్దార్ కె.మోహన్‌రావు, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి శివరామకృష్ణ, రాజుపాలెం గ్రామ దత్తత స్వీకర్త కమ్మ నాగమల్లేశ్వరరావు, డీసీ ఛైర్మన్ పెద్ది రమేష్, చర్చి ఫాదర్ బాలశౌరిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పీహెచ్‌డీ అభివృద్ధి కమిటీ సమావేశం

వట్టిచెరుకూరు : పిహెచ్‌డి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య అధికారి బ్రహ్మానందం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మన్నె చిన్న నాగయ్య పాల్గొననున్నట్లు తెలిపారు.

గుంటూరు ఛానల్‌కు నీరు విడుదల చేయాలి

వర్షాభావ పరిస్థితుల్లో ఎద పద్ధతిలో వేసిన వరిపైరు ఎండిపోతుందని రైతాంగం గుంటూరు ఛానల్ డిఇ శివ ప్రసాద్‌కు వెల్లడించడంతో ఆయన స్పందించి గుంటూరు ఛానల్ ఆయకట్టు పరిధిలో పర్యటించారు. సాధ్యమైనంత వరకు అధికారులతో మాట్లాడి నీటిని అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. డీఈ వెంట డిస్టిబ్యూటరి కమిటీ ఛైర్మన్ జాగర్లమూడి రంగారావు నీటి విడుదల అవశ్యకతను ఆయనకు వివరించారు.

విద్యాభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తాం

ప్రత్తిపాడు: విద్యాభివృద్ధికి ఎల్లవేలా తన వంతు చేయూత అందిస్తానని పాఠశాల పూర్వ విద్యార్థి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ ఎం సత్యదానంరెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

పెదనందిపాడు: శ్రీనివాసా, లయన్స్ మాంటిస్సోరి, నారాయణ పాఠశాలల్లో గతేడాది అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయా దాతల సహకారంతో ప్రోత్సాహక బహుమతులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను పరిష్కరించటం ద్వారా రెవెన్యూ రికార్డుల క్రమబద్ధీకరణ చేయటమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డేడ్ పొందే విధానం గురించి రైతులకు ఈ నెల 16 నుండి 31 వరకు నిర్వహించే గ్రామసభలో అవగాహన కల్పిస్తామన్నారు.

వట్టిచెరుకూరు : రైతు సేవ కోసం రెవెన్యూ శాఖ సమావేశాలు బుధవారం మండలంలోని అనంతవరప్పాడు నుంచి ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ రాములు నాయక్ తెలిపారు.

'మహనీయులను మరిచారు'

పెదనందిపాడు: అవసరం ఉన్నప్పుడే జాతీయ నాయకులు గుర్తొస్తారేమో.. లేకపోతే పట్టించుకునేవారే కరువవుతారు. ఈ క్రమంలో గతేడాది ఆర్య వైశ్య కల్యాణ మండపం బయట ఆర్భాటంగా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అట్టహాసంగా నిర్వహించాల్సిన వారి విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకునేవారు కరువవటం దేశభక్తిపై ఎలాంటి నమ్మకం ఉందో ఇట్టే అర్ధమవుతుంది.

ఐకమత్యంతోనే లక్ష్యాన్ని సాధించవచ్చు : రావెల

ప్రత్తిపాడు: ఐకమత్యంతో వుండి ఒక దిశ నిర్ధేశంతో పనిచేస్తేనే అనుకున్న లక్ష్యం సాధించగలరని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు అన్నారు. ప్రత్తిపాడు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రమజీవి విగ్రహాన్ని ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రజకులు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంజిబాబు, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, జీడీసీసీబీ వైస్ ఛైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, పాశం పరమేశ్వరరావు, ఉద్దగిరి మురళి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్ వితరణ

కాకుమాను: మండల పరిధిలోని కొండపాటూరులో స్వయంభు శ్రీపోలేరమ్మ అమ్మవారిని దర్శించుకునే భక్తులకు మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్‌ను ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. దాత యడ్లపల్లి వెంకటేశ్వరరావు రూ. 5 లక్షల వ్యయంతో ఆలయ ప్రాంగణ సమీపంలో ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ రఘుబాబు, ఆలయ మేనేజర్ తులసీదాస్, అర్చకులు నాగేశ్వరరావు, రామచంద్రరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు


తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ పద్మావతి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రత్తిపాడు: మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగుర వేసి ఆనాడు తెల్లదొరల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన త్యాగ ధనులను స్మరించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావులూరి బాలమ్మ, జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోతురాజు పద్మావతి, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి జాతీయ జండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రసాద్, ఆర్ఐ రాఘవయ్య, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ కే.బుజ్జిబాబు, పోలీస్ స్టేషన్‌లో రైటర్ కాంతారావు, కోయవారిపాలెం జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, గొట్టిపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుంటుపల్లి బాబురావు, ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి సర్పంచ్ సుశీల జెండాను ఎగుర వేశారు.

గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రఘు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో సీ.త్రినాధ్‌రావు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు. మండల పరిధిలోని తుమ్మలపాలెం మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల సెక్రటరీ ఎంబీవీ సత్యన్నారాయణ జాతీయ జండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కుమారి, ఉమెన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ బాలమురళీకృష్ణ, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సీతామహాలక్ష్మి

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో...

మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద నున్న మహాత్ముని విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు మట్టా వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూరే లక్ష్మీనారాయణ, బందం వెంకట్రావు, మద్ది రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

ప్రత్తిపాడు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి జాతీయ జండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు, వై.వేమారెడ్డి, పాపన శివయ్య, సుబ్బారావు, పీ.శ్రీనివాసరావు, ముువ్వా సాంబశివరావు, పీ.శ్రీనివాసశర్మ పాల్గొన్నారు. సరోజిని విద్యాలయంలో భారీ త్రివర్ణ పతాకంతో విద్యార్థులు ప్రత్తిపాడు ప్రధాన రహదారిపై మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. పాఠశాలలో అకడమిక్ డీన్ రాధాకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో...

విద్యార్థులు చిన్నతనం నుండే సేవా భావాన్ని అలవర్చుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ ప్రత్తిపాడు ప్రెసిడెండ్ రాజుపాలెం కోటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు ఎస్సీ బాలిక వసతి గృహంలో విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను బందం వెంకట్రావు అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ వెలగా శ్రీవల్లి, ట్రెజరర్ సీహెచ్ చిన


విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు పోలిశెట్టి హరి ప్రసాదరావు, శ్యామ సుందరరావు, ఉపాధ్యాయులు

కొండారెడ్డి, డైరెక్టర్లు దేవరాజు, బాలరాజు, ఎం సాంబశివారెడ్డిపాల్గొన్నారు.

వట్టిచెరుకూరులో...

వట్టిచెరుకూరు : మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ గోపిదేశి శ్రీదేవి, ఎంపీడీవో సుధాకర్, తహసీల్దార్ రాములు నాయక్, ఎంఈవో ఆదినారాయణ పాల్గొన్నారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాములు నాయక్‌లు జెండాలను ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ సీతామహాలక్ష్మి, హెచ్‌ఎం శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ సారధి పాల్గొన్నారు. సీతామహాలక్ష్మి జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అశోక్ జెండాను ఆవిష్కరించారు.

కాట్రపాడులో...

కాట్రపాడు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పోలిశెట్టి సోమసుందరం, నాగరత్నమ్మ చారిటీస్ పుస్తకాలు పంపిణీ చేశారు. యూనిఫామ్స్, స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు, స్టడీ కిట్స్‌లు ట్రస్ట్ సంస్థ సారధులు పోలిశెట్టి హరి ప్రసాదరావు, కుమారుడు పోలిశెట్టి శ్యామ సుందరరావు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.ఏసమ్మ, ప్రధానోపాధ్యాయులు పి.విజయలక్ష్మి, మాజీ ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య, పాఠశాల భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెదనందిపాడులో...

పెదనందిపాడు: ఎందరో మహానుభావుల త్యాగల ఫలమే స్వాతంత్ర్యమని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో, పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉర్దూ పాఠశాల, ఎంపీడీవో కార్యాలయం, పాలపర్రు ఎస్సీ కాలనీల వద్ద ఎంపీపీ నగరాజకుమారి, తహసీల్దార్ అశోక పాఠశాలలో తహసీల్దార్ కె.మోహన్‌రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈవో డి.బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాసా పాఠశాలలో గుంటూరు అర్బన్ ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వి. వేణు, లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో అశ్వనీశ్రీధర్, నంది, పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో డాక్టర్ నారా హరీష్, నారాయణ పాఠశాలల్లో పాఠశాల అధ్యక్షుడు పోతిని వేణు, పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్సై సలాం, పెదనందిపాడు, అన్నపర్రు, కొప్పర్రు, ఎబిపాలెం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో జడ్పీటీసీ బత్తిని శారద, ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో ఉప ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాల వద్ద ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాఠశాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ నగరాజకుమారి


జెండా ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ శారద

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చెరుకుపల్లి: పదో తరగతిలో 2016-17 విద్యాసంవత్సరంలో గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన నలుగురు విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. గుళ్ళపల్లి గ్రామానికి చెందిన ఈవూరు మంజులవాణికి రూ. లక్షలు, చెరుకుపల్లి గ్రామానికి చెందిన గడ్డం దుర్గా రత్నంకు రూ. 21వేలు, జంజనం పెదనరసింహారావుకు రూ.22,500 బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, వచ్చే వడ్డీని పాఠశాలలో పదిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అందిస్తారని పాఠశాల హెచ్‌ఎం తెలిపారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


నగరం: పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు, విద్యార్థులు


రేపల్లె: మున్సిపల్ హైస్కూల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


నిజంపట్నం: పల్లపట్ల పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చిత్రం


కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలంగా స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడారు. దేశం కోసం ప్రతి ఒక్క పౌరుడూ తమవంతు సాయాన్ని అందించాలని, దేశరక్షణకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు చైర్మన్‌లు వేములపల్లి సుబ్బారావు, పంతాని మురళీధర్‌రావు, నాయకులు జీవి నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, గోగినేని పట్టాభి రామారావు, అనగాని శివప్రసాద్, ఆలూరి డానియేల్, జడల రాజు, షేక్ ఖాదర్‌బాషా, నల్లూరి అజయ్‌కుమార్, బి.శరాబంది పాల్గొన్నారు.

- స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.
- మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, ఎంపీపీ కారుమూరు జ్యోతి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ తాతా శివశంకరరావు, ఎంఈవో నవీన్‌కుమార్‌పాల్గొన్నారు.
- కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బడుగు ఝుకోవ్, సర్జనరావు, దామెర్ల రాజారావు, డొక్కు వీరయ్య, నాగేశ్వరరావు, కొల్లూరు శ్రీనివాసరావు, బచ్చు హనుమంతరావు, షేక్ జమీర్, లియాఖత్ బాషా, షేక్ గౌస్మా, కె.వెంకటేశ్వర్లు, మండవ పాల్గొన్నారు.
- స్థానిక వైసీపీ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను వైసీపీ మహిళా నాయకురాలు శ్రీవాణి ఎగురవేశారు. కార్యక్రమంలో కేవీబీ స్వామి, బేతపూడి కోటేశ్వరరావు, గడ్డం కృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.
- మహనీయుల త్యాగ ఫలితంతోనే స్వాతంత్ర్యం వచ్చిందని సీనియర్ సివిల్ జడ్జి సత్యానాగబాల ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
- స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రవీంద్రరెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ప్రతి ఒక్క పోలీసూ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
- ఓల్డ్‌టౌన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ టీకేవీ గుప్త, కౌన్సిలర్ దేవగిరి రంగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.
- చైతన్య స్కూల్‌లో ప్రిన్సిపాల్ బి.ఆంజనేయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, పీఈటీ శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఇండియా రూరల్ ఇవాంజలికల్ ఫెలోషిప్ విద్యాసంస్థలలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జడ్.రత్నప్రసాద్, ఆర్.ఫ్రాన్సిస్, ఆర్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.
- ఇసుకపల్లి చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘం వద్ద సీనియర్ సహకార సభ్యులు కౌతరపు సుబ్బారావు జెండా ఆవిష్కరించి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- స్థానిక 26వ వార్డులోని ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్ అబ్దుల్ కలాం, యూనెస్కో క్లబ్ రేపల్లె అధ్యక్షుడు దాసరి స్వతంత్రప్రసాద్, జి.శ్రీరామమూర్తి, షేక్ నజీర్ పాల్గొన్నారు.

నగరం: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విచారపు వీరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అద్దంకి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పం చ్ దీనకుమారి, ఎస్‌వీఆర్‌ఎం కళా శాలలో ప్రిన్సిపాల్ మాగంటి సుధాకరరావు, ఎమ్మార్సీలో ఎంఈ వో కె.హరిబాబు, ధూళిపూడి పీహె చ్‌సీలో చిరకాల చలమయ్య, మామిళ్ళపల్లి పాఠశాలల్లో సర్పంచ్ రజతకుమారి, ఉల్లిపాలెం హైస్కూ ల్‌లో హెచ్‌ఎం స్వర్ణలత జెండాను ఎగురవేశారు. జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ తహసీల్దార్ కార్యాలయంలో రైతులకు పట్టా దార్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఉల్లిపాలెం హైస్కూల్‌లో 10వ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రవాస భారతీయుడు లింగినేని జయరాం బాబా లాప్‌ట్యాప్‌లు అందించారు.

చెరుకుపల్లి: ప్రతి పౌరుడూ దేశభక్తి కలిగి వుండి జాతీయ నాయకులను, స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ మొఖమాటం పార్వతి అన్నారు. స్వాత్రంత్య దినోత్సవాన్ని మంగళవారం మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్, పోలీసుస్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గడ్డిపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శేషకుమార్, ఎంపీడీవో సుభాని, ఎస్ఐ రాజేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్ చక్రవర్తి, ఎంఈవో ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే స్థానిక బీజేపీ కార్యాలయం ఆవరణలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కందుల చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నిజాంపట్నం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. నిజాంపట్నం మెయిన్ బజార్‌లో మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణరావు జెండా ఆవిష్కరించి గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తన కార్యాల యంలో తహసీల్దార్ అబ్దుల్ వహిద్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ సోమేశ్వరరావు, విద్యుత్ కార్యా లయంలో ఏఈ సాయి శ్రీనివాస్, నిజాంపట్నం, పల్లపట్ల, దిండి, కూచినపూడి తది తర పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

అవార్డుల ప్రదానం

నగరం: ధర్మ ప్రచార మండలి కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించిన చింతల వెంకట శేషసాయి ప్రసాద్‌కు టీటీడీ ఉత్తమ సేవా అవార్డును తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో డీపీపీఎం సెక్రటరీ రామకృష్ణారెడ్డి అందజేశారు.

చెరుకుపల్లి: వైద్యరంగంలో ఫ్లారెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్న కనగాల పీహెచ్‌సీ స్టాఫ్‌నర్సు వేజండ్ల గోవిందమ్మ, రెవెన్యూ శాఖలో నడింపల్లి వీఆర్వో రమేష్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు బి.శ్రీనివాస్ ఈ పురస్కారాలను మంగళవారం గుంటూరులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ శశిధర్ అందజేశారు.

రేపల్లె : ఎంపీడీవో ఎం.శోభారాణికి మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ శశిధర్ నుంచి అవార్డును అందుకున్నారు.

ఆంధ్రజ్యోతి
సత్తెనపల్లి
4
గుంటూరు ● బుధవారం 16 ఆగస్టు 2017
సత్తెనపల్లి। ముప్పాళ్ల। మేడికొండూరు

బకాయిలను వెంటనే చెల్లించాలి

సత్తెనపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపర్తి ప్రభుదాసు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 163 ఆదర్శ పాఠశాలలు, 2,600 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారన్నారు. మూడు నెలలుగా జీతాలులేక వీరంతా అవస్థలు పడుతున్నారన్నారు. పాఠశాలలు ప్రారంభించే సమయంలో ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలు ఇప్పుడు లేవన్నారు. 010 పద్ధతి ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాలకు పెంచాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

త్యాగధనుల కృషి ఫలితమే స్వాతంత్ర్యం



మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, కమిషనర్ సాంబశివరావు

సత్తెనపల్లి: ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామస్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చౌటా శ్రీనివాసరావు, తోట అంబికా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో కూడా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్ వలి, నాయకులు సయ్యద్ పెదకరిముల్లా, కోమటినేని శ్రీనివాసరావు, బేళ్ళ శ్రీనివాస్‌యాదవ్, తోట అంబికా, కందిమళ్ళ రజని, భీమినేని వందనాదేవి, బోడెంపూడి రాజేశ్వరి, అన్నమ్మ తదితర టీడీపీ నేతలు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి పాల్గొని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కూడా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు ఎంఈవో శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పి.బ్రహ్మాచారి, మన్నవ ధనలక్ష్మి, పోతుగంటి రామకోటేశ్వరరావు, డాక్టర్ శ్రీధర్, ఏ.సత్యనారాయణ, శ్రీరామూర్తి, వెంకటకోటయ్య, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేషగిరిరావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యా కేంద్రం హైస్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఎల్‌వీఆర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నారాయణ, గంటా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రగతి, భవిష్య, నారాయణ తదితర పాఠశాలల్లో కూడా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వేడుకల్లో మక్కెన అచ్చయ్య, మక్కెన పద్మజ, ఐ.శ్రీధర్, తిలక్, ఉమాకళ్యాణి, తిలక్‌బాబు, నరసింహారెడ్డి, జ్యోతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చల్లంచర్ల సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, పేరుపోగు సుగుణమ్మ, గని, ఆకుల హనుమంతరావు, వల్లెం నరసింహారావు, దాసరి జ్ఞాన్‌రాజ్ పాల్, మార్కెట్ బాబు, వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు బచ్చు ప్రదీప్, పగడాల సాంబశివరావు, ఎన్ వెంకటేశ్వర్లు, శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో...

సత్తెనపల్లి రూరల్: స్వాతంత్ర్య వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. పంచాయితీ కార్యాలయాలు, సహకార సంఘాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన వేడుకలో గ్రామ సర్పంచ్‌లు జెండాను ఎగురవేయగా, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సహకార సంఘాల్లో సంఘ అధ్యక్షులు జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నజీర్ బేగ్, తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శంకరబాబు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సిహెచ్ రవికుమార్, పంచాయితీరాజ్ కార్యాలయంలో ఆ శాఖ డీఈ మల్లికార్జునరావు, మార్కెట్ యార్డులో కార్యదర్శి నాగవేణి, ఫణిదం పీహెచ్‌సీలో డాక్టర్ ప్రసాద్‌నాయక్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకల్లో సర్పంచ్‌లు కొల్లు విజయమ్మ, మందా ఎస్తేరురాణి, మక్కపాటి శ్యామల, చెంబేటి నాగమల్లేశ్వరి, చిలకా సత్యం, కట్టా రమేష్, నందిగం అనురాధ, గొట్టిముక్కల వెంకాయమ్మ, వేదులా పురపు అన్నపూర్ణమ్మ, గుంటూరు నతానియేలు, గోపిదేశి సుజాత, గోపిదేశి శివయ్య, దుగ్గి మరియమ్మ, కొబ్బరి సబ్బారావు, పుట్టా శివపార్వతి, మందడపు అనసూర్యమ్మ, నారుకొండ వేణుప్రసన్న, జంగా చంద్రశేఖరరెడ్డి, దాసరిధి సాంబయ్య, ఎంపీటీసీ బలుసుపాటి లీలమ్మ, కోట విజయకుమారి, బొక్కా జ్యోతి, మేడూరి రవీంద్రబాబు, నిమ్మగడ్డ సుశీల, మక్కెన సుజాత, చప్పిడి రోజా, గొర్రెపాటి సుశీల, కళ్ళం విజయభాస్కరరెడ్డి, కాశిమాల ఓబయ్య, పిఏసిఎస్‌ల అధ్యక్షులు కొర్లకుంట రాజశేఖర్, నిమ్మగడ్డ సుబ్బారావు, తొరటి వెంకట్రావు, నరిశేటి గురవయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, కొల్లు మల్లేశ్వరరావు, చెంబేటి బొల్లయ్య, పసుపులేటి శివమల్లారెడ్డి, అన్నదాసు శంకర్రావు, బాదరబోయిన వెంకట్రావు, మక్కపాటి భాస్కర్, కో వీరాంజనేయులు, కోయ లక్ష్మయ్య, బొక్కా ప్రభుదాసు, బండారుపల్లి నరసింహారావు, భీమినేని వందనాదేవి, గరికపాటి చిననరసింహారావు, వివిధ శాఖల అధికారులు, ఆయా శాఖల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నందిగామలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ నాగమల్లేశ్వరి



మంత్రి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకుంటున్న ఏడీఏ రవికుమార్



జెండాను ఎగురవేస్తున్న ముప్పాళ్ల తహసీల్దార్ సుజాత



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న పూనాటి విజయలక్ష్మి

నలంద, లిథమ్ కళాశాలల్లో...

మండలంలోని కంటెపూడి వద్ద గల నలంద ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ వరప్రసాదరావు, లిథమ్‌లో ప్రిన్సిపాల్ శివారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏడీఏగా రవికుమార్

గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ)గా సత్తెనపల్లి ఏడిఏ సిహెచ్ రవికుమార్ మంగళవారం ప్రశంసా పురస్కారం అందుకున్నారు. కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఇప్పించటంలో ప్రతిభ చూపినందుకు ఏడీఏ ప్రశంసా పురస్కారానికి ఎంపికయ్యారు. ఏడీఏ రవికుమార్‌ను సత్తెనపల్లి, ముప్పాళ్ళ, పెదకూరపాడు, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల వ్యవసాయ శాఖ అధికారులు నరేంద్రబాబు, ఆర్.సుజాత, అంజిరెడ్డి, వి.శ్రీదేవి, డి.బ్రహ్మారెడ్డి, ఆయా మండలాల ఏఇఓలు, వ్యవసాయశాఖ సిబ్బంది అభినందించారు.

ముప్పాళ్ళ మండలంలో...

ముప్పాళ్ళ: మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉమాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. మాదలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.సుజాత, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శ్రీజ్యోతి, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ భుజంగరావు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఒంగోలు రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలను తెలిపారు. మాదల హైస్కూల్‌లో హెచ్‌ఎం జె.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాతలకు, పాఠశాల అభివృద్ధికి సహకరించిన వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ డీసీ అధ్యక్షులు గోగినేని కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు రావిపాటి నానయ్య పాల్గొన్నారు.

మదర్సాలో ...

ముప్పాళ్ళ: మండలంలోని ఇరుకుపాలెం మదర్సాలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం ముఫ్తీ అష్రఫ్, సయ్యద్ నూరుమోహిద్దీన్, సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డును అందుకున్న వెలుగు ఏపీఎం

ముప్పాళ్ళ: మండల వెలుగు ఏపీఎం ఉత్తమ ఏపీఎంగా ఎన్నికై గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంగళవారం మంత్రి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విజయభారతిని వెలుగు పీడీ హబీబ్‌బాషా, మండల వెలుగు సిబ్బంది అభినందనలు తెలిపారు.

గోళ్ళపాడులో...

ముప్పాళ్ళ : మండలంలోని గోళ్ళపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సేఫ్ ఫ్యాక్టరీ ఎండీ డాక్టర్ పూనాటి విజయలక్ష్మి పాల్గొన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి పండ్లు, పూల మొక్కలను, వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందజేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాలలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రగతి పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన



విద్యార్థులకు నోట్ పుస్తకాల అందజేత

సత్తెనపల్లి: అమరావతి సేవా సంస్థ అందిస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పట్టణ సీఐ సాంబశివరావు అన్నారు. సుగాలీకాలనీ యూపీ పాఠశాలలో మంగళవారం అమరావతి సేవా సంస్థ కన్వీనర్ జి.ఆంజనేయులు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో కెఆర్ఎస్ శేఖర్, రమణారెడ్డి, గొల్లపల్లి వీరాంజనేయులు, పి.రవిరాజా, భావసింగ్‌నాయక్, నాగమల్లేశ్వరరావు, ప్రేమ్‌ప్రసాద్, జానీ, మాల్యాద్రీ, గోపి, ఏసోబు, కృపారావు, రామకృష్ణ పాల్గొన్నారు. ప్రజా చైతన్యభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో గల సులభ్ కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లను పర్యవేక్షించే బీహార్‌కు చెందిన రోహిత్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పి.యిర్మియా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, టీడీపీ నా యకులు పెద్దింటి వెంకటేశ్వర్లు, పి.ఆంజనేయులు, దూపగుంట్ల జానకీరామారావు, శిరిగిరి వెంకటరావు, లక్ష్మీటాకీస్ హనుమంతరావు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

దీపాలదిన్నెపాలెం, ఫణిదం(సత్తెనపల్లిరూరల్): మండలంలోని దీపాలదిన్నెపాలెం, ఫణిదం గ్రామాల్లోని సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారుల బో నస్ పంపిణీ మంగళవారం జరిగింది. దీపాలదిన్నెపాలెంలో 40 మంది రైతులకు రూ.59వేలు, ఫణిదంలో 195 మంది రైతులకు రూ.2 లక్షల 30వేల బోనస్‌ను డెయిరీ డైరెక్టర్ పోపూరి కృష్ణారావు పంపిణీ చేశారు. ఫణిదంలో పాటిబండ్ల వీరాస్వామి రూ.7,385 బోనస్‌ను అందుకున్నట్లు కృష్ణారావు చెప్పారు. రెంటపాళ్ళ బీఎంసీ ఇన్‌ఛార్జ్ రామకృష్ణ, సూపర్‌వైజర్ టి.గోపి, పాలకేంద్రం అధ్యక్షులు డి.చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, పి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పేస్టు, బ్రష్‌ల పంపిణీ

ముప్పాళ్ళ: మండలంలోని దమ్మాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పిఎస్) పాఠశాలలో సిబార్ దంత కళాశాల ఉద్యోగి సిహెచ్ రమేష్ విద్యార్థిని విద్యార్థులకు టూత్ బ్రష్‌లను, పేస్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిరిగిరి వెంకటరావు, పాఠశాల హెచ్ఎం వివి కృష్ణారావు, ఉపాధ్యాయులు పద్మకుమార్, నెట్ సాంబిరెడ్డి, ఖాన్ సాహెబ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్ళిన వారికి సన్మానం

భట్లూరు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని భట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో (డీపీఈపీ), (మెయిన్) ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన బెల్లంకొండ నాగసాయిప్రసాద్, సుధీర్‌పీటర్‌పాల్, పంచాయతీ కార్యదర్శి కాశిమాల రాజేష్‌లకు సర్పంచ్ మందడపు అనసూర్యమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనసన్మానం నిర్వహించారు. ముందుగా పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యర్రాకుల విజయలక్ష్మి, హెచ్ఎం భద్రయ్య, ఉపాధ్యాయులు సుభాని, థెరీస్సా, పంచాయతీ కార్యదర్శి రహమాన్, అంగన్‌వాడీలు రమాదేవి, మేరి, ఎస్ఎంసీ ఛైర్మన్ అన్నారావు, టీడీపీ నాయకుడు మందడపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు పెదమక్కెనలో గ్రామసభ

పెదమక్కెన(సత్తెనపల్లిరూరల్): మండలంలోని పెదమక్కెన గ్రామంలో ఈనెల 16వతేదీ బుధవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభ జరుగుతుందని తహశీల్దారు శంకరబాబు మంగళవారం తెలిపారు. రైతులు గ్రామసభలో పాల్గొని భూసంబంధ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

‘విద్యతోనే సమాజంలో గుర్తింపు’

రెంటపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు అన్నారు. మండలంలోని రెంటపాళ్ళ హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 2016-17వ సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థులకు గ్రామస్థులు నగదు ప్రోత్సాహకం అందించారు. మక్కపాటి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం 10వ తరగతిలో హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ జీపీఏలు సాధించాలన్నారు. అనంతరం ఏకుల నాగరాకేష్ 9.7, గొట్టిపాటి వరప్రసాద్ 9.3, పల్లపు శ్రీహరి 9.0 జీపీఏలు సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి దారా బాలకృష్ణ జ్ఞాపకార్థం తండ్రి వెంకటేశ్వర్లు, సోదరుడు కిరణ్‌లు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2వేలను, సర్పంచ్ మక్కపాటి శ్యామల భాస్కర్ దంపతులు ఒక్కొక్క విద్యార్థికి రూ.వెయ్యి, కొర్లకుంట ఉదయభాస్కర్ ఒక్కో విద్యార్థికి రూ.వెయ్యి, ఈవూరి వివేకానందరెడ్డి ఒక్కో విద్యార్థికి రూ.2 వేల నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మక్కపాటి శ్యామల, ఎంపీటీసీ కోట విజయకుమారి, హెచ్ఎం తదితరులు ఉన్నారు.


మేడికొండూరులో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ సలీమాబి

మేడికొండూరులో....

మేడికొండూరు: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ మసీదు సలీమాబి, జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వైవి సుబ్బారావు పాల్గొన్నారు. మేడికొండూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పేరేచర్ల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దేవరకొండ వెంకటస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పేరేచర్ల జంక్షన్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోను, జంక్షన్‌లో ఆటో కార్మిక సంఘాల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పలువురు ప్రతినిధులు హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పాములపాటి శివన్నారాయణ, నాయకులు షేక్ దర్గా అబ్దుల్లా, చాగంటిపాటి దేవేశ్వరరావు పాల్గొన్నారు. మేడికొండూరు పోలీసుస్టేషన్‌లో సీఐ బాలాజీ పతాకాన్ని ఆవిష్కరించి అక్కడకు హాజరైన హైస్కూలు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సేవా సంఘం పేరేచర్లలోని కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వడ్డెరలు కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.చరణ్‌రాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.బ్రహ్మయ్య, నాయకులు బాలయ్య, డి.వెంకట్రావు, టి.బాలయేసు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ధూళిపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు అన్నారు. ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ (ముంబాయి) ఆధ్వర్యంలో మండలంలోని ధూళిపాళ్ళలో రైతులకు, విద్యార్థులకు మంగళవారం పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ చెట్లు లేకపోవటం వల్ల వాతావరణంలో ఎన్నో ఇబ్బందికర మార్పులను చూస్తున్నామన్నారు. కంపెనీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (సౌత్ ఇండియా) జయప్రదీప్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 76 రకాల సూక్షపోషక ఉత్పత్తులను తయారు చేసి రైతులకు అందిస్తూ వారు ఎక్కువ దిగుబడులు సాధించేందుకు ఏరిస్ కంపెనీ కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకు, రైతులకు మామిడి, కొబ్బరి, జామ, యాపిల్, దానిమ్మ, నిమ్మ, ఉసిరి వంటి మొక్కలను పంపిణీ చేశారు. కంపెనీ నూతన ఉత్పత్తులైన ఏరిస్ యాంటాక్స్, ఏరిస్ బోరోక్యాన్, ఏరిస్ నైట్, ఏరిస్ కాఫ్‌మిన్, ఏరిస్ టీమిన్‌లను ఎంపీపీతోపాటు, కంపెనీ ప్రతినిధులు విడుదల చేశారు. సర్పంచ్ చిలకా సత్యం, రత్తయ్య, పి.వెంకటేశ్వరరావు, వివి కోటేశ్వరరావు, సుభాష్, అభ్యుదయ రైతులు, రైతులు పాల్గొన్నారు.

నీటిపొదుపుపై విద్యార్థుల ర్యాలీ

అబ్బూరు(సత్తెనపల్లిరూరల్): బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నీటిని పొదుపుగా వాడుకోవటం, చెట్ల వల్ల కలిగే ఉపయోగాలపై మంగళవారం అబ్బూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థులు గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కట్టా రమేష్, ఎంపీటీసీ గొర్రెపాటి సుశీల, సాగునీటి సంఘం అధ్యక్షుడు గరికపాటి చిననరసింహారావు, ఫణిదం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బాదరబోయిన వెంకట్రావు, హెచ్ఎం జె.నాగమల్లేశ్వరి, బయోస్టాట్ ఇండియా టెర్రిటరీ మేనేజర్ పి.తేజేశ్వరరావు, కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్థులుపాల్గొన్నారు.

కోర్టులో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్‌జడ్జీ రవికుమార్, జడ్జీలు జయలక్ష్మి, తిరుపతిలో 4వ కోర్టు జడ్జీ భరద్వాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ విజయకుమార్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. **- సత్తెనపల్లి.**





ఈ నెల 12, 13 తేదీల్లో చెన్నయ్‌లో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తెనపల్లికి చెందిన విద్యార్థులు ఎస్ విఘ్నేష్, ఏవీఎల్ బాలాజీ, టివి కార్తీక్‌రెడ్డి, బి సిద్ధు, కె ప్రసన్నకుమార్, కె నాగమల్లేశ్వరరావు తదితరులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టార్ అనుముల రామయ్య, అనుముల రాంబాబు మంగళవారం తెలిపారు. మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లు కూడా అందుకున్నారన్నారు. **- సత్తెనపల్లి.**



మురిసిన మువ్వన్నెల జెండా

పట్టణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మువ్వన్నెల జాతీయ పతాకం పలుచోట్ల రెపరెపలాడింది. పతాకావిష్కరణలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జాతి నేతల త్యాగాలను గుర్తు చేస్తుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జి.నరసిం హులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ గాథను, వీరుల త్యాగాలను నేటి తరం గుర్తించి భావి తరాలకు చాటి చెప్పాలని పలువురు వక్తలు తెలిపారు. పట్టణంలో పలు కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విశేషాలు..





మండల పరిషత్‌లో జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, నెహ్రూనికేతన్‌లో విద్యార్థుల విన్యాసం





జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో నరసింహులు, రణరంగ చౌక్‌లో చైర్మన్ వెంకట్రావు, కమిషనర్ శకుంతల



సెయింట్ జాన్స్ విద్యార్థుల విన్యాసం



కేఎస్‌ఎం స్కూల్లో నగదు ఇస్తున్న కౌన్సిలర్ నాగగాయత్రి



పతాక వందనం చేస్తున్న డీఎస్పీ, పోలీసులు

తెనాలి అర్బన్ : బోసురోడ్డులోని నెహ్రూనికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎండీ మురళీకాంత్, డైరెక్టర్ ప్రకాశరావు, ఉపాధ్యాయులు పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో రిటైర్డ్ కల్నల్ లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు. ప్రిన్సిపాల్ సుమితాభట్టాచార్య, వైస్ ప్రిన్సిపల్ శివనాగప్రసాద్ జాతినేతల త్యాగాలను వివరించారు. నాజరుపేటలోని అరవిందా విద్యా కేంద్రంలో కెప్టెన్ డీకే మూర్తి, ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రావు, డైరెక్టర్ ఎ.సంపూర్ణ, అరుణమోహన్, ఓంకార్, సీతా రామయ్య పాల్గొన్నారు. పూర్వ విద్యార్థిని నాగమల్లేశ్వరి పాఠశాలకు రూ.20 వేలు విరాళం అందజేశారు. సెయింట్ జాన్స్‌లో త్రివర్ణ పతాక దుస్తులు ధరించి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అరుణలత, వెంకటలక్ష్మి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు. రామలింగేశ్వరపేట మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సగర సంఘ భగీరథ యువసేన ఆధ్వర్యంలో జయకృష్ణ, లక్ష్మీ నారాయణ, వెంకటేష్, శివ, కోటేశ్వరరావు పాల్గొన్నారు. రాఘవేంద్ర విద్యానికేతన్‌లో ఎంఈవో ఎం.లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు. ప్రిన్సిపాల్ శివకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. హరితా బాలకుటీర్‌లో డైరెక్టర్ హరి నారాయణ, ప్రిన్సిపాల్ రాధిక విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కేఎస్‌ఎం హైస్కూల్లో పదో తరగతిలో 9.5 జీపీఏకు పైగా సాధించిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావి రవీంద్రనాథ్ సాయంతో రూ.10 వేలు అందజేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయిని నవ రత్న కుమారి సహకారంతో విద్యార్థులకు నోటు పుస్త కాలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ నాగగాయత్రి, కృష్ణ సాయిబాబు పాల్గొన్నారు. కాకతీయ బ్యాంకులో చైర్మన్ డీఎల్ కాంతారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమిరి నేని రెయిన్‌బో జాతీయ పతాకావిష్కరణలో డైరెక్టర్లు అమిరినేని రాజా, సింగయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు. ఐఎంఏలో డాక్టర్ చందు సాంబ శివుడు, డాక్టర్ అనీల్ కుమార్, డాక్టర్ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కొత్తమాసు సాంబశివరావు, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు. పెదరావూరు హైస్కూల్లో జిల్లా రిజిస్టార్ రామకృష్ణ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్, పాలడుగు రంగయ్య చారి టబుల్ ట్రస్ట్, సావిత్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. జడ్పీటీసీ అన్నా బత్తుని జయలక్ష్మి, జీడీసీసీబీ మాజీ చైర్మన్ మారౌతు సీతారామయ్య, పాలడుగు అంజయ్య, ఈదర వెంకట పూర్ణచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెస్ట్‌బెర్రిలో రిటైర్డ్ కల్నల్ లక్ష్మీనారాయణ

ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలల్లో..

టీడీపీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా పుల్లారావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. పార్టీ నాయకులు ఖుద్దూస్, అశోకవర్ధన, కావూరి చంద్రమోహన్, సౌపాటి కిరణ్, కంచర్ల ఏడుకొండలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నల్లబోతు వెంకట్రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, కాట్రగడ్డ విజయ్‌కుమార్, కనకదుర్గ పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో రణరంగ చౌక్‌లో అమరవీరులకు నివాళు లర్పించారు. కన్వీనర్ అన్నాబత్తుని శివకుమార్, పార్టీ నాయకులు దేసు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగసూర్య శశిధరరావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ చందు సాంబశివుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో 70 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శనను జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రణరంగ చౌక్‌లో అమర వీరుల స్థూపాలకు నివాళులర్పించారు. కమిషనర్ కె.శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ విజయసారధి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. రెడ్‌క్రాస్‌లో ఆర్డీవో నరసింహులు పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యదర్శి ముమ్మనేని భాను మతి తదితరులు పాల్గొన్నారు. తేలప్రోలు మదర్‌సాలో పీర్ కలాం ఆజాద్ జాతీయ జెండాను ఎగుర వేశారు. షేక్ ఖలీల్, ముఫ్తీరియాజ్, రహీంఖాన్, మొహిద్దీన్ పాల్గొన్నారు. నాజరుపేట మదర్‌సాలో ముఫ్తీ ఆల్లావుద్దీన్, షేక్ ఖలీల్ పాల్గొన్నారు. జీడీసీసీ బ్యాంకులో డైరెక్టర్ కావూరి చంద్ర మోహన్, సీఈవో సుబ్రహ్మణ్యం, డీజీఎం పిన్నక శేషభాను, వాసు, కామిల్ పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న బీజేపీ నాయకులు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



రణరంగ్ చౌక్ వద్ద వైసీపీ నేతల నివాళి

తెనాలి రైతు బజారులో
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-48, వంకాయ-28, బెండ-14, మిర్చి- 30, కాకర-14, బీర-14, క్యాబేజి-20, క్యారెట్-54, దొండ-16, బంగాళదుంప-20, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-22, దోస-10, సొర-07, పొట్ల-5, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 26, కీర-26, బీన్స్-64, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- నేనే రాజు నేనే మంత్రి, **స్వరాజ్-** జయ జానకి నాయక , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ -** దువ్వాడ జగన్నాథం, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ** -లై, **అలంకార్** -సుబ్బు, **లక్ష్మి-** లై, **శ్రీలక్ష్మి -** జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** అవంతిక

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





కొల్లిపరలో జెండా అవిష్కరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తెనాలి తిరంగ యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మదర్‌సాలో ముస్లింల పతాకావిష్కరణ

తెనాలి కల్చరల్ : జేఎంజే మహిళా కళాశాలలో హెచ్ ఓడీ ఆరోగ్యమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరస్పాండెంట్ సిస్టర్ స్టెల్లా మేరీస్, ప్రిన్సిపల్ షైనీ, వైస్ ప్రిన్సిపల్ అమూల్ మేరీ, అధ్యాపకులు ప్రసంగించారు. వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో కల్నల్ సతీష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ప్రిన్సిపాల్ సోమయ్య శాస్త్రి, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. గాంధీ ఆశ్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు పతాకాన్ని ఆవిష్కరించి వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. శబరి వృద్ధాశ్రమంలో ఎస్వీ యోగా కేంద్రం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఆంజనేయ ధ్యాన మండలిలో వ్యవస్థాపకుడు కిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు. రైల్వేమెన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ లో దాలిపర్తి ధనుంజయరావు, అమీరుద్దీన్, బీవీ రావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కోర్టులు, పోలీస్ స్టేషన్‌ల్లో..

తెనాలి క్రైం : స్థానిక కోర్టుల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా జడ్జి ఎంవీ రమణకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డిపాటి రాంబాబు, న్యాయమూర్తులు కె.రాధారత్నం, కె.నాగమణి, కె.వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణయ్య, టీవీఎస్ ప్రకాష్, న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాసరావు, అన్నం పిన్నారావు, హరిదాసు గౌరీశంకర్ పాల్గొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ జీవీ రమణమూర్తి జాతీయ జెండా ఆవిష్కరించారు. సీఐలు శ్రీనివాసరావు, కళ్యాణ్‌రాజ్, చినమల్లయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు. ఎక్సైజ్ కార్యాలయంలో వేడుకల్లో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ అరుణకుమారి, సీఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వందనం చేస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి రమణకుమారి

హెడ్ పోస్టాఫీసులో..

తెనాలి టౌన్ : హెడ్ పోస్టాఫీసులో సూపరింటెండెంట్ హరికృష్ణప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పోస్టు మాస్టర్ తిరుమలరావు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సూపరింటెండెంట్ బాలాజీసింగ్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్‌లో జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, ఇన్‌చార్జి ఎండీవో దేవరపల్లి వీరయ్య, ఎంఈవో లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ కంచర్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లో ఎస్‌డీఈ రమేష్, డీఈ, ఏఈలు జెండా వందనం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మధుసూదనప్రసాద్, సిబ్బంది జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహా ఆధ్వర్యంలో బుర్రిపాలెం రోడ్డులోని ఏబీసీ స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. కాకరపర్తి సుబ్రహ్మణ్యం, సుబ్బారావు తదితరులు విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు పంపిణీ చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర..

తెనాలి రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాటి బండ్ల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కాట్రగడ్డ విజయ కుమార్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. శివాజీచౌక్, గాంధీ చౌక్, చినరావూరు, పినపాడు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను రఘునాథబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యోగానంద్, శంకరరావు, కనకదుర్గ, కోటేశ్వరరావు, అనంతాచార్యులు, వాసుదేవనాయుడు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపరలో.. మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోడేటి చంటి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటరమణమూర్తి పతాకావిష్కరణ చేశారు. జడ్పీటీసీ భట్టిప్రోలు వెంకటలక్ష్మీ, ఎంపీడీఓ విజయాలక్ష్మణ్, ఆర్ఐ మూర్తి, ఎంపీటీసీ సభ్యులు ఆరిమండ బసవపూర్ణమ్మ, జొన్నల ముక్తేశ్వరి పాల్గొన్నారు. శ్రీఅవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వింతా మోహన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి, కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పి.సుదర్శనకుమారి జెండా ఆవిష్కరణ చేశారు. విశ్వశాంతి హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఆరి మండ పోతిరెడ్డి, లిటిల్‌ఫ్లవర్‌లో ప్రిన్సిపాల్ రమాదేవి, సిద్ధార్థ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఎ.శివరామిరెడ్డి, కొల్లిపర శాఖా గ్రంథాలయంలో జొన్నల అంజిరెడ్డి, చివలూరులో సర్పంచ్ బొంతు శ్రీలక్ష్మీ, అత్తోట హైస్కూల్లో సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్, అత్తోట ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ బొల్లిముంత పోతురాజు పతాకావిష్కరణలు చేశారు.



స్టెల్లా విద్యార్థులకు అందజేస్తున్న మంత్రి అయ్యన్న

మహిళా వాకర్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం



తెనాలి రూరల్ : అమరావతి మహిళా వాకర్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం స్థానిక ఉడా కాలనీలోని ఇండోర్ స్టేడియంలో జరిగింది. వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతా రామయ్య క్లబ్ అధ్యక్షురాలు అనురాధ, కార్యదర్శి కె. జ్యోతి, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిం చారు. సంఘ బలోపేతానికి కృషి చేయడంతో పాటు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు. వాకర్స్ క్లబ్ తెనాలి -2 ప్రతినిధులు వీడీఆర్ మనోహర్, వైఎల్ నారాయణ, శ్రీనివాసరెడ్డి, వేమయ్య, నరసింహా రావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు



తెనాలి రూరల్ : కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి 108 పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నల్లబోతు వెంకట్రావు కోరారు. పట్టణ బీజేపీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఆయన విలే కరులతో మాట్లాడుతూ రైతులకు ఫసల్ బీమా యోజన, మహిళలకు దీపం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో అందరికి ఇళ్లు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో విజయవాడలో సభలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రానున్నారని వివరించారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు కాట్ర గడ్డ విజయ్‌కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, తోటకూర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలలో ప్రత్యేక పూజలు

తెనాలి రూరల్ : శ్రీకృష్ణాష్టమి వేడుకలు రెండో రోజు మంగళవారం కొనసాగాయి. పినపాడు, బుర్రిపాలెంరోడ్డు, స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పినపాడు పార్కు సెంటర్ శ్రీకృష్ణ మందిరం వద్ద అఖిల భారత యాదవ మహాసభ యువజన సంఘ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మైలా అంకరావు, శివయ్య, కరేటి రవికుమార్, కిషోర్ పాల్గొన్నారు. 24వ వార్డులోని సీతారామ మందిరంలో ఆరాధ్యుల నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గోపాల్, సిద్ధు, గోపీ, సాంబులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 23వ వార్డు ఆర్ఆర్ నగర్‌లో 4వ లైనులో శ్రీకృష్ణ మందిరంలో యాదవ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ చెన్ను కళ్యాణి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. భక్తులకు పులిహోర, లడ్లు పంపిణీ చేశారు. అంబరీషుడు, శ్రీనివాసరావు, ప్రసాద్‌బాబు, వెంకటనారాయణ, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, నాగాంజనేయులు, సత్యం తదితరులు పాల్గొన్నారు. బుర్రిపాలెంరోడ్డు, చినరావూరు కృష్ణమందిరం వద్ద అన్నదానం చేశారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

కొల్లిపర : మండలంలోని గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీకృష్ణాష్టమి రెండు రోజుల ఉండటంతో పండితులు శ్రీకృష్ణుడుకి ప్రత్యేక పూజలు జరిపారు. దేవాలయాల్లో శ్రీకృష్ణుడుకి వివిధ అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కృష్ణుడు వేషధారణలో పలువురు చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక శ్రీజనార్ధనస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం సమీపంలో ఉట్టి ఏర్పాటు చేయడంతో చిన్నారులు ఉట్టిని కొట్టటానికి పోటీపడ్డారు. తూములూరు సాయి బాబా మందిరం వద్ద, దావులూరులో శ్రీవేణు గోపాలస్వామి ఆలయం వద్ద ఉట్టిని కొట్టేందుకు పలువురు ఉత్సాహం చూపారు.

మద్యం స్వాధీనం

తెనాలి క్రైం: మండలంలోని అంగలకుదురులో పాత మద్యం దుకాణం సమీపంలో ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి మంగళవారం అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న సమాచారంతో ఎక్సైజ్ సిబ్బంది దాడి చేశారు. 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రభాకరరావు నిందితుడిపై కేసు నమోదు చేశారు..

ఉత్తమ ఎంఈవోగా సురేష్‌బాబు

తెనాలి రూరల్ : ఎంఈవో ఎస్.సురేష్‌బాబు ఉత్తమ ఎంపీఈవోగా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంగళవారం గుంటూరులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

సీఐ అశోక్‌కుమార్‌కు ప్రతిభా పురస్కారం

తెనాలి క్రైం : విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవంలో త్రీ టౌన్ సీఐ ఎ.అశోక్‌కుమార్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉత్తమ సేవా పురస్కారం మంగళవారం అందజేశారు. సీఐ అశోక్‌కుమార్‌కు అవార్డు పట్ల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎస్ఐ బాలసుబ్రహ్మణ్యంకు సేవా మెడల్

తెనాలి క్రైం : ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలసుబ్రహ్మణ్యంకు ప్రభుత్వ కఠిన సేవా పతకం లభించింది. 2015లో తీవ్రవాద నిరోధక చర్యల్లో విశిష్ట సేవలందించినందుకు గాను ఆయనను ఈ మెడల్ వరించింది. మంగళవారం గుంటూరు పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పతకం అందజేశారు. మెడల్ రావడం పట్ల స్థానిక ట్రాఫిక్ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తురుమెళ్ల (అమృతలూరు) : మండల పరిధిలోని తురుమెళ్ళలో జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు రత్నాకర్, కె రామ్మోహనరావు, ఆర్.చక్రధర్, పి.భానుప్రసాద్‌ల ఆర్థిక సహకారంతో 400 నోట్ పుస్తకాలు అందజేశారు. దాతల సహకారం ఎన్నటికి మరువరాదని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వాకా నాంచారయ్య, పాఠశాల చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా





కొల్లూరులో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ మధుసూదనప్రసాద్, మాట్లాడుతున్న పీసీ చైర్మన్ మురళీకృష్ణ, దుగ్గిరాలలో తహశీల్దార్ స్వర్ణలత

వేమూరు : మండల పరిధి గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం నిర్వహించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చవ్వాకుల రాఘవరావు జెండా ఎగురవేశారు. జడ్పీటీసీ వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ సత్యకుమార్, ఎంపీడీవో నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మన్మధరావు, ఆసుపత్రి వద్ద డాక్టర్ ఉషారాణి జెండా ఎగుర వేశారు. అన్ని గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, బ్యాంకుల వద్ద మేనేజర్లు పతాక వందనం చేశారు.

దుగ్గిరాల: మండల గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.స్వర్ణలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీటిసి యేళ్ల జయలక్ష్మి, ఎంపీడీఓ వీరాంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం.మురళి పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు కె.రత్నకుమారి, వై. భారతీదేవి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ కె. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యాలయం, నేతాజి సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని సర్పంచ్ మేఘావత్ పార్వతీబాయి ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ జంపాల శివకృష్ణ, వార్డుసభ్యులు, ఈఓ కె.వివేకానంద, సిబ్బంది పాల్గొన్నారు. పేరుకలపూడి ప్రాథమిక పాఠశాల(హెచ్‌సీ)లో స్థానిక రత్నం మ్యూజిక్ బ్యాండ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. పెదకొండూరు, పెదపాలెం, రేవేంద్రపాడు, పెనుమూలి, ఈమని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు, మోరంపూడి ప్రాథమిక పాఠశాలలోనూ, పంచాయతీ కార్యాలయంలోనూ సర్పంచ్ కె.సాంబశివరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ పెందుర్తి మాధురి, వార్డుసభ్యులు పాల్గొన్నారు. రైలుపేటలోని మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహాల వద్ద, బీజేపీ స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు గారపాటి పూర్ణచంద్రరావు, వాసవీసేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మేఘావత్ పార్వతీబాయి, ఉపసర్పంచ్ జంపాల శివకృష్ణ పాల్గొన్నారు.

మోరంపూడి గ్రెటనాల్టెస్‌లో..

ఎందరో వీరుల ప్రాణత్యాగ ఫలితమే నేడు మనం నిశ్చింతగా అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని ఆచార్యానాగార్జున విశ్వవిద్యాలయ ఆచార్యులు మన్నవ సత్యానారాయణ పేర్కొన్నారు. మండలంలోని మోరంపూడి గ్రెటనాల్టెస్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి వంగర వెంకటేశ్వరరావు, రేడియో వ్యాఖ్యాత జయప్రకాష్, ఎన్ఎస్ఆర్‌కె ప్రసాద్, డైరెక్టర్ వంగర హేమచందు, కరస్పాండెంట్ ఉదయార్క, ప్రిన్సిపాల్ రవి, మల్లీశ్వరి, భాస్కర్, జహీరున్నీసాబేగం, ఉపాధ్యాయులు, శివకుమార్, రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రేవేంద్రపాడులోని ప్రాథమిక పాఠశాల(సౌత్) లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాగునీటి పథకాన్ని సర్పంచ్ కేసంనేని అరుణకుమారి ప్రారంభించారు. కేసంనేని శ్రీధర్, హెచ్‌ఎం బసవపున్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెదకొండూరు జడ్పీ హైస్కూల్లో ఎస్ఐ ఎం. మురళి, హెచ్‌ఎం టి.శ్రీధర్, శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమృతలూరు : స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, తురుమెళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పేర్ల వెంకట సుబ్బారావు జాతీయ జెండా ఆవిష్కరించారు.

కొల్లూరు : స్వాతంత్ర్య దినోత్సవం విద్యా సంస్థల్లో నిర్వహించారు. మంగళవారం చైతన్య విద్యావిహార్, వివేక, సాయివాసవి, లయోలా, కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల్లో నిర్వహించారు. చైతన్య విద్యావిహార్‌లో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో విద్యా సంస్థల నిర్వాహకులు సూర్యదేవర భరత్‌కుమార్, పావులూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి రామమోహనరావు, శ్రీనివాసరావు, ఉప్పు శ్రీనివాసరావు, చార్లెస్ అరోక్ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మార్గాని శివకుమారి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అశోక్‌కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ రవిబాబు, జూనియర్ కళాశాల, జడ్పీ ప్రాథమిక పాఠశాలలో ఆయా హెచ్‌ఎంలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ కోసూరి అప్పయ్య, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఈవోపీఆర్‌డీ బి.మల్లికార్జున, ఎంఈవో రామమోహనరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చుండూరు : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఉయ్యూరు అప్పిరెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఆదిలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ విక్టర్, టీడీపీ కార్యాలయంలో బ్రహ్మారెడ్డి, వైసీపీ కార్యాలయం వద్ద అప్పిరెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో పరుచూరి రవీంద్రనాథ్, రాచపూడి శ్రీనివాసరావు, చీదెళ్ల రంగారావు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జెండా ఎగుర వేశారు. సర్పంచ్‌లు చుండూరులో కృపమ్మ, పెదగాదెలవర్రులో కె.ప్రభావాణి, వలివేరులో శివరామకృష్ణారెడ్డి, వేటపాలెంలో ఉషారాణి, దుండిపాలెంలో సాంబిరెడ్డి, మండూరులో రజనీ, చినగాదెలవర్రులో అనిల్‌చౌదరి పాల్గొన్నారు.





గ్రెటనాల్టెస్‌లో నగదు అందజేస్తున్న, అమృతలూరు ఎంపీపీ నాగమల్లేశ్వరి, కొల్లూరు చైతన్యవిద్యావిహార్ విద్యార్థిని చుక్కపల్లి రమ్య

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ



నివాళలర్పిస్తున్న ఎంపీపీ నాగమల్లేశ్వరి

అమృతలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి ఆవిష్కరించారు. ఆమె జాతీయ జెండా ఎగురవేశారు. పలువురు అధికారులు, అనధికారులు, సిబ్బంది గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యురాలు పొట్లూరి పెంచలమ్మ, డిప్యూటీ తహసీల్దార్ నాంచారయ్య, ఎంఈవో రవికాంత్, ఈవోపీఆర్డీ మరియాదేవి, బొంతా ఆంజనేయులు, అచ్చున వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు టై, బెల్ట్, బ్యాడ్జీల పంపిణీ



బ్యాడ్జీలను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి

దుగ్గిరాల: జడ్పీ బాలికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తల్లి నిమ్మగడ్డ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి, మాజీ సర్పంచ్ జంపాల వెంకటకృష్ణారావులు బాలికలకు టై, బెల్ట్, బ్యాడ్జీలను మంగళవారం అందజేశారు. నిమ్మగడ్డ లక్ష్మి బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలకు రూ.50 వేల చొప్పున గతంలో విరాళంగా ఇచ్చారు. హెచ్‌ఎం వై.భారతీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అన్నదానంలో ఎంపీపీ భారతీదేవి, ఎంపీడీఓ వీరాంజనేయులు

దుగ్గిరాల: మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పేరుకలపూడి, దుగ్గిరాల, చింతలపూడి, ఈమని, తాడిబోయినవారిపాలెం, నల్లమేకలవారిపాలెం గ్రామాల్లోని శ్రీకృష్ణమందిరాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. స్థానిక శివాయలయం సెంటర్ యాదవ సంఘ ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, ఎంపీడీఓ జి.వీరాంజనేయులు, యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు, పలువురు టీడీపీ, వైసీపీ నేతలు పాల్గొన్నారు. యాదవపాలెం, రైలుపేట శ్రీకృష్ణమందిరాల వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు గ్రామాల్లో యువకులు వసంతోత్సవం, ఉట్టికొట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అర్ధరాత్రి ప్రేమగోల

చుండూరు : దుండిపాలెం వద్ద సోమవారం అర్ధరాత్రి ఓ బాలిక ప్రేమ కథ మండల అధికారులను తిప్పలు పెట్టింది. గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక 8వ తరగతి చదువుతోంది. ఆమె ఇంటి దగ్గరలో తాపీ పనికి వెళ్లే 20 ఏళ్ల యువకుడితో ప్రేమలో పడింది. ఇద్దరూ ఊరు విడిచి వెళ్లి సోమవారం రాత్రి ఇళ్లకు తిరిగి వచ్చారు. ఇరు కుటుంబాల పెద్దల చర్చల తర్వాత అక్కడే అప్పుడే పెళ్లి చేయడానికి నిశ్చయించారు. ఇంతలో సమాచారం మండల అధికారులకు తెలపడంతో తహసీల్దార్ ఎడ్వర్డ్, ఎస్ఐ విక్టర్, సీడీపీవో శైలజ హుటాహుటిన గ్రామం చేరుకున్నారు. బాలికకు పెళ్లి చేయడం శిక్షార్హమని తెలిపారు. మాట వినకుంటే నేరం కింద అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ఇరువర్గాలకు నచ్చజెప్పి ప్రస్తుతానికి బాల్య వివాహాన్ని నిలుపుదల చేశారు. అర్ధరాత్రి ఈ ప్రేమ గోల గ్రామస్తులకు నిద్ర లేకుండా చేసింది.

వరుణుడి కరుణతో అన్నదాతల హర్షం

బొల్లాపల్లి: అన్నదాత మోములో ఆనందం వెల్లివిరుస్తుంది. అదును దాటిన పంటలకు తాజా వర్షాలు జీవం పోయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండాపోయాయి. ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ పనులు ముందస్తుగా జరిగినప్పటికీ, వర్షాభావంతో తాగునీటి సమస్య తలెత్తింది. నాట్లు పూర్తిచేసుకున్న పొలాలు బీడుబారాయి. ఈ క్రమంలో పొలాలను చూసి ఆందోళన చెందిన రైతులకు శనివారం నుంచి కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండడంతో మళ్లీ ఊపిరి వచ్చినట్లయ్యింది. మెట్ట ప్రాంతాల్లో వేసిన ప్రత్తి, కంది, సజ్జ పెసర వంటి పంటలకు కూడా పచ్చదనంతో కళ వచ్చింది.


వెల్లటూరులో వర్షంతో కళకళలాడుతున్న పొలాలు


నాయుడుపాలెం సమీపంలో కళకళలాడుతున్న కంది పంట

కేజీబీవీ ప్రత్యేకాధికారికి పురస్కారం

నూజెండ్ల: మండల కేంద్రంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి బి.ఎస్.ఈశ్వరమ్మ మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నుంచి ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. గత మూడు సంవత్సరాల్లో పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల సాధించిన ఉత్తీర్ణత శాతానికి అవార్డు లభించినట్లు ఆమె తెలిపారు. పాఠశాల స్పెషలాఫీసర్‌కు జిల్లా స్థాయిలో అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఈశ్వరమ్మ

టీడీపీ సర్వసభ్య సమావేశం

ఈపూరు: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం టీడీపీ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పార్టీ మండల అధ్యక్షుడు జగ్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను అర్హులకు అందేవిధంగా గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాల గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు అందేవిధంగా సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా

వినుకొండరూరల్: నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ నేతల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి బూత్, వార్డు, గ్రామ, మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నవరత్నాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలె వెంకటేశ్వరరెడ్డి, పీఎస్ ఖాన్, నరాలశెట్ట శ్రీనివాసరావు, దండు చెన్నయ్య, కోపెల దేవరాజ్ తదితరులున్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నూజెండ్ల: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు గ్రామానికి చెందిన ఔత్సాహిక యువకులు గంగినేని జనార్ధన్, నరేంద్ర క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని క్రీడల్లో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు ఉండేవిధంగా అవసరమైన క్రీడాదుస్తులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మజ, పీఈటీ వీరాంజి, ఎస్ఎంసీ చైర్మన్ వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.


మోడల్ స్కూల్లో క్రీడా దుస్తులు పంపిణీ చేసిన జనార్ధన్, నరేంద్ర, ప్రిన్సిపాల్ పి.పద్మజ

క్షణ.. క్షణం...

- అర్ధరాత్రి వరకు చిన్నారి బోరుబావిలోనే
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- అడ్డంకిగా మారిన వర్షం

వినుకొండ: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో మంగళవారం సాయంత్రం బోరుబావిలో పడిన చిన్నారి చంద్రశేఖర్‌ను బయటకు తీసుకువచ్చేందకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుంది. అర్ధరాత్రి వాన కురుస్తున్న సంఘటన స్థలంలోనే తిష్ట వేసి బాలుడి ఆచూకి కోసం సహాయక చర్యలు చేపట్టారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, రాయపాటి రంగారావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ ఎస్.వెంకటఅప్పలనాయుడు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.


బోరుబావికి సమాంతరంగా తవ్వుతున్న గుంత


సంఘటనా స్థలంలో డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ


సాంకేతిక పరికరాలతో బావి లోతును అంచనా వేస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, చిత్రంలో కలెక్టర్ శశిధర్

నేటి నుంచి రైతుసేవలో గ్రామసభలు

బొల్లాపల్లి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు సేవల్లో రెవెన్యూశాఖ గ్రామసభలు బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కే. సాంబశివరావు మంగళవారం తెలిపారు. 16న గుట్లపల్లి, 17న కనుమలచెరువు, 18న పేరూరుపాడు, 19న వెల్లటూరు, 22 వడ్డెంగుంట, సరికొండపాలెం, 23 గండిగనుమల, 24 రావులాపురం, 26 అయ్యన్నపాలెం, 29 గరికపాడు, 30 మేళ్లవాగు, 31 రేమిడిచర్ల, బొల్లాపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్‌వోలు పాల్గొంటారని అన్నారు. గ్రామంలో ఉన్న పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

ఈపూరు: మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని మంగళవారం సర్పంచ్ మోదుగుల నరసింహారావు అందజేశారు. వంటపాత్రలు, స్టౌవ్ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజారాణి, తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

లాల్‌జాన్‌బాషా వర్ధంతి

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళ వారం లాల్‌జాన్‌బాషా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు లాల్‌జాన్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, మల్లెల రాజేష్‌నాయుడు, పఠాన్ సమద్ ఖాన్, షేక్ అబ్దుల్ రహమాన్, తోట బ్రహ్మస్వాములు, ముద్దన నాగేశ్వరరావు, విష్ణునాయక్, కరిము ల్లా, ఎస్ఎం సుభాని, నాగూర్‌వలి, అబ్దుల్‌కుమార్, నజీరున్నిసాబేగం, పాములపాటి శివకుమారి, లక్ష్మిబాయి, అబ్దుల్ రజాక్, ఇన గంటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ శశికుమారి



భారీ జాతీయ జెండా ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వైసీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న బొల్లా



బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఎరగవేస్తున్న నేతలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

వినుకొండ: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టణంలో మంగళవారం జరుపుకున్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్థానిక టీడీపీ కార్యాలయం, గురుకులపాఠశాల, నారాయణ ఈ-టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. నారాయణ ఈ-టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ ప్రాంగణంలో 144 అడుగుల పొడవు, 94 అడుగుల జాతీయపతాన్ని ఆయన ఆవిష్కరించారు. వైసీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు జెండాను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద, సీపీఐ ఆధ్వర్యంలో శివయ్యభవన్‌లో జెండాలను ఆయా పార్టీ నేతలు ఎగరవేశారు. గీతాంజలి పాఠశాల ఆవరణ లో వేడుకలను నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి అంబటి ఓంకార్ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సమీరాషమీమ్‌ఖాన్ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని రవీంద్ర పాఠశాలలో, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో, శిశుమందిర్ స్కూల్లో, జీనియస్, ఆక్స్‌ఫర్డ్, ఇమ్మానుయేలు తెలుగుబాప్టిస్ట్ చర్చి, హర్ష హైస్కూల్, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు.

మండలంలో...

వినుకొండ రూరల్: పంద్రాగస్టు వేడుకల సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దారివేముల శశికుమారి జెండాను ఆవిష్కరించి జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రాష్ట్ర వైద్యవిధానపరిషత్ సభ్యుడు డాక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ టి.వి.శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ ఎం.ఎస్ రాజు జెండా వందనం చేశారు. అటవీశాఖ కార్యాలయంలో క్షేత్రాధికారి ఎ.వి.నీలంకరేశ్వరరెడ్డి, సీడీపీవో కార్యాలయంలో తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి, మార్కెట్‌యార్డులో చైర్మన్ మాదినేని ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ట్యాటూను పురప్రజల చేతులపై వేశారు. నడిగడ్డ, పెదకంచర్ల జిల్లా పరిషత్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

శావల్యాపురంలో..

శావల్యాపురం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోటేశ్వరరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సుబ్బారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గోరంట్ల హనుమంతరావు, వైద్యాధికారి జయప్రకాశ్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో సాంబశివరావు, స్థానిక జెడ్పీ పాఠశాల వద్ద జడ్పీటీసీ రవికుమార్, శ్రీరామపబ్లిక్ స్కూల్ వద్ద సీజీజీబీ మేనేజర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చంద్, పిచికలపాలెం ఎస్సీ కాలనీ వద్ద సర్పంచ్ తిరివీధి సూర్యనారాయణ, హెచ్‌ఎం కొమ్మినేని శ్రీనివాసరావు, కనమర్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద బోడెపూడి అంజలిప్రసాద్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యాలయాల సిబ్బంది గడిపూడి విశ్వనాథం, డీసీ చెరుకూరి కోటినారాయణ, కామినేని లక్ష్మీనారాయణ, పాలడుగు ఏడుకొండలు, గద్దె వీరమస్తాన్‌రావు, గోపాలం శివయ్య, దొడ్డా ఏడుకొండలు, డీటీ పుల్లారావు, ఆర్ఐ శంకరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఈపూరులో..

ఈపూరు: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం వద్ద, కేజీబీవీ, న్యూప్రైమరీ పాఠశాలల్లో ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీ హైస్కూల్ వద్ద జెడ్పీటీసీ బందెల కన్నయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పట్టాభిరామయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద లైన్‌మెన్ యోహాను, ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో కె.ప్రవీణ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు రాపర్ల జగ్గారావు, ఎంపీడీవో బూసిరెడ్డి, హెచ్‌ఎం గోవిందరాజులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ భారతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేళంగిణి మేరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూజెండ్లలో..

నూజెండ్ల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మండల ప్రజాపరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ నంబుల అంజమ్మ, ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ప్రభుత్వ వైద్యశాలలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గంగినేని బ్రహ్మానాయుడు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ వెంకట్రావు, పంచాయతీ కార్యాలయాలు, జెడ్పీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు జాతీ య జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనేయులు, నంబుల గుర్నాథం, గంగినేని వీరయ్య, నల్లదిమ్మె బాలపేరిరెడ్డి, మురుగుల రవి, డిప్యూటీ తహశీల్దార్ నాసరయ్య, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ రమణారెడ్డి, వయోజన విద్య సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో సంతోషకుమారి తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే. సాంబశివరావు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పత్రా కోటేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం.వి చరణ్, ఎంఈవో ఆఫీస్‌లో సైదజపుల్లా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీహెచ్‌వో రవి, ఆదర్శపాఠశాలనందు కే. పాపయ్య, వెల్లటూరు కెనరాబ్యాంక్, శ్రీవిద్యానికేతన్‌లో బ్యాంక్ మేనేజర్ యూ.కోటేశ్వరరావు, వివిధ పాఠశాలల్లో ఆయా స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు జెండాలు ఎగురవేశారు. విద్యానికేతన్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.



కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండాఆవిష్కరణ



గీతమ్స్ గ్లోబల్‌మైండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మున్సిపాలిటీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కోర్టు ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న జడ్జి ఓంకార్



పట్టణ పోలీస్‌స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నూజెండ్ల: భారతమాత వేషధారణలో మోడల్ స్కూల్ విద్యార్థిని



సీడీపీవో కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శివనాగిరెడ్డి



నడిగడ్డ జెడ్పీ పాఠశాలలో ప్రతిభావిద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న బోడెపూడి హనుమయ్య



శావల్యాపురం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, ఎంపీడీవో



గీతాంజలి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు